PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupati, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 160 | విజయవాడ, శనివారం 11 జనవరి 2025 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 11 January 2025 | Rs

డాలర్@86

- చరిత్రలోనే రికార్డ్ కనిష్ఠం
- కరిగిపోతోన్న విదేశీ మారకం నిల్వలు

3

రాణించిన తేజల్, రావల్

10

తొలి వన్డేలో ఐర్లాండ్ మహిళలపై భారత్ ఘన విజయం

ఎపిఇఆర్‌సి కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సిపిఎం, సిపిఎస్ఎస్ నాయకులు

3

సెకి ఒప్పందం రద్దు చేయాలి

- విద్యుత్ వార్షిక లోటును ప్రభుత్వమే భరించాలి
- టైం ఆఫ్ డే టారిఫ్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం
- ఎపిఇఆర్‌సి ప్రజాభిప్రాయ సేకరణలో పలువురు వక్తలు

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

సెకీతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని, విద్యుత్ భారాలను ప్రభుత్వమే భరించాలని పలువురు వక్తలు కోరారు. ప్రజలపై విద్యుత్ భారాలు సరికాదన్నారు. టైం ఆఫ్ డే టారిఫ్ విధానంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని విన్నవించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై ఎపి విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ చివరి రోజైన శుక్రవారం కర్నూలు శివార్లలోని ఎపి ఇఆర్‌సి కార్యాలయంలో జరిగింది. నేరుగా, ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలను స్వీకరించారు. 16 మంది తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి వి.గంగరాజు మాట్లాడుతూ టైం ఆఫ్ డే టారిఫ్ విధానం వల్ల ప్రజలపై అదనపు భారం

మాట్లాడుతున్న ఎపి ఇఆర్‌సి చైర్మన్ ఠాకూర్ రామ్‌సింగ్

పడనుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ పంపిణీని ప్రయివేటుపరం చేసేందుకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు అర్థమవుతోందన్నారు. విద్యుత్ వార్షిక లోటును ప్రభుత్వమే చెల్లించేలా ప్రతిపాదనలు పంపాలని కోరారు. సెకీ ఒప్పందం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతోందని, ఆ ఒప్పందాలను పూర్తిగా రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.ఆనంద్‌బాబు మాట్లాడుతూ మిగతా 5లో

సచివాలయాల సిబ్బంది కుదింపు?

జనాభా ఆధారంగా క్రమబద్ధీకరణ • సిఎం సమీక్షలో దిశా నిర్దేశం • 17న కేబినెట్‌లో చర్చ!

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న సిబ్బంది సంఖ్యను కుదించే దిశలో రాష్ట్రప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు దిశా నిర్దేశం చేసినట్లు తెలిసింది. సచివాలయాలు ప్రాతినిధ్యం వహించే గ్రామ లేదా వార్డు జనాభా ఆధారంగా ఈ ప్రక్రియ జరగనుంది. అవసరమైతే కొన్ని సచివాలయాల సంఖ్యను కూడా తగ్గించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. సమీక్ష అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో సిబ్బందిని క్రమబద్ధీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 11,162 గ్రామసచివాలయాలు, 3,842 వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 1,27,175 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రతి సచివాలయంలో కనీసం 10 మంది సిబ్బంది ఉండేవిధంగా గత ప్రభుత్వం వీటిని రూపొందించింది. అయితే, కొన్ని చోట్ల పదిమంది కన్నా ఎక్కువగా, మరికొన్ని చోట్ల నలుగురి నుండి

ఆరుగురు వరకు సిబ్బందితో సచివాలయాలు పని చేస్తున్నాయి. ఇలా ఎక్కువ, తక్కువ ఉన్న సిబ్బందిని క్రమబద్ధీకరించడంతో పాటు, ఒక్కో సచివాలయానికి ఉండాల్సిన కనీస సిబ్బంది అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. సిబ్బంది క్రమబద్ధీకరణ, సచివాలయాల సంఖ్య కుదింపు తరువాత అదనంగా తేలిన సిబ్బందిని ఇతర శాఖలకు బదిలీ చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది.

క్రమబద్ధీకరణ ఇలా...

క్రమబద్ధీకరణలో భాగంగా సిబ్బందిని బహుళ ప్రయోజనాలు (మల్టీపర్పస్ ఫంక్షనరీస్; సాంకేతిక సిబ్బందిగా టెక్నికల్ ఫంక్షనరీస్‌గా విభజించను న్నారు. 2,500 మంది లోపు జనాభాకు ఇద్దరు మల్టీపర్పస్, నలుగురు టెక్నికల్ సిబ్బంది కలిపి ఆరుగురిని గరిష్ఠంగా ఉంచాలని నిర్ణయించారు. 2,500 నుండి 3,500 జనాభా ఉన్న సచివాలయాలకు ముగ్గురు మల్టీపర్పస్, నలుగురు టెక్నికల్ సిబ్బంది, 3,501 నుండి ఆపైన జనాభా ఉన్న సచివాలయాలకు నలుగురు మల్టీపర్పస్, నలుగురు టెక్నికల్ సిబ్బంది కలిపి ఎనిమిదిమందిని గరిష్ఠంగా ఉంచనున్నారు. రాష్ట్రంలో 2.500 లోపు జనాభాతో ప్రస్తుతం 3.562 సచివాలయాలు, 2,500 నుండి 3,500 వరకు జనాభాతో 5,388 సచివాలయాలు, అంతకుపైన జనాభాతో 6,053 సచివాలయాలు ఉన్నట్లు అధికారులు లెక్కలు తేల్చారు. ఈ మేరకు సిబ్బందిని సర్దుబాటు చేయా లన్న అధికారుల ప్రతిపాదనకు సిఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. ఈనెల 17న క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మిగతా 5లో

కాలుష్య నియంత్రణ 'గాలి'కి

- ఎన్‌క్యాప్ నిధుల వినియోగంలో అలసత్వం
- పర్యావరణవేత్తలు, నిపుణుల ఆందోళన

5

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు

- ఉపాధి కల్పన ఉపసంఘం చైర్మన్ లోకేష్
- తొలిసారి సమావేశమైన కమిటీ

2

దల్లేవాల్

డిమాండ్లు పరిష్కరిస్తేనే దీక్ష విరమణ

- రైతు ఉద్యమ నేత దల్లేవాల్

చండీగఢ్ : కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ కల్పించడంతో పాటూ రైతుల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించేవరకు తన నిరాహార దీక్షను విరమించేది లేదని రైతు నేత, గత 46 రోజులుగా నిరశన చేస్తున్న జగ్జీత్ సింగ్ దల్లేవాల్ స్పష్టం చేశారు. తన దీక్ష విరమణకు అకల్ తక్త్‌ను జోక్యం చేసుకునేలా చూడాలని బిజెపి ప్రయత్నిస్తోందని, దాని కన్నా ప్రధాని మోడీతో సమావేశం జరిపించేలా చూడాలని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మూడు నిముషాల వీడియోను విడుదల చేశారు. రైతుల డిమాండ్లను కేంద్రం ఆమోదిస్తేనే తాను దీక్ష విరమిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఆరోగ్యం క్షీణిస్తున్నందున దల్లేవాల్ విషయంలో జోక్యం చేసుకుని ఆయన దీక్ష విరమించేలా చూడాల్సిందిగా బిజెపి ప్రతినిధి బృందం గురువారం అకల్ తక్త్ జతేదార్‌కు విజ్ఞప్తి చేసింది. అయితే బిజెపి బృందం చేసిన విజ్ఞప్తిని దల్లేవాల్ తప్పుబట్టారు. దీక్ష విరమించాలని ఆదేశాలు జారీ చేయాలని అకల్ తక్త్‌ను బిజెపి నేతలు కోరినట్లు తనకు సమాచారం అందిందని, తాను అకల్ తక్త్‌ను గౌరవిస్తానని, కానీ బిజెపి ప్రతినిధులు అకల్ తక్త్ జతేదార్‌కు బదులుగా ప్రధాని మోడీని, ఉపరాష్ట్రపతి, వ్యవసాయ మంత్రి, హోంమంత్రిలను కలవాలని దల్లేవాల్ వ్యాఖ్యానించారు. సమస్యను పరిష్కరించాల్సింది అకల్ తక్త్ కాదని, కేంద్ర ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు. రైతుల డిమాండ్ల సాధన కోసం నవంబరు 26న దల్లేవాల్ ఖనౌరి సరిహద్దు పాయింట్ దగ్గర నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే.

ఈ ఏడాది పరిహారం మాటేమిటి?

- గతేడాది వేట నిషేధ పరిహారం ఏప్రిల్‌లో చెల్లిస్తామంటున్న ప్రభుత్వం
- 2025 బ్యాన్ పీరియడ్ సొమ్ములు ఎప్పుడిస్తారో?

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

చేపల వేట నిషేధ కాలానికి చెల్లించే పరిహారం విషయంలో ప్రభుత్వం పిల్లిమొగ్గలు వేస్తోంది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకట్రెండు నెలల్లో డబ్బులు వస్తాయని మత్స్యకారులు భావించారు. అప్పటికే సర్వే చేసి పంపిన జాబితాలపై మరోసారి రీ సర్వే చేయాలని గతేడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం ఆదేశించి వారి ఆశలపై నీళ్లుజల్లింది. సర్వే పూర్తయిన తర్వాత జనవరిలో డబ్బులు జమ చేస్తామంటూ ప్రభుత్వం చెప్పుకొచ్చింది. అయితే, రీ సర్వేకు మార్గదర్శకాలు వెలువరించడంలో రెండు నెలల పాటు జాప్యం చేసింది. వేట నిషేధ పరిహారం జాబితాలో తప్పిపోయిన వారి వివరాల నమోదుపై నవంబరులో మార్గదర్శకాలు ఇవ్వడంతో అధికారులు రీ సర్వే చేసి ప్రభుత్వానికి జాబితాలు పంపారు. దీంతో, డబ్బులు వస్తాయని ఆశగా ఎదురుచూస్తున్న మత్స్యకారులకు ఏప్రిల్‌లో డబ్బులు ఇస్తామంటూ ప్రభుత్వం చావుకబురు చెప్పింది. గత ఆర్థిక

సంవత్సరం చెల్లింపులు కొత్త ఆర్థిక సంవత్సరంలో చేపడితే 2025 బ్యాన్ పీరియడ్ సొమ్ములు ఎప్పుడు ఇస్తారని మత్స్యకారులు ప్రశ్నిస్తున్నారు. ఒకే ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రెండు పర్యాయాలు చెల్లింపులు చేస్తుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు 61 రోజులపాటు చేపల వేటపై ప్రభుత్వం నిషేధం అమలు చేస్తోంది. ఈ సమయంలో ఉపాధి కోల్పోతున్న మత్స్యకారులకు రూ.పది వేలు చొప్పున ఏటా క్రమం తప్పకుండా అందిస్తోంది. 2023 సంవత్సరానికి సంబంధించి ఆ ఏడాది మే మూడో వారంలోనే చెల్లింపులు చేసింది. గతేడాదికి సంబంధించి ఇప్పటివరకు మత్స్యకారులకు వేట నిషేధ పరిహారం డబ్బులు అందలేదు. టిడిపి కూటమి ప్రభుత్వం చేస్తోన్న కాలయాపన వల్లే గతేడాదికి సంబంధించిన మత్స్యకార భరోసా నేటికీ అందలేదనే విమర్శలు వెల్లువెత్తాయి. అప్పట్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో లబ్ధిదారుల సర్వేను చాలా ఆలస్యంగా చేపట్టడంతో గతేడాది జూన్ రెండో తేదీ నాటికి అధికారులు జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. రాష్ట్రంలో గతేడాది జూన్‌లో కొత్తగా కొలువుదీరిన టిడిపి కూటమి ప్రభుత్వం దీని అధారంగా చెల్లింపులు చేయకుండా రీ సర్వే చేయాలని ఆదేశించింది. దీంతో, చెల్లింపు వాయిదా పడ్డాయి. రీ సర్వే పూర్తయిన తర్వాత జనవరిలో ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు ఏప్రిల్‌లో చెల్లిస్తామంటూ మాట మార్చింది.

పూర్తయిన రీ సర్వే

వేట నిషేధ పరిహారానికి గత ప్రభుత్వం మే రెండో తేదీన మొదటిసారి సర్వే నిర్వహించింది. జూన్ రెండో తేదీ నాటికి ప్రాథమిక జాబితా పూర్తయింది. ఆ జాబితా ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 1,30,128 మంది మత్స్యకారులను సర్వే చేశారు. వీరిలో ప్రాథమికంగా 1,05,387 మందిని అర్హులుగా గుర్తించారు. నవంబరులో రీ సర్వే చేసిన తర్వాత వీరికి అదనంగా 800 మందికిపైగా మత్స్యకారులు జాబితాలో చేరినట్లు తెలుస్తోంది. దీంతో, మొత్తం 1.06 లక్షల మంది లబ్ధిదారులు అర్హత సాధించినట్లు సమాచారం.

సాయం పెంచి వడపోత?

తాము అధికారంలోకి వస్తే వేట నిషేధ సాయాన్ని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచుతామంటూ టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొంది. ఒకవైపు సాయాన్ని పెంచుతూనే మరోవైపు వడపోత చేయడానికే జప్యం చేస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పిఎంఎవై-ఎన్‌టిఆర్ నగర్‌లుగా పేరు మార్పు

- జిఒ 1 విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

'నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు' పథకంలో భాగంగా వైఎస్ఆర్ జగనన్న కాలనీల పేరుతో ఇళ్ల నిర్మాణాల పథకానికి పిఎంఎవై-ఎన్‌టిఆర్ నగర్‌లుగా ప్రభుత్వం పేరు మార్చింది. ఈ మేరకు శుక్రవారం జిఓ ఎంఎస్ నెంబరు ఒకటిని విడుదల చేసింది. ఇప్పటి వరకు ఫేజ్-1 కింద చేపట్టిన నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు ఇస్తుండగా, మరో రూ.35 వేలు రాష్ట్ర ప్రభుత్వం పావలా వడ్డీకి ప్రభుత్వ బ్యాంకుల నుంచి రుణాన్ని ఇప్పించింది. ప్రభుత్వం తాజాగా ఫేజ్-2 కింద చేపట్టనున్న ఇంటి నిర్మాణాల యూనిట్ విలువను పెంచింది. కేంద్రం ఇస్తున్న రూ.1.50 లక్షలకు తోడు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.లక్ష ఇవ్వనుంది. దీంతో ఒక్కో ఇంటి యూనిట్ విలువ రూ.2.50 లక్షలకు చేరుతుంది. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్ జగనన్న కాలనీల పేరును పిఎంఎవై- ఎన్‌టిఆర్ నగర్‌లుగా మార్చింది.

8 శాఖల పోస్టులకు పరీక్షల తేదీలు ఖరారు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) 8 విభాగాల పోస్టులకు పరీక్షల తేదీలను ప్రకటించింది. 8 విభాగాలు పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ కామన్‌గా ఉండే జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీ (జిఎస్ఎంఎ) పేపర్‌ను ఏప్రిల్ 28వ తేదీన ఉదయం 9 నుంచి 12 గంటల వరకు నిర్వహించనుంది. సబ్జెక్టు పేపర్ పరీక్షలను వివిధ తేదీల్లో నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎపిపిఎస్‌సి కార్యదర్శి ఐ నరసింహామూర్తి శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. మొదటి సెషన్(ఎఫ్ఎన్)లో నిర్వహించే పరీక్షను ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, రెండో సెక్షన్(ఎన్)లో నిర్వహించే పరీక్షను మధ్యాహ్నం 2.30 సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రంలో విశాఖపట్నం, కృష్ణా, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో మాత్రమే పరీక్ష కేంద్రాలు ఉంటాయని పేర్కొన్నారు.

పోస్టు పేరు	తేదీ, సబ్జెక్టు పేరు
1.అసిస్టెంట్ డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీప్లానింగ్	**పేపర్-2(ఏప్రిల్ 28 ఎఎన్)** **పేపర్-3(ఏప్రిల్ 29ఎఫ్ఎన్)**
2.వైద్య, ఆరోగ్య లైబ్రేరియన్	పేపర్-2(ఏప్రిల్ 27ఎఫ్ఎన్)
3.అసిస్టెంట్ ట్రైబల్ ఆఫీసర్	**ఏప్రిల్ 30(పేపర్-2ఎఫ్ఎన్), పేపర్-3(ఎఎన్)**
4.అసిస్టెంట్ డైరెక్టర్ వికలాంగ, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్	పేపర్-2(ఏప్రిల్ 27ఎఎన్)
5.గ్రౌండ్ వాటర్ సర్వీస్ అసిస్టెంట్ కెమిస్ట్	**పేపర్-2(ఏప్రిల్ 28ఎఎన్), పేపర్-3 (ఏప్రిల్ 29ఎఫ్ఎన్)**
6. అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ (ఎలక్ట్రిసిటీ ఇన్‌స్పెక్టరేట్ సర్వీస్)	పేపర్-2(ఏప్రిల్ 28ఎఎన్)
7.అసిస్టెంట్ స్టాటస్టికల్ ఆఫీసర్ ఎకనామిక్స్ అండ్ స్టాటస్టికల్ సర్వీస్	**పేపర్-2(ఏప్రిల్ 29ఎఎన్)**
8.ఫిషరీష్ డెవలప్‌మెంట్ ఆఫీసర్	ఏప్రిల్ 30(పేపర్-2ఎఫ్ఎన్,పేపర్-3ఎఎన్)

టిటిడి ఇఒ, పాలక మండలి క్షమాపణ చెప్పాలి

- పిఠాపురం సభలో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

'తిరుపతిలో తొక్కిసలాట ఘటన చాలా బాధాకరం. తప్పు ఎవరి వల్ల జరిగినా మనస్ఫూర్తిగా నేను క్షమాపణలు చెప్పాను. టిటిడి ఇఒ, ఎఇఒ, చైర్మన్, బోర్డు సభ్యులు ప్రెస్‌మీట్ పెట్టి క్షమాపణ చెప్పి తీరాలి. నాకు లేని నామోషీ మీకు ఎందుకు? తప్పు లేదంటే ఎలా?" అంటూ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పిఠాపురంలోని రాజీవ్ గాంధీ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన పల్లె పండుగ వారోత్సవ సభలో పవన్ మాట్లాడారు. అధికారులు జాగ్రత్తలు తీసుకుని ఉంటే తిరుపతిలో తొక్కిసలాట ఘటన జరిగేది కాదన్నారు. క్షతగాత్రులు చెప్పిన మాటలతో తాను చలించుకుపోయానని, అందుకే తాను క్షమాపణ చెప్పానని తెలిపారు. సంక్రాంతి ముందు ఇటువంటి ఘటన జరగడం బాధాకరమన్నారు. ఎవరైనా సరే రాజ్యాంగానికి కట్టుబడి పని చేయాల్సిందేనని, తప్పు చేస్తే ఎవర్నీ

పిఠాపురం సభలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

క్షమించకూడదని అన్నారు.

పిఠాపురానికి జాతీయ స్థాయిలో పేరు తీసుకొస్తా

పిఠాపురం ప్రజలు తనను ఎంతో ఆదరించారని, అందుకు తగ్గట్టుగా నియోజకవర్గానికి జాతీయ స్థాయిలో పేరు వచ్చేలా అభివృద్ధి చేస్తానని పవన్ కల్యాణ్ అన్నారు. స్థానికంగా తనకున్న స్థలంలోనే షెడ్లు వేసుకుని ఉంటానని, మిగతా 5లో

క్షమాపణ చెప్పినంత మాత్రాన... పోయిన ప్రాణాలు తిరిగి రావు : టిటిడి చైర్మన్

3

6.6 శాతానికి మందగించిన భారత జిడిపి

- ఐక్యరాజ్య సమితి అంచనా

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది 2025లో భారత జిడిపి 6.6 శాతానికి మందగించే అవకాశాలు న్నాయని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. 2024లో 6.9 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. వచ్చే 2026లోనూ 6.7 శాతానికే పరిమితం కావొచ్చని తన 'ప్రపంచ ఆర్థిక పరిస్థితి మరియు అంచనా రిపోర్ట్'లో విశ్లేషించింది. అదే జరిగితే వరుసగా మూడేళ్లలో ఏడు శాతంలోపే వృద్ధి చోటు చేసుకోనుంది. కరోనా తర్వాత 2023లో 8 శాతం వృద్ధి నమోదైంది. 'కోవిడ్ సంక్షోభం తర్వాత తగ్గిన డిమాండ్ కారణంగా గత మూడేళ్లలో భారత్ అధిక జిడిపిని నమోదు చేసిందని ఐక్యరాజ్యసమితి ఆసియా, పసిఫిక్ ఆర్థిక, సామాజిక కమిషన్ మాజీ డైరెక్టర్ నగేష్ కుమార్ అన్నారు. ఇటీవల కేంద్ర గణంకాల శాఖ అధికారికంగా వెల్లడించిన రిపోర్ట్ ప్రకారం.. జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత జిడిపి 5.4 శాతానికి క్షీణించింది. ఇది దాదాపు రెండేళ్ల కనిష్ట స్థాయి. తయారీ కార్యకలాపాలు పేలవంగా ఉండటం వల్ల జిడిపి భారీగా తగ్గింది. ఈ స్థాయి వృద్ధి తగ్గుదలను అంచనా వేయలేదని నగేష్ కుమార్ అశ్చర్యం వ్యక్తంచేశారు. ఆర్థిక వృద్ధి మందగించడానికి ప్రయివేటు పెట్టుబడి నెమ్మదించడమే ప్రధాన కారణ మన్నారు. అధిక వడ్డీ రేట్లు కూడా ఓ కారణం కావొచ్చ న్నారు. ద్వితీయార్థంలో జిడిపి పుంజుకునే అవకాశాలున్నాయన్నారు.

పడిపోతున్న రాష్ట్రాల ఆదాయం

- గ్రాంట్ల కోసం కేంద్రం వైపు ఎదురుచూపులు
- పన్నుల రూపంలో వచ్చేది 50 శాతం కంటే తక్కువే
- పన్నేతర రెవెన్యూలోనూ భారీగా తగ్గుదల

న్యూఢిల్లీ : రాష్ట్రాల ఆదాయం పడిపోతుండడంతో అవి కేంద్రం బదిలీ చేసే నిధులపై ఎక్కువగా ఆధారపడుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల మొత్తం ఆదాయంలో పన్నేతర రెవెన్యూ వాటా 24 శాతం కంటే తగ్గే అవకాశం ఉంది. గత పాతిక సంవత్సరాల కాలంలో ఇలా ఎన్నడూ జరగలేదు. గత దశాబ్ద కాలంలో (2015-16 నుండి 2024-25 వరకూ) కేంద్రం నుండి బదిలీల రూపంలో పొందిన మొత్తం రెవెన్యూలో రాష్ట్రాల వాటా గణనీయంగా పెరిగిందని రిజర్వ్‌బ్యాంక్ గణాంకాలు చెబుతున్నాయి. 2000వ దశకంలో రాష్ట్రాల రెవెన్యూలో కేంద్రం చేసిన బదిలీలు 20-24 శాతం ఉంటే 2010వ దశకంలో 23-30 శాతానికి పెరిగాయి.

కేంద్ర గ్రాంట్లే అధికం

కేంద్రం ఇచ్చే గ్రాంట్లపై రాష్ట్రాలు ఆధారపడడం పెరుగుతున్న పన్నేతర ఆదాయంలో స్పష్టంగా కన్పిస్తోంది. గత దశాబ్ద కాలంలో రాష్ట్రాల పన్నేతర ఆదాయంలో 65-70 శాతం కేంద్ర గ్రాంట్ల నుండే వస్తోందని ఆర్‌బిఐ తెలిపింది. 2000లో రాష్ట్రాల పన్నేతర ఆదాయంలో 55-65 శాతం మాత్రమే కేంద్ర గ్రాంట్లు ఉండేవి. అదే సమయంలో గ్రాంట్లు కాకుండా పన్నేతర వనరుల ద్వారా రాష్ట్రాలకు వచ్చిన ఆదాయం పడిపోయింది.

రాష్ట్రాల జిఎస్‌టిపై వివాదం

ఆర్‌బిఐ నివేదిక ప్రకారం రాష్ట్రాల సొంత పన్ను ఆదాయం 50 శాతం కంటే తక్కువగానే ఉంటోంది. 2000వ దశకం నుండి 2010 వరకూ ఈ ఆదాయం 50 శాతం కంటే కొంత ఎక్కువగా ఉండడమో లేదా 50 శాతానికి దగ్గరగా ఉండడమో జరుగుతోంది. రాష్ట్రాల సొంత పన్ను ఆదాయ వనరుల్లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు, మోటారు వాహనాల పన్ను, రాష్ట్ర జిఎస్‌టి (ఎస్‌జిఎస్‌టి) ఉంటాయి. 2017-18లో రాష్ట్రాల మొత్తం ఆదాయంలో ఎస్‌జిఎస్‌టి 15 శాతంగా ఉంది. ప్రస్తుతం అది 22 శాతంగా ఉంటోంది. రాష్ట్రాల జిఎస్‌టిని మినహాయిస్తే రాష్ట్రాల సొంత పన్ను ఆదాయం 34 శాతం నుండి 28 శాతానికి పడిపోయింది. అయితే జిఎస్‌టి మండలి నిర్ణయించే రాష్ట్రాల జిఎస్‌టిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదం నడుస్తోంది. జిఎస్‌టి మండలి తీసుకున్న నిర్ణయాలను తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ సహా ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ఆర్థిక మంత్రులు తప్పుపట్టారు.

ఈ ఆదాయమూ తక్కువే

గత దశాబ్ద కాలంలో రాష్ట్రాల పన్నేతర ఆదాయంలో వడ్డీ వసూళ్లు కూడా ఐదు శాతం కంటే తక్కువగానే ఉంటున్నాయి. 2000వ దశకంలో ఈ వసూళ్లు 5-9 శాతం మధ్య ఉండేవి. 2010వ దశకం ప్రారంభం వరకూ ఆ వసూళ్లే కొనసాగాయి. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల నుండి డివిడెండ్లు, లాభాలు ఒక శాతం కంటే తక్కువగానే ఉంటున్నాయి.

గడచిన దశాబ్ద కాలంలో ప్రజారోగ్యం, విద్యుత్ వంటి సేవల నుండి ఆదాయం కూడా 30 శాతం దాటలేదు. ఇదిలా వుండగా అనేక రాష్ట్రాల్లో స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జిఎస్‌డిపి)తో వాటి సొంత పన్ను ఆదాయ నిష్పత్తి తగ్గిపోయింది. తమిళనాడు దామాషా 7.72 శాతం (2013-15) నుండి 6.17 శాతానికి (2022-24) తగ్గింది. కర్ణాటక, కేరళ, బీహార్, ఢిల్లీ, మధ్యప్రదేశ్‌లోనూ ఇదే పరిస్థితి. మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, ఒడిశా, ఉత్తరాఖండ్ రాష్ట్రాల దామాషా మాత్రం మెరుగుపడిందని ఆర్‌బిఐ నివేదిక తెలిపింది.

'రియల్' ఇక సులభతరం

- 15 రోజుల్లో అనుమతి
- లే అవుట్లలో ఇక 9 మీటర్ల రోడ్లు : ఉత్తర్వులు విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన అనుమతులను పొందడాన్ని ప్రభుత్వం సులభతరం చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు శుక్రవారం విడుదలయ్యాయి. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ మాట్లాడుతూ బిల్డర్లు, డెవలపర్లకు అనుకూలంగా నిబంధనల్లో మార్పులు చేసినట్లు చెప్పారు. ప్రజలకూ ఈ మార్పులు అనుకూలంగా ఉంటాయని అన్నారు. రియల్ ఎస్టేట్ అసోసియేషన్లతో చర్చించిన తరువాత ఈ నిర్ణయాలు తీసుకున్నామని, ఫలితంగా రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం వేగం పుంజుకుంటుందని చెప్పారు. తాజా ఉత్తర్వుల్లో భవనాలు, లేఅవుట్ల నిర్మాణాలకు సంబంధించిన పలు నిబంధనలను మార్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ఈ మేరకు మార్పులు చేసినట్లు పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి కె.కన్నబాబు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. లేఅవుట్లలో రోడ్లు కనీసం 12 మీటర్ల వెడల్పు ఉండాలని గతంలో నిబంధన ఉండగా దానిని ప్రస్తుతం 9 మీటర్లకు కుదించారు. జాతీయ, రాష్ట్ర రహదారులు వెంట నిర్మాణాలు చేపట్టే సమయంలో 12 మీటర్ల సర్వీసు రోడ్లు వదలాలనే నిబంధనను కూడా తొమ్మిదిమీటర్లకు తగ్గించారు. 500 చదరపు మీటర్ల పైబడిన స్థలాల్లో సెల్లార్ల నిర్మాణానికి అనుమతిచ్చారు. టిడిఆర్ బాండ్ల జారీ కమిటీలో సబ్ రిజిస్ట్రార్లను తొలగించారు.

అదే విధంగా సెట్ బ్యాక్ నిబంధనల్లోనూ మార్పులు చేశారు. 30 మీటర్లపైబడిన భవనాలకు ఫ్రంట్ సెట్‌బ్యాక్‌ను మూడు మీటర్లకు తగ్గించారు. 18 మీటర్ల నుండి 30 మీటర్ల వరకూ ఎత్తుండే భవనాలకు కూడా ఇదే నిబంధనలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తొమ్మిది మీటర్ల నుండి 18 మీటర్ల వరకూ ఉన్న భవనాలకు రెండు మీటర్ల ఫ్రంట్ సెట్‌బ్యాక్ సరిపోతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. లైసెన్స్‌డు ఇంజనీరు నేరుగా దరఖాస్తు చేసుకునే విధంగా, దరఖాస్తు చేసిన 15 రోజుల్లో అన్ని అనుమతులూ వచ్చే విధంగా సింగిల్ విండో విధానం ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు ఎపి బిల్డింగ్ రూల్స్ 2017, ఎపి ల్యాండ్ డెవలప్‌మెంట్ రూల్స్ 2017లో సవరణలు చేస్తూ వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఎఆర్ ఎఎస్‌ఐ మృతి

ప్రజాశక్తి-చీరాల (బాపట్ల జిల్లా)

ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఎఆర్ ఎఎస్‌ఐ మృతి చెందిన ఘటన ఈపురుపాలెం-వెదుళ్లపల్లి చెక్‌పోస్ట్ సమీపంలో బాపట్ల జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. చీరాల నుంచి బాపట్లలోని పోలీస్ ప్రధాన కార్యాలయానికి హాజరయ్యేందుకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. చీరాల, పేరాలలో నివాసం ఉంటున్న సంపూర్ణరావు (50) బాపట్ల పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎఆర్ ఎఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్నారు. విధులకు హాజరయ్యేందుకు చీరాల నుంచి ద్విచక్ర వాహనంపై బాపట్లకు వెళ్లారు. బాపట్ల నుంచి చీరాలకు కారులో దొనకొండ ఎస్సై బయలుదేరారు. ఈపురుపాలెం- వెదుళ్లపల్లి చెక్‌పోస్టు వద్ద ఎఆర్ ఎఎస్‌ఐ ద్విచక్రవాహనాన్ని ఎస్‌ఐ కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో సంపూర్ణరావు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. కారు డ్రైవర్ ఎస్‌ఐ విజయ్‌కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

ఎలక్ట్రిక్ వాహనాలకు ఐదేళ్లపాటు పన్ను మినహాయింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఇ-ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసిన, నమోదు చేసిన వాహనాలకు ఐదేళ్లపాటు ప్రభుత్వం పన్ను మినహాయింపునిచ్చింది. ఈ మేరకు శుక్రవారం జిఓ ఎంఎస్ నెంబరు ఒకటిని విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 4.0 (2024-29) ప్రకారం.. అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు సంబంధించి మోటారు వాహనాల పన్ను చెల్లింపు నుంచి 100 శాతం మినహాయింపునివ్వడం ద్వారా ప్రభుత్వం ప్రోత్సాహకం అందించినట్లవుతుంది.

నైపుణ్య గణనపై ఇన్ఫోసిస్‌తో ఒప్పందం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నైపుణ్య గణనపై ఇన్ఫోసిస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో శుక్రవారం ఈ ఒప్పందం జరిగింది. నైపుణ్య గణనలో జనరేటివ్ ఎఐని ఉపయోగించి అభ్యర్థుల నైపుణ్యాలు మదింపు ధ్రువీకరణ కోసం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను అందించేందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్‌ఎస్‌డిసి), ఇన్ఫోసిస్ మధ్య ఎంఒయు కుదిరింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద స్కిల్ సెన్సస్ డేటా ప్రొవాలిడేషన్‌కు ఇన్ఫోసిస్ ముందుకు రావడం అభినందనీయమని లోకేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

త్వరలో రాష్ట్రవ్యాప్తంగా గణన

రాష్ట్ర వ్యాప్తంగా నైపుణ్య గణన కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు. కుటుంబ గణన విధి విధానాలపై స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో ఉండవల్లిలోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ గణన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో చేపట్టిన నైపుణ్యగణన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని మరింత అర్థవంతం, సులభతరంగా ఈ గణన చేపట్టాలని ఆదేశించారు. ఈ గణన సేకరించిన డేటా యువతకు జీవితాలకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో కూడా సేకరించాలని చెప్పారు. అరబ్, యూరోపియన్, సౌత్ ఈస్ట్ ఏషియా దేశాల్లో స్కిల్ వర్కర్లకు డిమాండ్ ఉందని, అవసరాన్ని బట్టి స్థానికంగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తే సుమారు 2 లక్షల మందికి విదేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించవచ్చని తెలిపారు. దీనికోసం వివిధ ప్రభుత్వ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు జర్మన్, జపనీస్ వంటి భాషలను కూడా నేర్పించాలని సూచించారు. డేటా సమీకృతం చేసే సమయంలో సీడాప్, ఎపిఎస్‌ఎస్‌డిసి, నాప్ డాటా డబ్లింగ్ కాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యదర్శి కోన శశిధర్, ఎమ్‌డి గణేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు

- ఉపాధి కల్పన ఉపసంఘం చైర్మన్ లోకేష్
- తొలిసారి సమావేశమైన కమిటీ

ఇన్ఫోసిస్ ప్రతినిధులతో లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రానున్న ఐదేళ్లల్లో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయమనివిద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి,ఉపాధి కల్పన మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్ నారా లోకేష్ అన్నారు. ఉద్యోగాల కల్పనపై ఏర్పాటు చేసిన మంత్రుల ఉపసంఘం తొలిసమావేశం ఉండవల్లిలోని లోకేష్ నివాసంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమన్వయలోపం లేకుండా లక్ష్యసాధనకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఈ ఉద్యోగాలు కల్పించాని చెప్పారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం లేకుండా చూడాలని ఆదేశించారు. పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనను ట్రాక్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత ఐదేళ్లల్లో చెప్పుకునే స్థాయిలో పెట్టుబడులు రాలేదన్నారు. పెట్టుబడులు తీసుకురావడానికి చాలా సమయం పడుతుందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పిపిఎలను రద్దు చేసి పలు పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమివేశారని విమర్శించారు. పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై వివిధ శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పెట్టుబడిదారులకు అవసరమైన అనుమతులు, భూకేటాయింపులు త్వరితగతిన మంజూరయ్యే చూడాలని చెప్పారు. అందరం కలిసికట్టుగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలపాలని అన్నారు.సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో జరగాలని, ఉద్యోగాలు కల్పిస్తేనే జీతాలు ఇచ్చే పరిస్థితి అని తెలిపారు. నెలకు రూ.4వేల కోట్ల లోటుతో రాష్ట్రం నడుస్తోందని వెల్లడించారు.

కూటమి పాలనలో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని, పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారని చెప్పారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధి కల్పనపై కూటమి ప్రభుత్వం ఎక్కువ దృష్టి పెట్టిందన్నారు. పర్యాటక రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. లక్ష్యసాధనకు తమవంతు బాధ్యత వహించాలని, శాఖల మధ్య సమన్వయ లోపం ఉండకూడదన్నారు. కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ వాణి ప్రసాద్, విద్య, పరిశ్రమ, పర్యాటక, కార్మిక శాఖల కార్యదర్శులు కోన శశిధర్, యువరాజ్, వినయ్ చంద్, గంధం చంద్రుడు, జెన్‌కో, పర్యాటక, స్కిల్‌డెవలప్‌మెంట్, ఎండిలు కెవిఎన్ చక్రధర్ బాబు, అమ్రపాలి,గణేష్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

సెమినార్‌లో మాట్లాడుతున్న నరేంద్రరావు

కార్పొరేట్లకు దోచిపెడుతోన్న మోడీ

- కార్మికులకు అండగా ఎర్రజెండా
- సిఐటియు ఆల్ ఇండియా నాయకులు నరేంద్రరావు

ప్రజాశక్తి-నెల్లూరు

కార్మిక వర్గాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తూ కార్పొరేట్ వర్గాభివృద్ధికి ప్రధాని మోడీ సహకరిస్తున్నారని సిఐటియు ఆల్ ఇండియా నాయకులు నరేంద్రరావు విమర్శించారు. కార్మిక వర్గానికి అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు, పోరాటాలు చేస్తూ ఆ వర్గానికి విముక్తి కలగించేది ఒక్క 'ఎర్ర జెండా' మాత్రమే అని అన్నారు. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ నిర్వహణ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో 'కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు-కార్మిక వర్గం కర్తవ్యాలు' అన్న అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా హాజరైన నరేంద్రరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఎక్కువ కాలం మనుగడ సాగించలేవని, ప్రయివేట్ సంస్థలు మాత్రమే ఎక్కువ కాలం మనగలుగుతాయని చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. కార్పొరేట్లు దేశ సంపద సృష్టికర్తలుగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడడం దారుణమన్నారు. కార్మికులు, ట్రేడ్ యూనియన్లు, అనేక మంది తమ సమస్యల సాధన కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్నారని తెలిపారు. కార్మిక వర్గంల్లో విశ్వాసం నింపేందుకు ప్రయత్నించేది ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ.. దోపిడీ లేని రాజ్యం రావాలన్నదే సిఐటియు ప్రధాన లక్ష్యమన్నారు. నిజాయతీకి, త్యాగాలకు మారుపేరు కమ్యూనిస్టులని తెలిపారు. తాము పండించిన పంటకు కనీస మద్దతు ధర ప్రకటించాలంటూ ఏడాదికి పైగా రైతాంగం ఉద్యమం చేపట్టి చరిత్ర సృష్టించిందన్నారు. రైతులు చేసిన పోరాట ఫలితంగానే ప్రభుత్వం దిగివచ్చి రైతులు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సెమినార్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. మోహన్ రావు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేల శిబిరంపై పోలీసుల దాడి

- మాజీ ఎమ్మెల్యే చింతలపూడిసహా 28 మంది అరెస్టు

ప్రజాశక్తి-యంత్రాంగం

విశాఖ జిల్లా ఆనందపురం మండలంలోని గండిగుండం-రామవరం రోడ్డులో శుక్రవారం కోడి పందేల శిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్యతోపాటు 28 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.2.07 లక్షల నగదు, 8 కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో మాజీ ఎమ్మెల్యే సహా పలువురు ముఖ్యులు ఉండటంతో ఆనందపురం పోలీస్‌స్టేషన్ రాజకీయ నాయకులతో నిండిపోయింది.

కోడి పందేల బరులు ధ్వంసం

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో కోడి పందేల నిర్వహణకు బరులను ఏర్పాటు చేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు, తాళ్లపూడి, కొవ్వూరు, కడియం మండలాల్లో బరుల ఏర్పాట్లలో భాగంగా స్థలాల చదును పనులు చేపట్టారు. తాళ్లపూడి మండలం పెద్దేవం, అన్నదేవరపేట, గజ్జరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన బరులను పోలీసులు ధ్వంసం చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో టిడిపి, జనసేన నాయకులు వేర్వేరుగా బరులను ఏర్పాటు చేసే పనిలో ఉన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు, ఐ.పోలవరం, అయినవిల్లి, కొత్తపేట, మండపేట, రామచంద్రపురం మండలాల్లో బరులను సిద్ధం చేశారు.

సంక్షోభంలో వ్యవసాయ రంగం

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-తోటపల్లి గూడూరు

సదస్సులో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

కేంద్ర ప్రభుత్వ అసమర్థ పాలనతో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడుతోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు విమర్శించారు. నెల్లూరు జిల్లా తోటపల్లిగూడూరు మండలం, నరుకూరు వాణిమహల్లో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభను పురస్కరించుకొని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికుల సమస్యలపై సదస్సు జరిగింది. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు అధ్యక్షతన జరిగిన సదస్సులో వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తోన్న విధానాల వల్ల ప్రస్తుతం వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. అన్నదాతల ఆత్మహత్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణమని విమర్శించారు. బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది తప్ప వ్యవసాయ కార్మికులను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఎన్నికల వాగ్దానాలను టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. వ్యవసాయ పనులు లేక కార్మికులు వలసలు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని దేశమంతా అమలు చేయడానికి సరిపడా నిధులు కేటాయించాలని, 200 రోజులు పని కల్పించి రూ.600 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో నెల్లూరులో జరిగే సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం

- సిపిఎం నాయకులు బాలకృష్ణ ప్రథమ వర్ధంతి సభలో అజశర్మ

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

సభలో మాట్లాడుతున్న అజశర్మ, వేదికపై లోకనాథం, కోటేశ్వరరావు తదితరులు

జమిలి ఎన్నికలు రాజ్యాంగ, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను జమిలి ఎన్నికలు దెబ్బతీస్తాయని తెలిపారు. అనకాపల్లి పట్టణంలోని దొడ్డి రామునాయుడు భవన్‌లో శుక్రవారం సిపిఎం సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గంటా శ్రీరామ్ అధ్యక్షతన 'రాజ్యాంగ పరిరక్షణ - జమిలి ఎన్నికలు' అన్న అంశంపై అజశర్మ స్మారకోపన్యాసం చేశారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు ఒకేసారి జరిగే జమిలి ఎన్నికలను ప్రజలు అడ్డుకోవాలన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం ప్రజాస్వామిక విలువలను మోడీ ప్రభుత్వం బలహీనపరుస్తోందని వివరించారు. ఈ ఎన్నికలతో సాధారణ ప్రజలకు మేలు జరగదని తెలిపారు. పార్లమెంట్ చేసే చట్టాలు, రాజ్యాంగ సవరణలు ప్రజాస్వామ్య, రాజ్యాంగ స్ఫూర్తిని బలోపేతం చేసేలా ఉండాలేగానీ బలహీనపర్చేలా ఉండకూడదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షకులెవరూ జమిలి ఎన్నికలను సమర్థించరని తెలిపారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేలా ఎన్నికల ఖర్చును ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. తమకు నచ్చని ప్రజాప్రతినిధులను రీకాల్ చేసే అవకాశం ప్రజలకు కల్పించే ఎన్నికల సంస్కరణలను అమలు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమం, ప్రజా సంఘాల నిర్మాణంలో బాలకృష్ణ బలమైన పునాది వేశారన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ.. నియంతృత్వానికి దారితీసే జమిలి ఎన్నికలను ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. సిపిఎం నాయకులు బాలకృష్ణ స్ఫూర్తితో కార్మిక, పేదల హక్కుల కోసం పోరాడాలని సూచించారు. బాలకృష్ణ, బుద్ధ శ్రీనివాస్ ఈ ప్రాంతంలో పేద ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా తేలికపాటి పదాలతో వివరించి బాలకృష్ణ అందరినీ సమీకరించేవారని అన్నారు. పేదలు, కష్టజీవుల సమస్యలపై పనిచేసేలా కార్యకర్తలను ప్రోత్సహించేవారని కొనియాడారు. రైతాంగ ఉద్యమాలు, సహకార సుగర్ ఫ్యాక్టరీల పరిరక్షణకు అనేక పోరాటాలు నడిపారని తెలిపారు. ముందుగా బాలకృష్ణ, బుద్ధ శ్రీనివాస్ చిత్రపటాలకు నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు. బాలకృష్ణ జీవిత విశేషాలతో కూడిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, ఆర్.శంకరరావు, డి.వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.ప్రభావతి, బాలకృష్ణ సతీమణి వరలక్ష్మి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పాతబకాయిలపై దృష్టి

- వసూళ్లకు అవసరమైతే చట్ట ప్రయోగం
- కసరత్తు చేస్తున్న ఆర్థికశాఖ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఖజానాపై ఒత్తిడి తగ్గించేందుకు మొత్తం పాత బకాయిలను వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ దిశలో ఆర్థికశాఖ తీవ్ర కసరత్తు చేస్తోంది. దీనికోసం అవసరమైతే చట్టాన్ని కూడా ప్రయోగించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.తీ వసూళ్లకు సంబంధించి ఆర్థికశాఖ నుంచి ఇతర ఆదాయ వనరుల శాఖలకు ఇప్పటికే సూచనలు కూడా అందాయి. మార్చి నెలాఖరులోగా వీటిని వసూలు చేయడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ఆర్థికశాఖ తాజాగా జారీ చేసిన బడ్జెట్ మార్గదర్శకాల్లో కూడా పొందుపరచడం విశేషం. ప్రస్తుతం ఆదాయానికి వ్యయానికి మధ్య దాదాపు 65 వేల కోట్ల వరకు అంతరం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ మొత్తాన్ని ఇప్పటివరకు అయితే రుణ సేకరణ ద్వారా భర్తీ చేస్తున్నారు. దీంతో ఈ మొత్తం ఆదాయ లోటుగా మారిపోతోంది. ఎఫ్ఆర్‌బిఎం నిబంధనల నేపథ్యంలో ఇది ఆర్థిక నిర్వహణపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. దీంతో ముందుగా మొండిబకాయిలపై ఎక్కువగా దృష్టి సారించాలని నిర్ణయించారు. గత కొన్నేళ్లుగా దాదాపు రూ.10 వేల కోట్ల నుంచి రూ.15 వేల కోట్ల వరకు బకాయిలు రానిబాకీలుగా ఉండిపోయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఇందులో గనులు, వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్లు వంటి శాఖల్లోనే ఎక్కువగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇక పరిశ్రమల నుంచి కూడా పెద్ద మొత్తమే రావాల్సి ఉందని చెబుతున్నారు. దీంతో బకాయిల జాబితాను సిద్ధం చేసి వసూళ్లపై ముందుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఆర్థికశాఖ, ఆదాయ వనరుల శాఖ చట్టాల్లో బకాయిల వసూళ్ల కోసం తప్పనిసరి అయితే కేసులు పెట్టవచ్చన్న నిబంధనలు కూడా ఉన్నాయని, మరీ అవసరమైతే వీటిని ప్రయోగిస్తామని ఒక అధికారి వ్యాఖ్యానించారు.

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మౌన దీక్ష చేపట్టిన షర్మిల, కాంగ్రెస్ నాయకులు

అమిత్ షా రాజీనామా చేయాలి

- పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని, ఆయనను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల డిమాండ్ చేశారు. విశాఖ జగదాంబ జంక్షన్ వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జై బాపూజీ, జై భీం, జై సంవిధాన నినాదం బ్రోచర్‌ను ఆమె శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను హేళన చేస్తుంటే టిడిపి, వైసిపి, జనసేన ఎంపిలు మౌనం వహించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రజలను మోడీ వెన్నుపోటు పొడిచారని, హోదా ఇస్తామని మోసం చేశారని, అలాంటి మోడీని రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్షాలు పల్లెత్తు మాట అనకపోవడం దారుణమన్నారు. మోడీ విశాఖ వచ్చి విభజన హామీలపైనా, విశాఖ ఉక్కుపైనా ఎటువంటి ప్రకటనా చేయలేదన్నారు. అన్ని విధాలుగా రాష్ట్రాన్ని మోసం చేస్తున్న మోడీతో చంద్రబాబు, పవన్ కల్యాణ్, జగన్ అంటకాగుతున్నారని విమర్శించారు. దేశ సంపదను అదానికి కట్టబెడుతున్నారని విమర్శించారు. ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి, ఎంపి మాణిక్యం ఠాగూర్ మాట్లాడుతూ బిజెపికి రాజ్యాంగమంటే గౌరవం లేదని విమర్శించారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేగి వెంకటేష్, పిసిసి మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు లక్కరాజు రామారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని షర్మిల సహా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మౌన దీక్ష చేశారు.

సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె

- ఏలూరు డిసిసిబి వద్ద సొసైటీ ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.సత్యనారాయణ

ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో నిరవధిక సమ్మె చేపడతామని ఎపిస్టేట్ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ సొసైటీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.అజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి కె.సత్యనారాయణ హెచ్చరించారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం ఏలూరులోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి) వద్ద జరిగిన ధర్నాలో వారు ప్రసంగించారు. ఈ ధర్నాలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా ఉద్యోగులు పాల్గొన్నారు. సొసైటీ ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, గ్రాట్యూటీ చెల్లించాలని, ఉద్యోగ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, సొసైటీల ప్రయివేటీకరణ ఆలోచన విరమించుకోవాలని, సిబ్బందిని కుదించే ఆలోచన మానుకోవాలని నినదించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్, సత్యనారాయణ మాట్లాడుతూ.. 2019లో జారీ చేసిన జిఒ నంబర్ 36ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసిసిబి, ఆప్కాబ్ తమ వంతు నిధులు సమకూర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిఎసిఎస్‌లకు డివిడెంట్లు ఇవ్వకుండా, సిబ్బంది వేతనాల ఖర్చుల్లో తమ వాటాలు భరించకుండా డిసిసిబి, ఆప్కాబ్ కాలక్షేపం చేస్తున్నాయని విమర్శించారు. 2019, 2024 వేతన సవరణ వెంటనే చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 2019 తర్వాత చేరిన వారిని తొలగించరాదని విజ్ఞప్తి చేశారు. గతంలో వైసిపి ప్రభుత్వం చేసిన సవరణలను టిడిపి అధికారంలోకి వచ్చినా వాటిని రద్దు చేయకుండా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని విమర్శించారు. సహకార వ్యవస్థను ప్రయివేటుపరం చేసేందుకు మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రయత్నిస్తోందని, ఆ విధానాలనే రాష్ట్రంలో అధికారంలో ఉన్నవారు కూడా అమలు చేస్తూ సహకార సంఘాలకు ఎసరుపెట్టే ఆలోచన చేస్తున్నారని అన్నారు. సహకార సంఘాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పే ప్రయత్నాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో యూనియన్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు విజయభాస్కర్, కార్యదర్శి కృష్ణశాస్త్రి, ఏలూరు జిల్లా అధ్యక్షులు కెవివి. సత్యనారాయణ, కార్యదర్శి పి.సుబ్బారావు, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు, సిఐటియు ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల ప్రధాన కార్యదర్శులు డిఎన్‌విడి.ప్రసాద్, కె.రాజారామ్మోహన్‌రాయ్, జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు ప్రసంగించారు. ధర్నా అనంతరం సిఇఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఇఒ మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలను ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం

- తరలివచ్చిన ప్రముఖులు

ప్రజాశక్తి - తిరుమల

శుక్రవారం వేకువజాము నుంచి తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం మొదలైంది. ఈనెల 19 వరకూ భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాన్ని టిటిడి కల్పిస్తోంది. పది రోజుల పాటు శ్రీవారి ఆలయంలో జరిగే అన్ని ఆర్జిత సేవలతో పాటు, ప్రత్యేక దర్శనాలనూ అధికారులు రద్దు చేశారు. ఈ పది రోజుల పాటు కేవలం దర్శన టికెట్, టోకెన్లు కలిగిన భక్తులను మాత్రమే శ్రీవారి దర్శనానికి అనుమతించనున్నారు. శుక్రవారం ఉదయం 4.30 గంటల నుంచి ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించారు. ఉదయం ఎనిమిది గంటలకు సర్వదర్శనం ద్వారా సామాన్య భక్తులకు అవకాశం కల్పించారు. వైకుంఠ ద్వారా దర్శనం కోసం ప్రముఖులకు సుమారు ఐదు వేల టికెట్లను మంజూరు చేశారు. మలయప్పస్వామి స్వర్ణ రథంపై శ్రీదేవి,భూదేవి సమేతంగా ఆలయ తిరువిధుల్లో శ్రీవారిని ఊరేగించారు.

దర్శించుకున్న ప్రముఖులు

శ్రీవారిని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజు, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్, తెలుగు రాష్ట్రాల మంత్రులు అనిత, కొలుసు పార్థసారథి, నిమ్మల రామానాయుడు, సవిత, సంధ్యారాణి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, సినీ నిర్మాత బండ్ల గణేష్, నటుడు రాజేంద్రప్రసాద్, చాముండేశ్వరి నాథ్, పుల్లెల గోపీచంద్ తదితరులు దర్శించుకున్నారు.

తొక్కిసలాట భక్తులకు దర్శనం

తొక్కిసలాట ఘటనలో గాయపడిన భక్తులకు అనుకున్న సమయానికే వైకుంఠ ద్వార దర్శనాన్ని టిటిడి కల్పించింది. అనంతరం వారి వారి ప్రాంతాలకు వెళ్లేందుకు టిటిడి తన సొంత ఖర్చులతో వాహనాలను ఏర్పాటు చేసింది.

సామాన్య భక్తులకు ప్రాధాన్యత : అదనపు ఇఒ

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సామాన్య భక్తులకే ప్రాధాన్యత ఇస్తున్నామని తిరుమల అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం సామాన్య భక్తులకు సర్వదర్శనం ప్రారంభించామన్నారు. స్లాట్ దర్శనం చేసుకున్న భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం కల్పించామని చెప్పారు.

చర్లపల్లి - విశాఖకు ప్రత్యేక రైళ్లు

- దక్షిణ మధ్య రైల్వే

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సంక్రాంతి పండగ రద్దీ నేపథ్యంలో దక్షిణ మధ్య ప్రత్యేక రైళ్లను నడపనుంది. ఈ మేరకు శుక్రవారం రైల్వేశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ రైళ్లలో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపింది. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఉత్తరాంధ్రకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య అత్యధికంగా ఉండటంతో ప్రస్తుతం నడుస్తున్న రైళ్లు సరిపోవడం లేదు. ఈ మేరకు జనసదరన్ రైలు (08534) చర్లపల్లి నుంచి విశాఖపట్నంకు ఈ నెల 11, 13, 16, 18వ తేదీల్లో నడవనుంది. విశాఖపట్నం నుంచి చర్లపల్లికి (ట్రైన్ నెంబరు 08533) ఈ నెల 10, 12, 15, 17 తేదీల్లో జనసదరన్ రైలు నడవనుంది. విశాఖపట్నంలో బయలుదేరే రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ రైల్వే స్టేషన్లలో ఆగుతాయి. ఈ రైళ్లలో రిజర్వేషన్ సౌకర్యం ఉండదని, నాన్ రిజర్వేషన్ ట్రైన్‌గా మాత్రమే నడుస్తుందని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. ప్రత్యేక రైళ్లు చర్లపల్లిలో ఉదయం 10 గంటలకు బయలుదేరి, రాత్రి 12 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుందని తెలిపింది.

'వందే భారత్'లో 4 కోచ్‌లు పెంపు

విశాఖపట్నం - సికింద్రాబాద్ మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో నాలుగు కోచ్‌లు పెంచుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. ఇప్పటి వరకు 16 కోచ్‌లతో నడిచిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు 20 కోచ్‌లతో నడవనుంది. అదనపు కోచ్‌లతో ఒకేసారి 1,414 మంది ప్యాసింజర్లు ప్రయాణించే అవకాశం కలుగుతుందని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.

సురక్షిత ప్రయాణం

- ఎపిఎస్ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సంక్రాంతి నేపథ్యంలో బస్టాండ్లలో వేచి ఉండే చివరి ప్రయాణికుడు వరకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని అధికారులకు ఎపిఎస్ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు సూచించారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ పై అంతస్తు ఎపిఎస్ఆర్‌టిసి భవన్‌లో శుక్రవారం ఆయన సంక్రాంతి బస్సుల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల నుంచి సొంత గ్రామాలకు చేరుకునే ప్రయాణికులకు ఏ విధమైన ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. హైదరాబాద్‌లో ఉంటూ సంక్రాంతి రద్దీని పర్యవేక్షిస్తున్న సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) అప్పలరాజుతో ఫోన్‌లో మాట్లాడి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైవర్లు రోడ్డు డివైడింగ్ గమనించి వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి అవసరమైతే అద్దె బస్సులు, అదనపు ట్రిప్పులు పెంచి ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి విజయరత్నం, జిల్లా ప్రజా రవాణా అధికారి దానం పాల్గొన్నారు.

అప్పు చెల్లించమన్నందుకు వ్యక్తి హత్య

ప్రజాశక్తి- వీరఘట్టం (పార్వతీపురం మన్యం జిల్లా)

పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలంలో దారుణం చోటుచేసుకుంది. తీసుకున్న అప్పు తిరిగి చెల్లించాలని అడిగినందుకు ఓ వ్యక్తిని హత్య చేసిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వీరఘట్టం మండలం సంత నర్సిపురం గ్రామానికి చెందిన చింత రామకృష్ణ (58) అదే గ్రామానికి చెందిన బందలుప్పి కిరణ్‌కు కొద్ది రోజుల కిందట కొంత నగదు అప్పుగా ఇచ్చారు. ఆ డబ్బులు తిరిగి చెల్లించాలని కొన్ని రోజులకు అడగ్గా అందుకు కిరణ్ నిరాకరించారు. దీంతో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి కొట్లాటకు దారితీసింది. రామకృష్ణను కిరణ్ బలంగా కొట్టడంతో అతడు స్పృహ కోల్పోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను గ్రామంలో ఉన్న ఓ వైద్యుని వద్దకు తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మరో ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే రామకృష్ణ మృతి చెందారని ధ్రువీకరించారు. పాలకొండ సిఐ చంద్రమౌళి గ్రామానికి చేరుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి భార్య ప్రమీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ తెలిపారు.

కావాల్సినంత మద్యం సరఫరా

- ఎక్సైజ్ అధికారులు నిశాంత్‌కుమార్, రాహుల్‌దేవ్ శర్మ ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సంక్రాంతి పండగ సందర్భంగా అక్రమ మద్యంపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు ఎక్సైజ్ ప్రొహిబిషన్ డైరెక్టర్ నిశాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ తెలిపారు. డిప్యూటీ, అసిస్టెంట్ కమిషనర్లతో శుక్రవారం వారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లను భాగస్వామ్యం చేసి భద్రతా చర్యలపై మార్గదర్శకాలు జారీ చేశారు. డిప్యూటీ కమిషనర్లు ఎపిఎస్‌బిసిఎల్ డిపోలను తనిఖీచేసి లైసెన్సీలకు ఇండియన్ మేడ్ లిక్కర్ (ఐఎంఎల్), బీరు అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా నిల్వలు ఉంచుకోవాలని సూచించారు. దీనిపై 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. అవసరమైన చోటకు సరుకును వేగంగా చేరవేసేలా చూడాలన్నారు. నాణ్యమైన మద్యం అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. గ్రామాల్లో నాటుసారా తయారీని అడ్డుకోవాలని ఆదేశించారు. నకిలీ మద్యం, కల్తీ తాటికల్లు విక్రయాలను అడ్డుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తాటికల్లుకు నిరంతరం శాంపిల్ టెస్టులు చేయాలని సూచించారు. సరిహద్దుల్లో మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు, ఎక్సైజ్ చెక్ పోస్టులు పూర్తిస్థాయిలో ప్రారంభించి ఆపరేషన్లను ముమ్మరం చేయాలని, పొరుగు రాష్ట్రాల నుండి పన్ను చెల్లించకుండా తెచ్చే మద్యాన్ని నివారించాలని ఆదేశించారు. పండగ సమయాల్లో ఎన్‌డిపిఎస్ పదార్థాల వినియోగం, పంపిణీపై గట్టి పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

'పెద్దలను' వదిలేసి 'చిన్నవాళ్లకు' శిక్షలా!

- తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై యాత్రికులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతిలో తొక్కిసలాట ఘటనలో పెద్దలను వదిలేసి చిన్నవాళ్లను శిక్షించినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనలో ఆరుగురు చనిపోయిన సంగతి తెలిసిందే. టిటిడి ఇఒ, ఛైర్మన్ మధ్య సమన్వయ లోపం వల్లే ఈ ఘటన జరిగిందని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే అంగీకరించారు. అయినా వారిపై చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశమైంది. తిరుపతిలో ఎనిమిది కౌంటర్ల ఏర్పాట్ల ఏర్పాటుకు సంబంధించి 15సార్లు సమీక్షా సమావేశాలు జరిగితే ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు కలిసి ఒక్కసారి మాత్రమే హాజరయ్యారు. మిగిలిన 14సార్లూ వారిద్దరిలో ఎవరో ఒకరే పాల్గొన్నారు. యాత్రికులు క్యూలైన్లలో గంటల తరబడి నిలబడకుండా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీ ద్వారా గంటలోపే దర్శనం కల్పిస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు ప్రతిపాదించారు. అయితే, రెండో సమావేశానికి నాటికి ఇఒ శ్యామలరావు, అడిషనల్ ఇఒ వెంకయ్యచౌదరి ఇది సాధ్యం కాదని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి నుంచీ టిటిడి ఛైర్మన్, ఇఒ మధ్య సమన్వయ లోపం ఉంటోందని ప్రచారం జరుగుతోంది. ఇదే భక్తుల ప్రాణాలమీదకు తెచ్చిందని అంటున్నారు. సంఘటన జరిగిన బైరాగిపట్టెడలోని కౌంటర్ వద్ద కనీసం మంచినీళ్లు కూడా అందుబాటులో ఉంచలేదు. టోకెన్ల జారీకి తిరుమలలో ఎనిమిది కౌంటర్లను ఏర్పాటు చేశారు. టోకెన్ లేనిదే వైకుంఠ ఏకాదశి రోజు తిరుమలకు భక్తులు రావద్ద'ంటూ ఇఒ, ఛైర్మన్ ఇద్దరూ ఉమ్మడిగా ప్రకటించారు. ఆధార్ కార్డు చూపించి తిరుపతిలోని కౌంటర్లలో టోకెన్ తీసుకుని రావాలని కోరారు. వైకుంఠ ఏకాదశి రెండు రోజులు ఉందనగా టిటిడి ఛైర్మన్ విలేకర్ల సమావేశం పెట్టి తిరుమలకు భక్తులను రావద్దని తాము చెప్పడం లేదని, ఎప్పుడైనా రావచ్చని ప్రత్యేకంగా చెప్పారు. టిటిడి ఇఒ మాత్రం టోకెన్ ఉంటేనే తిరుపతికి రావాలని ప్రచారం చేస్తూనే ఉన్నారు. ఉన్నత స్థాయిలోసమన్వయ లోపం కారణంగా జరిగిన దుర్ఘటనకు అధికారులు బలైపోయారని భక్తుల్లో చర్చ నడుస్తోంది. న్యాయ విచారణ జరిపిస్తే టిటిడి ఛైర్మన్, ఇఒల మధ్య సమన్వయలోపం విషయం బయటకు వస్తుందని అంటున్నారు.

బైరాగిపట్టెడ వద్ద పర్యవేక్షిస్తున్న తిరుపతి కలెక్టర్, ఎస్‌పి

పోలీసు బలగాలను మళ్లించారనేది అవాస్తవం

- సరైన నిర్ణయం తీసుకోకపోవడంతోనే ఘటన
- బాధ్యులను గుర్తించిన తర్వాత చర్యలు : డిఐజి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి బైరాగపట్టెడ టోకెన్ కేంద్రం వద్ద ఊహించని విధంగా భక్తుల రద్దీ పెరగడంతో ఈ సంఘటన జరిగిందని అనంతపురం రేంజ్ డిఐజి డాక్టర్ షేమోషి బాజ్పాయ్ తెలిపారు. ఆ సమయంలో అక్కడ విధుల్లో ఉన్నవారు సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో ఈ సంఘటన జరిగినట్టు ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఈ సమగ్ర విచారణలో బాధ్యులను గుర్తించిన తర్వాత వారిపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వైకుంఠ ఏకాదశి టోకెన్లు జారీ చేస్తున్న కేంద్రాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకున్న తర్వాత గేట్లను తెరిచారా? లేదా విధుల్లో నిర్లక్ష్యంతో గేట్లు తీసి యాత్రికులను ఒక్కసారిగా వదిలారా? అనేది కూడా నిశితంగా విచారిస్తున్నామన్నారు. ఈ సంఘటనకు సంబంధించి సాంకేతికపరమైన అన్ని సాక్ష్యాలనూ సిసి కెమెరా ఫుటేజ్, మొబైల్లో తీసిన వీడియో ఫుటేజీలు, ఫొటోలు, ఇతర అన్ని వివరాలను కూడా సేకరిస్తున్నామని తెలిపారు. వైకుంఠ ఏకాదశికి సమగ్రమైన ప్రణాళికతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. కుప్పం బందోబస్తు, వైకుంఠ ఏకాదశి బందోబస్తుకు వేరువేరుగా పోలీసు బలగాలను నియమించామన్నారు. కుప్పం బందోబస్తుకు వైకుంఠ ఏకాదశికి సంబంధించిన పోలీసు బలగాలను మళ్లించారనే ఆరోపణలు వాస్తవం కాదన్నారు. భక్తుల భద్రత కోసం తిరుపతిలో 1500 మందికి పైగా పోలీసులను టోకెన్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేశామని తెలిపారు. తిరుమల, తిరుపతి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి బందోబస్తు కోసం 2424 మంది పోలీస్ బలగాలు విధుల్లో ఉన్నారు. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి బందోబస్తుకు సంబంధించి పోలీసులను వినియోగించడంలో సంఖ్యాపరంగా కొరత ఏమాత్రమూ లేదని తెలిపారు.

సిఎం, టిటిడి ఛైర్మన్‌పై ఎన్‌హెచ్‌ఆర్‌సికి ఫిర్యాదు

- వైసిపి నాయకులు వంగవీటి నరేంద్ర

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తిరుపతి తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి, టిటిడి ఛైర్మన్, ఇఒలపై జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు వైసిపి నాయకులు వంగవీటి నరేంద్ర తెలిపారు. వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కారణమని, ఆయనకు బాధ్యతల్లో కొనసాగే అర్హత లేదని అన్నారు. చంద్రబాబు వైఖరి వల్ల గోదావరి పుష్కరాలు మొదలు అనేక సంఘటనల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. సిఎంను వెంటనే పదవి నుండి తొలగించాలని రాష్ట్రపతితోపాటు కేంద్ర హోంశాఖ మంత్రిని లేఖ ద్వారా కోరామని తెలిపారు. ఏ మాత్రమూ అర్హత లేని బిఆర్ నాయుడును క్విడ్ ప్రోకో కింద ఛైర్మన్ చేశారని విమర్శించారు. తిరుపతి తొక్కిసలాట ఘటనలోనూ ఒక వర్గానికి కొమ్ముకాస్తూ సంబంధం లేనివారిపై పోలీసులు చర్యలు తీసుకున్నారని అన్నారు.

క్షమాపణ చెప్పినంత మాత్రాన...

పోయిన ప్రాణాలు తిరిగి రావు : టిటిడి ఛైర్మన్

ప్రజాశక్తి - తిరుమల: 'తొక్కిసలాట ఘటనపై క్షమాపణ చెప్పడంలో తప్పులేదు.. అయితే క్షమాపణ చెప్పినంత మాత్రాన పోయిన ప్రాణాలు తిరిగి రావు..' అని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు అన్నారు. తప్పిదం జరిగిందని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామ న్నారు. శుక్రవారం సాయంత్రం టిటిడి పాలకమండలి అత్యవసర సమావేశం జరిగింది. తొలుత భక్తుల మృతికి సంతాపం తెలియజేశారు. తొక్కిసలాట ఘటనపై సిఎం ఆదేశాలపై అజెండాగా చర్చించారు. అనంతరం మీడియాతో ఛైర్మన్ మాట్లాడుతూ.. ఘటనపై న్యాయ విచారణకు సిఎం ఆదేశించారని, నివేదిక వచ్చాక బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని అన్నారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఆరుగురికి పరిహారాన్ని శనివారం బాధితుల ఇళ్లకు వెళ్లి అందిస్తామని తెలిపారు. మృతుల కుటుంబంలోని విద్యార్థులకు విద్యావ కాశం, కుటుంబసభ్యుల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని చెప్పారు.

త్వరలో చెంచులకు సోలార్ విద్యుత్తు : మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల (ప్రకాశం జిల్లా): ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని చెంచుగూడేలలో ఇప్పటికే సుమారు 956 చెంచు కుటుంబాలకు విద్యుత్తు కనెక్షన్లను ఇచ్చామని, టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఉన్న మరో 611 చెంచు కుటుంబాలకూ త్వరలోనే సోలార్ విద్యుత్తు అందిస్తామని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటించారు. విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసిన యర్రగొండపాలెం పరిసర ప్రాంతాల్లోని చెంచు గూడేలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వ్యవసాయం చేసే చెంచులకు మరింత వెసులుబాటు కోసం వారి పొలాల్లో సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. చెంచులకు ఆర్థిక చేయూత సాధించేలా ఎన్ఆర్ఇజిఎస్, పనికి ఆహార పథకంలో భాగంగా... ఇకపై వారికి కూడా పని దినాలను కేటాయిస్తామని తెలిపారు. ఈ విషయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకెళ్లానని.., దీనిపై సిఎం కూడా సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో అలసత్వం

- తక్షణం సహాయ చర్యలు చేపట్టాలి
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కరువు పరిస్థితుల నుంచి రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన అలసత్వం ప్రదర్శిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విమర్శించింది. పర్యటనలకే పరిమితం కాకుండా తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లలో రాష్ట్రంలోని కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఎన్‌టిఆర్, ఏలూరు జిల్లాల్లో తుపాను కారణంగా లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. రాయలసీమలోని అన్నమయ్య, చిత్తూరు, సత్యసాయి, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో లోటు వర్షపాతం కారణంగా లక్షలాది ఎకరాల్లో వేసిన వేరుశనగ, జొన్న, మొక్కజొన్న, పత్తి, పప్పుశనగ, ఆముదం వంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వివరించారు. సుమారు 75 మండలాల్లో వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు దెబ్బతింటే రాష్ట్రప్రభుత్వం కేవలం 54 మండలాలనే కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకుందని విమర్శించారు. ప్రభుత్వ అధికారులు వాస్తవ పరిస్థితులను గమనించకుండా అరకొర కరువు ప్రకటనలతో సరిపుచ్చుకున్నారని తెలిపారు. కరువు ప్రకటనతో సరిపెట్టుకోకుండా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద ఎకరాకు రూ.25 వేల చొప్పున అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 2023-24 ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతులకు పంటల బీమా అమలు చేయాలని, రబీలో పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

భారాల నియంత్రణపై దృష్టి పెట్టండి

- ఎపిఇఆర్‌సి కార్యాలయం ఎదుట సిపిఎం, పిపిఎస్ఎస్ ధర్నా

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఆన్‌లైన్ అభిప్రాయ సేకరణకు మాత్రమే విద్యుత్ నియంత్రణ మండలి పరిమితం కాకుండా, పారదర్శకతతో విస్తృత ప్రజాభిప్రాయాన్ని సేకరించి, భారాల నియంత్రణపై దృష్టి పెట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.ఆనంద్‌బాబు కోరారు. శుక్రవారం కర్నూలులోని ఎపి విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) కార్యాలయం ముందు సిపిఎం, పట్టణ పౌర సంక్షేమ సంఘం (పిపిఎస్ఎస్) ఆధ్వర్యంలో ప్లకార్డులు చేత పట్టుకుని ధర్నా నిర్వహించారు. సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.సాయిబాబా అధ్యక్షతన నిర్వహించిన ధర్నానుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.ఆనంద్ బాబు, ఎండి.అంజిబాబు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజశేఖర్, సి.గురుశేఖర్ మాట్లాడారు. నేటి భారాలకు తాము కారణం కాదంటూ 2014 నుండి 19 వరకు పెట్టిన అప్పును రికవరీ చేస్తున్నామని టిడిపి కూటమి నాయకులు నిస్సిగ్గుగా చెబుతున్నారన్నారు. 300 యూనిట్ల ఉచిత విద్యుత్తు వస్తుందని, ఈ మీటర్లు బిగించుకోండి అంటూ కర్నూలు నగరం బుధవారపేట ఎస్‌సి కాలనీలో తప్పుడు ప్రచారం ఇస్తున్నారని, ఎస్‌సిలు కానీ వారికి ఈ మీటర్ ద్వారా బిల్లు తగ్గుతుందంటూ స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ట్రూ అప్ ఛార్జీల కారణంగా ఉచిత విద్యుత్తు వస్తున్న వాళ్లకు సైతం అధిక మొత్తంలో బిల్లులు వస్తున్నాయని వివరించారు. సెకి ఒప్పందం ద్వారా అదానితో 25 ఏళ్ల పాటు కొనసాగనున్న సోలార్ విద్యుత్ ఒప్పందం వలన ఏడాదికి రూ.4350 కోట్లు ప్రజలపై అదనపు భారం వేస్తున్నారన్నారు. వ్యవసాయ మోటార్లకు, నివాస గృహాలకు, చిన్న, మధ్యతరగతి వ్యాపార సంస్థలకు మీటర్లు బిగించడాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్తు నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణ బృందం ఎదుట సిపిఎం తన అభిప్రాయాన్ని తెలియజేసి వినతి పత్రాన్ని అందజేసింది. పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇ.పుల్లారెడ్డి, సిపిఎం కర్నూలు మండల కార్యదర్శి ఉసేనయ్య, జిల్లా నాయకులు రాఘవేంద్ర, రంగప్ప, ఎన్‌జి కృష్ణ, మహమ్మద్ రఫీ, నరసింహ, భీసన్న, మస్తాన్, మధు, నంద్యాల జిల్లా నాయకులు లక్ష్మన్న, బాలవెంకట్, పుల్లా నరసింహ, వెంకట లింగం, రాజకుమార్ పాల్గొన్నారు.

డాలర్@86

- చరిత్రలోనే రికార్డ్ కనిష్టం
- కరిగిపోతోన్న విదేశీ మారకం నిల్వలు

ముంబయి : ప్రపంచ మార్కెట్‌లో రోజు రోజుకు రూపాయికి విలువ లేకుండా పోతోంది. తాజాగా డాలర్‌తో రూపాయి మారకం విలువ 86కు క్షీణించి.. దేశ చరిత్రలోనే అత్యంత కనిష్ఠ స్థాయిని చవి చూసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో తడబడుతున్న రూపాయిని నిలబెడుతామని 2014 ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీ ఇచ్చిన వాగ్దానాలకు.. ప్రస్తుత వాస్తవ పరిస్థితులు తీవ్ర భిన్నంగా ఉన్నాయి. పదేళ్ల క్రితం డాలర్‌తో రూపాయి మారకం విలువ 64 దిగువన ఉండగా.. ప్రస్తుతం ఈ విలువ అమాంతం పడిపోవడం తీవ్ర ఆందోళనకరం. శుక్రవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 14 పైసలు పతనమై 86కు పరిమితమయ్యింది. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో 85.88 వద్ద తెరుచుకున్న రూపాయి విలువ.. ఇంట్రాడేలో స్వల్పంగా పుంజుకుని 85.85 వద్ద ట్రేడింగ్ కాగా.. తుదకు 14 పైసలు కోల్పోయి 86 వద్ద ముగిసింది. గురువారం సెషన్‌లోనూ 17 పైసలు తగ్గి 85.86 వద్ద నమోదయ్యింది. భవిష్యత్తు సమీపంలో మరింత పతనమయ్యే అవకాశాలున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో దిగుమతులు, విదేశీ అప్పు చెల్లింపులు, వాణిజ్య చెల్లింపులు తీవ్ర భారం కానున్నాయి. దేశీయంగా ద్రవ్యోల్బణం పెరగనుంది.

స్టాక్ మార్కెట్ల వరుస పతనం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, ఇతర దేశీయ బలహీన ఆర్థికాంశాలు రూపాయి విలువను ఒత్తిడికి గురి చేస్తున్నాయి. గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు బ్యారెల్ ధర 1.96 శాతం పెరిగి 78.43 డాలర్ల వద్ద ట్రేడింగ్ అయ్యింది. వారాంతం సెషన్‌లో బిఎస్ఇ సెన్సెక్స్ 241.30 పాయింట్లు లేదా 0.31 శాతం నష్టంతో 77,378.91కి పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 95 పాయింట్లు లేదా 0.40 శాతం తగ్గి 23,431 వద్ద ముగిసింది. దీంతో వరుసగా మూడు రోజులు నష్టాలు చవి చూసినట్లయ్యింది.

ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడానికి తోడు భారత విదేశీ మారకం నిల్వలు వరుసగా ఐదో వారంలోనూ కరిగిపోయాయి. జనవరి 3తో ముగిసిన వారంలో 5.7 బిలియన్ డాలర్లు తరిగిపోయి 634.58 బిలియన్ డాలర్లకు పరిమితమయినట్లు ఆర్‌బిఐ వెల్లడించింది. ఇది 10 నెలల కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. ఇంతక్రితం నాలుగు వారాల్లో 17.8 బిలియన్ డాలర్లు క్షీణించాయి. 2024 సెప్టెంబర్‌లో ఆల్‌టైం గరిష్ఠ స్థాయి 704.89 బిలియన్ డాలర్లుగా ఉన్న మారకం నిల్వలు.. అప్పటి నుంచి దాదాపు 70 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.6 లక్షల కోట్లు) విలువ చేసే విదేశీ మారకం నిల్వలు తగ్గిపోయాయంటే పరిస్థితి తీవ్రత స్పష్టమవుతోంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో చిక్కుకోనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పట్టుబడిన గంజాయిని చూపుతున్న ఎస్‌పి మాధవరెడ్డి

671 కిలోల గంజాయి పట్టివేత

- ఆరుగురు అరెస్టు, ఇద్దరు పరారీ

ప్రజాశక్తి-సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా)

పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం మాతుమూరు గ్రామ సమీపంలో వేటగానివలస జంక్షన్ వద్ద 671 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్‌పి ఎస్‌వి.మాధవరెడ్డి తెలిపారు. పాచిపెంట పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఎస్‌పి తెలిపిన వివరాల ప్రకారం.. గంజాయి అక్రమంగా రవాణా అవుతుందని సమాచారం అందడంతో స్థానిక ఎస్ఐ వెంకట సురేష్ పోలీసు సిబ్బందితో కలిసి వేటగానివలస జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. అరుకు నుంచి సాలూరు వైపు వస్తున్న రెండు బొలెరో వాహనాలను తనిఖీ చేయగా వాటిల్లో 30 ప్యాకెట్లలో 671 కిలోల గంజాయిని గుర్తించారు. గంజాయి విలువ సుమారు రూ.33.50 లక్షల వరకు ఉంటుంది. ఒడిశాకు చెందిన లక్ష్మి కాంత్ సెస, బత్తోరం కమెండో, తంగుల విశ్వనాథ్, కిల్లో వినోద్, బురిడి కృష్ణ, కొర్ర దంబురులను అదుపులోకి తీసుకున్నారు. రాజు, సోమనాథ్ అనే వ్యక్తులు పరారయ్యారు. నిందితుల నుండి గంజాయితోపాటు ఆరు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి తెలిపారు. గంజాయి అక్రమ రవాణా చేయడం వెనుక సూత్రధారి పడువ గ్రామానికి చెందిన కిషన్ కూడా పరారీలో ఉన్నాడని చెప్పారు. సమావేశంలో రూరల్ సిఐ రామకృష్ణ, ఎస్ఐలు నర్సింహమూర్తి, వెంకటరమణ, వెంకట సురేష్ ఉన్నారు.

ఫ్రీవరల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన (లిక్విడేషన్‌లో)

నమోదిత కార్యాలయం: నెం.45, ఫస్ట్ మెయిన్ రోడ్, గాంధీ నగర్, అడయార్, చెన్నై తమిళనాడు-600020

CIN:U51420TN2004PTC052776

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 కింద అమ్మకం)

ఫ్రీవరల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) (కార్పొరేట్ డెటార్) అమ్మకంకోసం బిడ్లను ఆహ్వానించడం కోసం దీని ద్వారా ప్రజలకు నోటీసు ఇవ్వబడింది, ఇది కార్పొరేట్ యొక్క లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగమైన దిగువ చరా మరియు స్థిరాస్తులకు సంబంధించి గోయిన్ కన్సర్న్ లేదా విక్రయం ఇ-వేలం ద్వారా కార్పొరేట్ డెటార్ ద్వారా "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే మరియు రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" నిర్వహించబడును. ఇ-వేలంసర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ నేషనల్ ఈ-గవర్నెన్స్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్ఇఎస్ఎల్) (వెబ్‌సైట్: https://nbid.nesl.co.in/app/login) ద్వారా దిగువ సంతకందారు ద్వారా విక్రయం జరుగుతుంది.

3వ ఇ-వేలం తేదీ మరియు సమయం:	గురువారం, 06 ఫిబ్రవరి, 2025 లాట్ 1 కోసం మ.12:00 గం.ల నుండి 2:00 వరకు లాట్ 2 కోసం మ.3:30 గం.ల నుండి సా.5:30గం.లు
నిర్ణీత బిడ్డరుదారు ద్వారా కెవైసి పత్రాలు, అర్హత ప్రమాణ పత్రాలు మొ॥నవాటితో సహా ఈఓఐని సమర్పించడానికి చివరి తేదీ మరియు సమయం:	శనివారం, 25 జనవరి, 2025న సా.5:00 గంటల వరకు
క్వాలిఫైడ్ బిడ్డర్(లు) డిక్లరేషన్ తేదీ	మంగళవారం, 28 జనవరి, 2025
అర్హత కలిగిన బిడ్డర్(లు) ద్వారా వేలం కిందఉన్న ఆస్తుల తనిఖీ /తగిన శ్రద్ధ కోసం తేదీ మరియు సమయం	మంగళవారం, 4 ఫిబ్రవరి, 2025 వరకు (శ్రీ.సుధాన్షు పాండే మొబైల్ నెం.9821916190కి ఒకరోజు ముందస్తు సమాచారంతో ఉ.11:00గం.ల నుండి సా.5.30 గం.ల మధ్య (ఆదివారాలు మరియు రాష్ట్ర సెలవులు మినహా).
డిక్లరేషన్ ఫారమ్‌లను మరియు ధరావత్తు(ఈఎండి)ను సమర్పించడానికి చివరి తేదీ	మంగళవారం, 4 ఫిబ్రవరి, 2025 వరకు, సా.5.00 గంటల వరకు.

వేలం రెండు లాట్‌లను కలిగి ఉంటుంది మరియు నిర్దేశించిన ఫార్మాట్‌లో లిక్విడేటర్ (ఆన్‌లైన్ లేదా హార్డ్‌కాపీ)కి బిడ్‌లు సమర్పించబడతాయి. లాట్-1 కోసం విజయవంతమైన బిడ్డర్ లేనప్పుడు మాత్రమేలాట్-2లోని బ్లాకుల వేలం ప్రారంభమవుతుంది. పూర్తి ఇ-వేలపు వివరణాత్మక నిబంధనలు & షరతులతో పాటు బిడ్ ఫారమ్‌ప్రక్రియను వెబ్‌సైట్: https://nesl.co.in/auction-notices-under-ibc/ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

క్ర. సం.	వివరణ (ఆస్తులు)	రిజర్వ్ ధర (రూ.లక్షల్లో)	ఈఎండి (రిజర్వ్ ధరలో 5%) (రూ.లక్షల్లో)
Lot 1	మొత్తంగా కార్పొరేట్ డేటార్ (గోయింగ్ కన్సర్న్ ప్రాతిపదికన)	4761.56	238.08

లాట్-2లోని బ్లాకుల వివరాలు

క్ర. సం.	వివరణ (ఆస్తులు)	రిజర్వ్ ధర (రూ.లక్షల్లో)	ఈఎండి (రిజర్వ్ ధరలో 5%) (రూ.లక్షల్లో)
Block 1	మైనింగ్ లీజు భూమి- కొత్తగట్టు గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో సర్వేనెం.553లోని 1.44 హెక్టార్ల విస్తీర్ణంలో కలర్ గ్రానైట్ కోసం లీజుకు తీసుకున్న క్వారీ.	304.02	15.20
Block 2	మైనింగ్ లీజు భూమి-కొత్తగట్టు గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో సర్వేనెం.552 మరియు 573 (18.269946ఎన్ మరియు 79.32707ఇ)లోని 1.80 హెక్టార్ల విస్తీర్ణంలో కలర్ గ్రానైట్ కోసం లీజుకు తీసుకున్న క్వారీ.	378.90	18.95
Block 3	మైనింగ్ లీజు భూమి-కొత్తగట్టుగ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో సర్వేనెం.499పి &551 లోని 3.33హెక్టార్ల విస్తీర్ణంనకు మించి కలర్ గ్రానైట్ కోసం లీజుకు తీసుకున్న క్వారీ.	703.89	35.19
Block 4	మైనింగ్ లీజు భూమి- ఇది 4.929 హెక్టార్ల విస్తీర్ణంలోని కలర్ గ్రానైట్ క్వారీస్ మరియు ట్రేడ్ కొరకు క్వారీని లీజుకు తీసున్నారు, మైనింగ్అధికారి, బెర్హంపూర్, ఒడిశా రాష్ట్రం నుండి లీజుకు తీసుకున్ననారు, గ్రామాలు బబన్‌పూర్ (నెం.186) మరియు పితాంబ్‌పూర్ (నెం.230) సంతోష్‌పూర్ పోస్ట్, పత్రపూర్ తహశీల్, ఒడిశా జిల్లా, గంజాంజిల్లా (పిన్: 760104)లో కలదు.	1179.14	58.96
Block 5	ఫ్రీహోల్డ్ ల్యాండ్- బాబన్‌పూర్ గ్రామం, పాతపూర్ తాహసిల్ , జిల్లా గంజాం, ఒడిషా ఖాతా నెం.159/7 మరియు వివిధ ఒడిశా రాష్ట్రానికి చెందిన ఖాతా నెం.లు (ఎసి 6.886 డిఇసి)లో కలదు	289.12	14.46
Block 6	ఫ్రీహోల్డ్ ల్యాండ్-చెమబరంబాక్కం గ్రామం, పూనమల్లె తాలూకా, తిరువళ్లూరు జిల్లా, తమిళనాడులోని సర్వే నెం.184/1ఏ1లోని 2.43 ఎకరాలు	1164.70	58.24
Block 7	ఫ్రీహోల్డ్ ల్యాండ్-మజిగామ్ గ్రామం &మౌజా,తహసిల్ కోసిని, జిల్లా గంజాం, బెర్హమ్పూర్, ఒడిషా (ఎక.2.130 డిఇసి)లోని సర్వే నెం.లు119, 130, 155, 169, 181, 352 వివిధ ఖాతా నెం.లలోని భూమి & ఫ్యాక్టరీ బిల్డింగ్ ప్లాట్ నెం.లు 149, 161, 293,295, 296, 301, 154/961, 155/962, 245/1883, 295/1811, 295/1812, 301/1840లో గలదు మరియు ఫ్యాక్టరీ బిల్డింగ్, ప్లాట్ నెం.లు 149, 161, 293,295, 296, 301, 154/961, 155/962, 245/1883, 295/1811, 295/1812, 301/1840.	176.14	8.81
Block 8	ప్లాంట్ మరియు మెషినరీ ఇక్కడ ఉంది: ఎ) కలర్ గ్రానైట్ క్వారీల కోసం క్వారీ లీజు విస్తరించింది 4.929 హెక్టార్ల విస్తీర్ణం, మైనింగ్ అధికారి నుండి లీజుకు తీసుకోబడింది, ఇది బెర్హంపూర్, ఒడిషా రాష్ట్రం బబన్‌పూర్ గ్రామాలలో (నెం.186) మరియు సంతోష్‌పూర్ పోస్ట్, పత్రాపూర్‌లోని పితాంబ్‌పూర్ (నెం.230). తహశీల్, గంజాం జిల్లా, ఒడిషా రాష్ట్రం (పిన్: 760104) బి) బబన్‌పూర్ గ్రామం, పాతపూర్ తహసిల్, జిల్లా గంజాం ఒడిషా ఖట్టా నం.159/7 మరియు వివిధ ఖాతా నెం.లు (ఎసి6.886 డిసెంబరు.) ఒడిషా రాష్ట్రం సి) ల్యాండ్ & ఫ్యాక్టరీ బిల్డింగ్, మజిగామ్ గ్రామం మౌజా, తహసిల్ కోసిని, జిల్లా గంజాం, బెర్హమూర్, ఒడిషా (ఎక.2.130 డిఇసి)లోని సర్వే నెం.లు 119, 130, 155, 169, 181, 352 వివిధ ఖాతా నెం.లలోని భూమి & ఫ్యాక్టరీ బిల్డింగ్ ప్లాట్ నెం.లు 149, 161, 293,295, 296, 301, 154/961, 155/962, 245/1883, 295/1811, 295/1812, 301/1840లో గలదు మరియు ఫ్యాక్టరీ బిల్డింగ్, ప్లాట్‌నెం.లు 149, 161, 293, 295, 296, 301, 154/961, 155/962, 245/1883, 295/1811, 295/1812, 301/1840.	105.46	5.27
Block 9	స్టాక్ / ఇన్వెంటరీ (ప్రధానంగా గ్రానైట్ స్లాబ్‌లను /క్వారీలోని బ్లాక్‌లు/స్టోన్స్ కలిగియున్నది ఎ) 1.44 హెక్టార్ల మేరకు కలర్ గ్రానైట్ కోసం క్వారీ లీజు, ఇది సర్వే నెం.553, కొత్తగట్టు గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం లోకలదు. బి) 1.80 హెక్టార్ల మేరకు కలర్ గ్రానైట్ కోసం క్వారీ లీజు, సర్వే నెం.552 మరియు 573 (18.269946 ఎన్ మరియు 79. 32707ఇ), కొత్తగట్టు గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ తెలంగాణ రాష్ట్రంలో కలదు. సి) 3.33 హెక్టార్ల మేరకు కలర్ గ్రానైట్ కోసం క్వారీ లీజు, ఇది సర్వే నెం.499పి మరియు 551, కొత్తగట్టు గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో కలదు.	372.83	18.64
Block10	స్టాక్/ఇన్వెంటరీ (ప్రధానంగా గ్రానైట్ స్లాబ్‌లు/క్వారీలోని బ్లాక్‌లు/స్టోన్స్ కలిగియున్నది. ఎ) 4.929 హెక్టార్ల మేరకు కలర్గ్రానైట్ కోసంక్వారీ లీజు, మైనింగ్ఆఫీసర్ నుండి బెర్హంపూర్, ఒడిశా రాష్ట్రం బబన్‌పూర్ (నెం.86) మరియు పితాంబ్‌పూర్ (నెం.230) గ్రామాలలో లీజుకు తీసుకోబడింది. సంతోష్‌పూర్ పోస్ట్, పత్రపూర్ తహశీల్, గంజాం జిల్లా, ఒడిశా రాష్ట్రం (పిన్: 7601 04) బి) బబన్‌పూర్ గ్రామం, పత్రాపూర్ తహసిల్, జిల్లాగంజాం, ఒడిషా ఖాతానెం.159/7 మరియు వివిధ ఖాతా నెం.లు (ఎక6.886 డిసెంబర్) ఒడిషా రాష్ట్రంలో కలదు.	62.18	3.11
Block11	బ్లాక్ స్టాక్/ఇన్వెంటరీ (ప్రధానంగా గ్రానైట్ స్లాబ్‌లు/బ్లాకులు/స్టోన్స్ కలిగి ఉంటుంది) హనకడపురా గ్రామంలో, కనకపుర తాలూకా, రామనగర జిల్లా, కర్ణాటక-562117	25.17	1.26

వేలం అమ్మకపు ప్రకటన కొరకు బిడ్డరుదారులు వెబ్‌సైట్స్: https://nbid.nesl.co.in/app/login ద్వారా వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు మరియు టెండర్ డాక్యుమెంట్స్ (ఇ-వేలంప్రక్రియ మెమోరాండం) సూచించవచ్చు మరియు www.ibbi.gov.inని కూడా సందర్శించవచ్చు. వారు ఇమెయిల్: araventhanse@nesl.co.in, ipsupport@nesl.co.in, sankar@nesl.co.in ద్వారా సంప్రదించవచ్చు లేదా freeworldliquidation@gmail.comలో దిగువ సంతకందారునికి వారికి వ్రాయవచ్చు, సంప్రదింపు నెంబర్లు: శ్రీ అరవేంతన్ ఎస్ఇ, +91 -9384676709 లేదా శ్రీ.సుధాంశు పాండే, మొబైల్ నెం.+91-9821916190.

ఈ-వేలం అమ్మకపు ప్రక్రియ మెమోరాండమ్‌లో నిర్దేశించిన వ్యవధిలోపు విజయవంతమైన బిడ్డర్ ద్వారా వర్తించే వడ్డీ, ఛార్జీలు లేదా పన్నులతోపాటు బిడ్ ధరను పూర్తిచేయాలి మరియు అలా చేయడంలో వైఫల్యం అతనితో సహాశిక్షాపరమైన చర్యలకు బాధ్యతవహిస్తుంది, అంతేకాకుండా డిపాజిట్‌చేసిన మొత్తాలను జప్తు చేయడం మరియు అమ్మకం రద్దుచేయడం మాత్రమే పరిమితం. ఐబిబిఐ (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 31ఏ (1)(హెచ్) అనగా వాటాదారుల సంప్రదింపుల కమిటీతో సంప్రదించి, లిక్విడేటర్ చెల్లింపు వ్యవధిని తొంభై రోజులకు మించిన సహేతుకమైన కాలానికి పొడిగించడాన్ని పరిగణించవచ్చు.

లిక్విడేటర్‌కు ఏదైనా లేదా అన్నిఆఫర్(లు) /బిడ్‌లను ఆమోదించు లేదా తిరస్కరించు లేదా ఇ-వేలాన్ని వాయిదాచేయు /మార్పుచేయు చేయు/ రద్దు చేయడానికి లేదా ఏ దశలోనైనా వేలం నుండి ఏదైనా ఆస్తి లేదా భాగాన్ని విత్‌డ్రా చేయడానికి సంపూర్ణ హక్కు ఉంది. **అమ్మకపు ప్రకటనలోనిఏదైనా రివిజన్ https://nbid.nesl.co.in/app/login వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడుతుంది**, బిడ్డర్‌లందరూ దయచేసి వెబ్‌సైట్‌ను క్రమం తప్పకుండా సందర్శించవలసిందిగా అభ్యర్థించబడింది.

సం/-
ఎంజి చంద్రశేఖరన్
ఫ్రీవరల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్ లో) యొక్క లిక్విడేటర్
IBBI Regn. No.: No: IBBI/IPA-003/00337/2021-2022/13620
ఏఎఫ్ఏ 30.06.2025 వరకు చెల్లుతుంది
చిరునామా: ఫ్లాట్ నెం.104, టియానా, హౌస్ ఆఫ్ హిరానందని, 5/63, పాత మహాబలిపురం రోడ్ (ఓఎంఆర్),ఎగత్తూర్ గ్రామం, నవలూర్ పోస్టాఫీసు,

ప్రదేశం: చెన్నై
తేది: 11.01.2025

అసెట్స్ అమ్మకం కొరకు ప్రకటన (7వ దఫ)
ఎం. హరనాధ బాబు, బ్యాంక్రప్ట్ విషయంలో
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వర్సెస్ ఎం. హరనాధ బాబు విషయంలో ఐబిసి, 2016 యొక్క సెక్షన్ 123 క్రింద సిపి (ఐబి) నం. 227/123/HDB/2023 లో గౌరవ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్-1 ద్వారా జారీచేయబడిన ఆదేశం)

ఇందుమూలంగా సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, శ్రీ ఎం. హరనాధ బాబు (బ్యాంక్రప్ట్) యొక్క ఆస్తులను, ఇ-వేలం ప్లాట్‌ఫారం **https://bankeauctions.com**. ద్వారా ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డెటర్స్) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 27 క్రింద షెడ్యూలు-2 యొక్క పార్ట్-ఎ యొక్క నియమాలలో విక్రయించ ప్రతిపాదిస్తున్నారు.
బిడ్డింగ్‌ను ఆన్‌లైన్ ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా **https://bankeauctions.com** .వద్ద చేపట్టబడుతుంది.

క్రసం.	అంశాలు	వివరాలు
1	ధరావత్తు తోపాటు బిడ్ పత్రాలు దాఖలుచేయుట కొరకు చివరి తేది	1) 10.02.2025న సా॥ 5.00గం.లు వరకు.
2	సైటు పరిశీలన / సైట్ దర్శించు తేది	07.02.2025 నుండి 08.02.2025 ఉ॥ 10.00గం.లు నుండి సా॥ 5.00గం.ల మధ్య.
3	ఇ-వేలం తేది	12.02.2025 ఉ॥ 11.00గం.ల నుండి మ॥ 1.00గం.ల వరకు ప్రతిసారి 5 నిముషముల అపరిమిత పొడిగింపుతో)
4	ది బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా& ఇమెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్పొ, 4వ అంతస్తు, హెచ్‌ఎస్ఆర్ ఇడెన్, క్రీమ్ స్టోన్ ప్రక్కన, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034. ఇ-మెయిల్: irppgchadalavada@gmail.com. మొబైల్ నం: 9848271555.

ఇ-వేలం క్రింది ఆస్తుల వివరాలు:

ఆస్తుల వివరణ	రిజర్వు ధర (రూ)	ధరావత్తు (రూ)	బిడ్ పెంపుదల విలువ (రూ)
ఒంగోల్, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర, వద్ద ఒంగోల్ మున్సిపల్ కార్పొరేషన్, ఎలెక్షన్ డివిజన్ నం: 46, అల్లూరి సీతారామ రాజు వీధి, సర్వే నం.164 & 164/1 వద్ద 216.80చ.గ.ల విస్తీర్ణంతో డోర్ నం: 5-356, అసెస్మెంట్ నం.: 2330 గల ప్రస్తుతమున్న ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ & మొదటి అంతస్తు నివాస భవనము.	55,05,000	5,00,000	1,00,000

గమనిక:
1. ఏవేని వ్యారంటీస్& ఇండెంనిటీస్‌లను ఆఫర్‌చేయకుండా అమ్మకం నిర్వహించబడుతుది.
2. అమ్మకం అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన మరియు "రికోర్స్ లేకుండా" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది.
3. మెసర్స్ చాడలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ విషయంలో, పై ఆస్తుల ఒరిజినల్ పత్రాలు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) వారి ఆధీనంలో ఉన్నవి.
4. బ్యాంక్రప్ట్ యొక్క ఆస్తులకు సంబంధించిన, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్‌ఫారం, డిక్లరేషన్ & అండర్‌టేకింగ్, ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం యొక్క సాధారణ నియమాలు& నిబంధనలు మరియు పూర్తి మరియు వివరణాత్మక సమాచారం అనునవి "ఇ-యాక్షన్ ప్రాసెస్ ఇన్ఫర్మేషన్ డాక్యుమెంట్"లో అందుబాటులో ఉంటాయి. అమ్మకపు ప్రకటనను "ఇ-యాక్షన్ ప్రాసెస్ ఇన్ఫర్మేషన్ డాక్యుమెంట్"తోపాటు చదువుకోగలరు, ఏవైతే https://www.bankeauctions.com.వద్ద (మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) వద్ద అందుబాటులో ఉంటాయి లేదా సంప్రదించండి: శ్రీ ధరణి కృష్ణ, మొబైల్ 9948182222, మెయిల్: telangana@c1india.comor లేదా irppgchadalavada@gmail.com.కు మెయిల్ చేయవచ్చును.
5. ఆసక్తిగల బిడ్డరుదారులు "ఇ-యాక్షన్ ప్రాసెస్ ఇన్ఫర్మేషన్ డాక్యుమెంట్" లో సిఫారసుచేసినట్లుతోసహా సంబంధిత నియమ& నిబంధనలను తప్పనిసరిగా చదివి మరియు అంగీకరించిన తరువాతనే పాల్గొనవలెను.
6. ఈ ఆహ్వానం అనునది ఆసక్తిగల బిడ్డరుదారులను ఆహ్వానించుటకు మాత్రమే కాని అమ్మకంకు సంబంధించిన బ్యాంక్రప్టసీ ట్రస్టీ లేదా బ్యాంక్రప్ట్ యొక్క పాత్రపై ఏవిధంగాను ఏవేని హామీకి కట్టుబడియుండదు. ఏ కారణంచూపకుండానే ఏ స్థాయిలోనైనా దేనినైనా లేదా అన్ని ఆఫ్లను ఆమోదించు లేదా తిరస్కరించు ఇ-వేలంను నిలిపివేయు/ వాయిదావేయు/రద్దుచేయు లేదా వేలం ప్రక్రియ నుండి అందులోని ఏదేని ఆస్తిని ఉపసంహరించుటకు ఖచ్చితమైన అధికారాలను బ్యాంక్రప్టసీ ట్రస్టీ కలిగియుంటుంది.
7. అమ్మకం అనునది ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు దాని క్రింద రూపొందించిన రెగ్యులేషన్స్ యొక్క నియమాలల ప్రాతిపదికన ఉంటుంది.
8. ఏవేని సందేహాల విషయంలో, దయచేసి క్రింది సంతకందారున్ని సంప్రదించగలరు.

మలిగి మధుసూధన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
Regd No: IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427
AFA No: AA1/11427/02/311225/107442, valid upto 31/12/2025

తేది: 11.01.2025
ప్రదేశం: హైదరాబాద్

సంపాదకీయం

పెరుగుతున్న అంతరాలు!

ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అసమానతలను నిర్ధారించడానికి ఉపయోగించిన గణాంక పద్ధతి 'గినీ కోయిఫిషెంట్' ప్రకారం అసమానతల సూచీ 1953-55 మధ్య 0.371గా ఉంటే 2022-23లో 0.410గా ఉంది. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ అని మొదలుబెట్టి, ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ దేశం కోవిడ్ సంక్షోభం అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి ఉరకలు వేస్తుందన్నారు. అందుకు ఇంగ్లీషు అక్షరం వి తరహా అభివృద్ధి అంటే గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ వంటి వామపక్ష ఆర్థికవేత్తలు బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ ఇంగ్లీషు అక్షరం వి నమూనా కాకుండా కె తరహాలో పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్దిమంది సంపన్నుల సంపద పెరుగుతోందనీ (కె లో పైభాగం) అత్యధికులుగా వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని (కె లో కింది భాగం) వివరించారు. తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది.

దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆ పత్రం తెలిపింది. వరల్డ్ ఇనీక్వాలిటీ డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదాయంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. 1953-55లో 41.5 శాతంగా ఉన్న వాటా 2022-23లో కేవలం 27.3 శాతానికి తగ్గిపోయింది. ఇక జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయంలో 25.5 (1961-65) నుండి 15.8 (2020-21) శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కాబట్టి జాతీయ అంతర్జాతీయ నివేదికలు వేటిని పరిశీలించినా అదానీ, అంబానీ, టాటా, బిర్లా వంటి శత కోటీశ్వరుల సంపద పెరగడం, పేదలు మరింత నిరుపేదలవుతున్న వాస్తవాన్ని నివేదిస్తున్నాయి.

ప్రపంచంలో పేదరికం తగ్గింపు కోసం అనేక దేశాల్లో ఆయా ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నాయి. అయితే ముఖ్యంగా సోషలిస్టు దేశాలు అదేవిధంగా స్కాండినేవియా దేశాలు ఆదాయ అంతరాల తగ్గింపు కోసం కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా సంపద పోగు పడుతున్న వారి నుండి అధిక పన్నులు వసూలు చేయడం, మధ్య, అల్పాదాయ వర్గాల వారికి ప్రభుత్వ తోడ్పాటు పెంచడం వంటి విధానాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్రను పెంచుతున్నాయి. ఇంకొన్ని దేశాల్లో ఆదాయంలో పన్ను చెల్లింపు వాటాను కొలబద్ధగా తీసుకొని, అధికాదాయ వర్గాలవారి నుండి ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అంతరాల తగ్గింపు లక్ష్యంగా వివిధ చర్యలు చేపడుతున్నారు. అందుకు భిన్నంగా నరేంద్ర మోడీ పాలనలో సంపన్నులపై విధించే కార్పొరేట్ పన్ను తగ్గించారు. వారు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. ప్రోత్సాహకాల పేరిట కేంద్ర బడ్జెట్‌లో ఏటా లక్షల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. మరోవైపున మధ్యతరగతి వారిపై విధించిన ఆదాయ పన్ను ఖజానాకు ఏడాదికేడాది ఎక్కువగా పోగుపడుతోంది. ఇక పేదలను ఎంతలా దిగజార్చుతున్నదీ అందరికీ తెలిసిన విషయమే! ప్రభుత్వ విధానాలే ఆదాయ అంతరాల పెరుగుదలకు కారణం కనుక వాటిని మార్చాల్సిందే. అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు కావాలి.

మహనీయుల మాట

మతం, అధికారం ఈ రెండూ జేబు దొంగలు. ఇవి కలిసికట్టుగా జనాన్ని దోచుకుతింటున్నాయి. ఈ పని చేసే సమయంలో ఈ రెండూ మంచి ఒద్దికగా పనిచేస్తాయి. అందుకే మిక్కిలి దుష్ట ప్రభుత్వాన్ని మతం సమర్థిస్తుంది. మూర్ఖమూ, నీచమూ, మూఢమూ అయిన మతాన్ని ప్రభుత్వమూ సమర్థిస్తుంది.

- ఫాదర్ జాన్ మెల్యే,
17వ శతాబ్దపు
కమ్యూనిస్టు ఫాదర్, పారిస్

రాష్ట్రాల యూనివర్సిటీలు కేంద్రం గుప్పిట్లోకి!

వ్యాఖ్య

బిజెపి సైద్ధాంతికంగా కూడా సమాఖ్య భావనకు వ్యతిరేకంగా కేంద్రీకరణ కోరుకుంటుంది. అందువల్లనే అది కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కమిషన్లు చేసిన సిఫార్సుల అమలు కోసం గవర్నర్ల అధికారాలు తగ్గించడం పట్ల ఆసక్తి చూపించదు. ఈ ముసాయిదాలో అత్యంత కర్కోటకమైన భాగం ఏమంటే ఈ నిబంధనలు అమలు చేయని రాష్ట్రాలు లేదా మరే ఇతర వ్యవస్థలపై శిక్షా చర్యలు నిర్దేశించడం. అలాంటి సంస్థలను యుజిసి పథకాల్లో పాలు పంచుకోకుండా బహిష్కరించాలని ఈ ముసాయిదా చెబుతున్నది. యుజిసి చట్టం కింద నిర్వహించే ఉన్నత విద్యా సంస్థల జాబితా నుంచి అలాంటి వాటిని తొలగించాలంటున్నది. క్లుప్తంగా చెప్పాలంటే తన ఆదేశాలకు లోబడి వుండాలని యూనివర్సిటీలను యుజిసి నిర్దేశిస్తున్న నిర్బంధ చర్యే ఇది. ప్రధానంగా వివిధ యూనివర్సిటీలకు నిధులు పంపిణీ చేసేందుకు మాత్రమే యుజిసి ఉద్దేశించింది తప్ప వాటిపై పెత్తనం చేసేందుకు కాదు.

నూతన సంవత్సరమైన 2025 విద్యా రంగంపైన మరో దాడితో ప్రారంభమైంది. మోడీ ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ద్వారా కొత్త నిబంధనల ముసాయిదా విడుదల చేసింది ('యూనివర్సిటీలు, కాలేజీలలో టీచర్లు, అకడమిక్ సిబ్బంది నియామకం ప్రమోషన్ ఉన్నత విద్యలో ప్రమాణాల పరిరక్షణకు కనీస అర్హతలు' పేరిట). దేశంలోని ఉన్నత విద్యా సంస్థలపై అదుపు పెంచుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మరో ప్రయత్నమిది.

యుజిసి చెప్పే ప్రకారం దేశంలో 56 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 481 రాష్ట్రాల యూనివర్సిటీలు వున్నాయి. ఈ నిబంధనల ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల యూనివర్సిటీలకు కూడా నియామకాలు చేసేందుకు, వాటి నిర్వహణ ఎలా వుండాలో చెప్పేందుకు హక్కులను కబళించేస్తున్నది. రాజ్యాంగంలో ఒక ముఖ్యమైన సమాఖ్య సూత్రంపై ఇది ప్రత్యక్షంగా దాడి చేయడమే.

కేంద్రం చెప్పిన వి.సి లు

దేశంలోని అన్ని యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ల నియామకం ఎలా జరగాలో ఈ ముసాయిదా నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. వి.సి ల పరిశీలన, ఎంపిక కమిటీల ఏర్పాటు నిబంధనలను మార్చడం కోసం ఇవి ఉద్దేశించబడ్డాయి. ప్రస్తుతం ఈ కమిటీలలో ముగ్గురు సభ్యులు-యుజిసి ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనగా ఛాన్సలర్ ప్రతిపాదించిన సభ్యులు, యూనివర్సిటీ సిండికేట్-సెనేట్/ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ప్రతినిధి వుంటున్నారు.

కొత్త ముసాయిదా చెబుతున్న మార్పులు కేంద్ర ప్రభుత్వానికి మొగ్గు చూపేవిగానూ రాష్ట్ర ప్రభుత్వానికి ఏ పాత్ర లేకుండా చేసేవిగానూ వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ హక్కును లాగేసుకుని ఛాన్సలర్‌కు అంటే కేంద్ర ప్రభుత్వ ప్రతినిధికి ఇస్తున్నాయి. ఇది నియామకాలను కేంద్రం చేతుల్లో పెట్టడమే గాక బిజెపి, ఆరెస్సెస్, విహెచ్‌పి లకు అనుకూలమైన వ్యక్తులను యూనివర్సిటీల విసి లుగా రుద్దేందుకు ఉద్దేశించాయి. కేరళలో గవర్నర్ పరిశీలన, ఎంపిక కమిటీ సిఫార్సులను తోసిరాజని ఆరెస్సెస్ అనుకూలమైన వ్యక్తిని వైస్ ఛాన్సలర్‌గా నియమించడం ఇప్పటికే మనం చూశాం.

బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన జాతీయ విద్యావిధానం (ఎన్ఇపి) భారతీయ విద్యావ్యవస్థ కేంద్రీకృతం, వ్యాపారాత్మకం చేయడానికి బాట వేసింది. విద్యా వ్యవస్థలో ప్రాథమిక భాగస్వాములైన అధ్యాపకులు, విద్యార్థులు సరైన రీతిలోనే దాన్ని వ్యతిరేకించారు. ఎన్ఇపి విధాన నిర్దేశాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఈ కొత్త నిబంధనల ముసాయిదా ముందుకు వచ్చింది.

ఉన్నత విద్యపై ఉచ్చు

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అది యూనివర్సిటీలు ఉన్నత విద్యా సంస్థలపై ఉమ్మడి ఎజెండా అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నది. రాష్ట్రాల చేతుల్లోని ముఖ్యమైన స్థానాలన్నిటినీ వశపర్చుకోవడంలో భాగంగా సరైన అర్హతలు లేకున్నా హిందూత్వ భావజాలంగల వ్యక్తులను నియమించడం ప్రారంభించింది. తాను అధికారంలో లేని రాష్ట్రాలలో ఇందుకోసం గవర్నర్లను ఉపయోగిస్తున్నది. తమిళనాడు, పంజాబ్, పశ్చిమ బెంగాల్ లతో పాటు కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం కూడా ఈ విధంగా గవర్నర్లు తమ పరిధిలోని యూనివర్సిటీల నిర్వహణలో నియంత్రణలో జోక్యం చేసుకోవడాన్ని ప్రతిఘటించింది. రాజ్యాంగం విద్యను ఉమ్మడి జాబితాలో పెట్టగా ఈ ముసాయిదా నిబంధనలు రాష్ట్రాల హక్కులను కాలరాసేవిగా వున్నాయి. గవర్నర్లు సాగిస్తున్న ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు చట్టబద్ధమైన విలువ కల్పించేందుకే ఈ ముసాయిదా నిబంధనలు వచ్చాయి.

పాక్షిక ప్రయోజనాల సాధన కోసం గవర్నర్ల స్థానాన్ని పచ్చిగా ఉపయోగించుకోవడం జరుగుతున్నది. ప్రతిపక్షాలు పాలన చేస్తున్న చోట్ల ఆ ప్రభుత్వాల పాలన సజావుగా సాగకుండా వీరు ప్రతిబంధకాలవుతున్నారు. ఎందుకంటే వారు చాలావరకూ కేంద్రంలోని పాలక పార్టీ ఏజంట్లే. ఇలాంటి పరిస్థితుల్లో గవర్నర్లకు యూనివర్సిటీ ఛాన్సలర్ల వంటి రాజ్యాంగ పదవులు అప్పగించినపుడు వారు ఆ పాలక పార్టీ ఎజెండాను అమలు చేయడానికే ఉపయోగిస్తారు.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

గత కమిషన్ల సిఫార్సులేంటి?

కేంద్ర రాష్ట్ర సంబంధాల సమీక్ష కోసం నియమించబడిన రెండు కమిషన్లు ఛాన్సలర్లుగా గవర్నర్ల పాత్రపై వ్యాఖ్యానించడం గమనించదగింది. గవర్నర్ ముఖ్యమంత్రి లేదా సంబంధిత మంత్రులతో సంప్రదింపులు జరపాలని చెప్పడం స్పష్టంగానే ప్రయోజనకరమని 1988లో నివేదిక సమర్పించిన సర్కారియా కమిషన్ పేర్కొంది. ప్రత్యేకించి ఛాన్సలర్లుగా వారి పాత్రను ప్రస్తావిస్తూ 'అలాంటి ముఖ్యమైన విషయాలలో గవర్నర్ ఆ మంత్రిని సంప్రదించాలని సూచించడం మంచిదని' చెప్పింది. ఈ రెండు సిఫార్సులను కూడా అనుసరించింది లేదు.

ఇలాంటిదే మరొకటైన పూంఛీ కమిషన్ సర్కారియా కమిషన్ నివేదిక తర్వాత ఇరవై ఏళ్లకు తన నివేదికనిచ్చింది. అది తన సిఫార్సులలో సర్కారియా కన్నా మరో అడుగు ముందుకు వేసి ఇలా పేర్కొంది. "గవర్నర్లను యూనివర్సిటీ ఛాన్సలర్లగా చేసి తద్వారా వారికి అధికారాలు కట్టబెట్టడం గతంలో కొంత ప్రాధాన్యత కలిగివుండింది గానీ మారిన కాలమాన పరిస్థితులను బట్టి అవి ఇప్పుడు వర్తించేవిగా లేవు. యూనివర్సిటీ విద్య నియంత్రణపై మంత్రి వర్గానికి సహజంగానే ఆసక్తి వుంటుంది. కనుక విధులు అధికారాలలో ఘర్షణకు దారితీసే ఈ విధానాన్ని కొనసాగించవలసిన అవసరమేమీ లేదు. ఏ చట్టం కిందనైనా గవర్నర్‌కు యథాలాపంగా విధులు అప్పగించకూడదని కమిషన్ భావిస్తున్నది. తన పాత్ర రాజ్యాంగ నిబంధనలకే పరిమితం కావాలి" అని పేర్కొంది.

సహజంగానే ఇలాంటి సిఫార్సులు బిజెపి ప్రభుత్వానికి మింగుడుపడేవి కావు. బిజెపి సైద్ధాంతికంగా కూడా సమాఖ్య భావనకు వ్యతిరేకంగా కేంద్రీకరణ కోరుకుంటుంది. అందువల్లనే అది కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కమిషన్లు చేసిన సిఫార్సుల అమలు కోసం గవర్నర్ల అధికారాలు తగ్గించడం పట్ల ఆసక్తి చూపించదు. ఈ ముసాయిదాలో అత్యంత కర్కోటకమైన భాగం ఏమంటే ఈ నిబంధనలు అమలు చేయని రాష్ట్రాలు లేదా మరే ఇతర వ్యవస్థలపై శిక్షా చర్యలు నిర్దేశించడం. అలాంటి సంస్థలను యుజిసి పథకాల్లో పాలు పంచుకోకుండా బహిష్కరించాలని ఈ ముసాయిదా చెబుతున్నది. యుజిసి చట్టం కింద నిర్వహించే ఉన్నత విద్యా సంస్థల జాబితా నుంచి అలాంటి వాటిని తొలగించాలంటున్నది. క్లుప్తంగా చెప్పాలంటే తన ఆదేశాలకు లోబడి వుండాలని యూనివర్సిటీలను యుజిసి నిర్దేశిస్తున్న నిర్బంధ చర్యే ఇది. ప్రధానంగా వివిధ యూనివర్సిటీలకు నిధులు పంపిణీ చేసేందుకు మాత్రమే యుజిసి ఉద్దేశించింది తప్ప వాటిపై పెత్తనం చేసేందుకు కాదు.

ప్రైవేటు ఇష్టారాజ్యం

ఆ ముసాయిదాలో ఇంకా ముఖ్యమైన సిఫార్సులున్నాయి. అవి కూడా ఉన్నత విద్య ఆరోగ్యానికి హాని కలిగించేవే. ఈ నిబంధనల ద్వారా యుజిసి నాన్ అకడమిక్ వ్యక్తులను కూడా వైస్ ఛాన్సలర్లుగా నియమించడాన్ని చట్టబద్ధం చేసుకోవాలనుకుంటున్నది. గతంలో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు వి.సి లుగా నియమితులైన సందర్భాలు మనకు తెలుసు. ఇప్పుడీ నిబంధనలు పరిశ్రమలకు సంబంధించిన వారిని కూడా వి.సి లుగా నియమించేందుకు అనుమతినిస్తున్నాయి. ఇది యూనివర్సిటీల అకడమిక్ స్వభావాన్ని దెబ్బతీసి వాటిని పరిశ్రమలకు, ప్రత్యేకించి ప్రైవేటు రంగానికి తోకలుగా మార్చేందుకు జరు పుతున్న దాడి ఇది. అంతేగాక దేశంలో స్థాపించబడిన ప్రైవేటు యూనివర్సిటీలకు అకడమిక్ వ్యక్తులనే వి.సి లుగా నియమించాలనే చింత లేకుండా స్వేచ్ఛ కల్పించే చర్య. ఇది ప్రైవేటు యూనివర్సిటీల విద్యా ప్రమాణాలను నాణ్యతపై మరింత రాజీకి దారితీస్తుంది.

వివిధ యూనివర్సిటీలలో అధ్యాపక సిబ్బంది కూడా ఇప్పటికే ఈ నిబంధనలపై వ్యతిరేకత ప్రకటించారు. ఎందుకంటే వాటి వల్ల నియామకాల్లో నాణ్యత దెబ్బతినిపోతుంది. విద్యా సంబంధమైన ప్రమాణాలు సడలిపోవడం, యూనివర్సిటీల నాణ్యత దెబ్బ తినడమేగాక పని భారం పెంపు, తాత్కాలిక నియామకాల ప్రభావం పట్ల కూడా వారు విమర్శ చేశారు.

ప్రజల సూచనల కోసం యుజిసి విడుదల చేసిన ఈ నిబంధనల ముసాయిదా 30 రోజుల పాటు అందుబాటులో వుంటుంది. మన విద్యా వ్యవస్థ పట్ల, దేశ భవిష్యత్తు పట్ల ఆసక్తిగల వారందరూ ఈ నిబంధనలకు తమ వ్యతిరేకతను నమోదు చేయాలి. ఈ నిబంధనల ఉపసంహారం కోసం విద్యార్థులు, అధ్యాపక వర్గాలు అన్ని ప్రజాస్వామిక శక్తులతో కలిసి సమైక్యంగా పనిచేయాలి.

(జనవరి 8 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

స్వామి వివేకానంద బోధనలలో భారతీయ సంస్కృతి

నివాళి

చికాగోలో 1893 సెప్టెంబర్‌లో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో భారతీయ సంస్కృతిని చాటి మన్ననలు పొందిన హిందూ సన్యాసి స్వామి వివేకానంద. తన బోధనలతో భిన్న మతాల మధ్య సమానత్వం, సామరస్యం కోసం పాటుపడిన వివేకానంద 1863 జనవరి 12న నాటి బెంగాల్ ప్రెసిడెన్సీ లోని కలకత్తాలో జన్మించారు. తల్లిదండ్రులు పెట్టిన పేరు నరేంద్రనాథ్ దత్తా. మూఢనమ్మకాలపై పోరాడిన, విగ్రహారాధనను వ్యతిరేకించిన నరేన్... రామకృష్ణ పరమహంసకు శిష్యుడయ్యారు. గురువు బాటలో 'జీవుడే దేవుడు, మానవ సేవే మాధవ సేవ' వంటి నినాదాలను హిందూ మతంలో ప్రచారం చేశారు. పరమహంస మరణానంతరం నరేన్ 23 ఏళ్ళకే సన్యాసం స్వీకరించి స్వామి వివేకానందగా మారారు. 1888 నుండి 93 మధ్య దేశం లోని అనేక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో పలు మతాలు, కులాలు, భాషలకు చెందిన వారిని కలిసి తమ భావాలను ప్రచారం చేశారు. బ్రిటిష్ దాస్యంలో అష్టకష్టాలు పడుతున్న ప్రజానీకాన్ని చూసి చలించి పోయారు. స్వాతంత్ర్యం కోసం దేశభక్తియుత పోరాటం చేయాలని భావించారు.

భారతదేశం వివిధ మతాల, వివిధ తత్వాల సమ్మేళనమని, పాశ్చాత్యులు విజ్ఞాన శాస్త్రంలో మంచి పురోగతిని సాధించారని, ఈ రెండు కలిస్తే మానవజాతికి మరింత మేలు జరుగుతుందని ఆయన భావించారు. అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన ప్రపంచ సర్వమత మహాసభలు దీనికి వేదిక కావాలని భావించి వాటికి హాజరయ్యారు. 7 వేల మంది హాజరైన ఆ సభలో 31 మంది వక్తలుగా పాల్గొన్నారు. ఆ సర్వమత మహాసభలలో అందరి కన్నా చివర మాట్లాడిన వివేకానంద 'ప్రియమైన అమెరికా సోదరీ సోదరులారా' అంటూ ప్రారంభించినప్పుడు సభ కరతాళ ధ్వనులతో మారుమోగిపోయింది. భారత దేశంలో పలు మతాలు సామరస్యంగా ఉండడం, ఈ భావనలు మానవాళికి ఎలా మేలు చేస్తాయో చెప్పటం ద్వారా సభికులను, ఆ దేశ ప్రజానీకాన్ని ఆకట్టుకున్నారు.

సర్వ మత సమ్మేళనం నుండి స్వదేశానికి వచ్చిన తర్వాత దేశ ప్రజలను చైతన్యపరచడానికి కృషి చేశారు. శాంతియుత జీవనానికి మన దేశం నిదర్శనమని, పరుల మీదకు దండయాత్రలు, దాడులు ఎరుగనిది భారత జాతి చరిత్ర అని చెప్పారు. జాతులను దోచుకుని, విధ్వంసం కావించి, భూమి అదిరి పడేలా అన్య దేశాలపై దాడులు చేసే యోధులను మన హిందూ మతం తయారు చెయ్యదని బోధించారు. మసీదులను, చర్చిలను నిర్మించి ఇచ్చి మత సహనానికి ప్రతీకగా నిలవటం మన దేశ ఔన్నత్యమని చెప్పేవారు. ప్రపంచమంతా మత సామరస్య ప్రతిష్టకు పునాదులు వేయడానికి ఆరాటపడుతోందని, నాగరికతకు అది ఒక మహా ప్రసాదం అని ఆయన తెలిపారు. ఈ భావన లేని నాడు ఏ నాగరికతా నిలవదన్నారు. అత్యున్నతమైన ఆధ్యాత్మిక ధర్మాల వలన నిరుపేదలకు ఏమీ ప్రయోజనం లేదని చెప్పేవారు. సాటి భారతీయుల ఆకలి మంటలు చల్లారేంతవరకు మోక్షం ఎక్కడిదని ప్రశ్నించారు. 'ప్రపంచ హితం, వ్యక్తి మోక్షం' నినాదంతో రామకృష్ణ మఠం స్థాపించారు. ప్రతి జాతి నుండి శ్రేష్టమైన విషయాలు స్వీకరించాలని ఉద్బోధించారు. తన బోధనలతో దేశ ప్రజానీకాన్ని ప్రభావితం చేసిన స్వామి వివేకానంద 1902 జులై 4న నిర్యాణమొందారు. 1984 నుండి భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని 'జాతీయ యువజన దినోత్సవం'గా పాటిస్తున్నది.

మూఢాచారాలు, మూఢ నమ్మకాలు భారతదేశ పురోగతిని నిరోధిస్తాయని ఆయన చెప్పిన బోధనలను విస్మరించి... మత ఉద్రిక్తతలను పెంచి, ఆధ్యాత్మిక భావనలను సైతం రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్న బిజెపి, దాని మాతృ సంస్థ ఆర్‌ఎస్‌ఎస్, వాటి అనుబంధ సంస్థల ఆగడాలను అడ్డుకోవటం... దేశ హితం కోరి స్వామి వివేకానంద చేసిన బోధనలు ప్రచారం చేయటం, దేశభక్తుల ముందున్న నేటి కర్తవ్యం.

- ఎం.వి.సుధాకర్
(జనవరి 12న స్వామి వివేకానంద 162వ జయంతి)

సెల్‌ఫోన్‌లో బందీ అవుతున్న బాల్యం

సమస్య

అన్విత్

అమ్మమ్మ, నానమ్మ కథలు వినేవారిని వెతుక్కోవలసి వస్తున్నది. ముక్కుపచ్చలారని పిల్లలు సెల్ ఇవ్వకపోతే తిండి తినే పరిస్థితి లేని దౌర్భాగ్యం అలుముకుంది. సెల్ చేతిలో వుంటే ఏం తింటున్నారో, ఎంత తింటున్నారో కూడా తెలుసుకోలేని నిస్సహాయ స్థితిలో బాల్యం బందీ అయిపోయింది. అభం, శుభం తెలియని వయసులో ప్రేమలు, వ్యసనాలు పెరిగిపోవడానికి సెల్‌లు కారణమం అవుతున్నాయి. చిన్న వయసులో కంటి చూపు, వెన్నెముక, మెడ నొప్పులు పెరిగిపోతున్నాయి. భావితరాలకు వస్తున్న సెల్ ప్రమాదాన్ని ప్రపంచంలో చాలా దేశాలు గుర్తించాయి. నివారణా చర్యలు తీసుకుంటున్నాయి.



అనంతపురంలో నాలుగు సంవత్సరాల పిల్లవాడు సరిగా మాట్లాడలేకపోవడం, వింతగా ప్రవర్తిస్తుండడంతో తల్లిదండ్రులు ఆ పిల్లాడిని డాక్టరు దగ్గరకు తీసుకెళ్లారు. మీ వాడు ఎన్ని గంటలు సెల్ ఫోన్ చూస్తాడని డాక్టర్ అడగడంతో వారు బిక్కమొహం వేశారు. ఆ చిన్నారి సగటున రోజుకు కనీసం మూడున్నర గంటలు సెల్ చూస్తున్నాడని డాక్టర్ నిర్ధారించుకున్నాడు. ఎందుకు చూస్తున్నాడు? ఆ తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగులు. తమ పనికి అడ్డు రాకుండా, గోల చేయకుండా వుండాలంటే సెల్ ఇవ్వడంతో ప్రారంభించి, చివరకు సెల్ లేకుంటే వుండలేని స్థితికి చేర్చారు. దీనివల్ల మాటలు, పరిసరాల పరిశీలన, తిండి, విశ్రాంతి అన్నింటికీ దూరమయ్యాడు. ఇది ఆ ఒక్క పిల్లాడి సమస్య కాదు. దేశంలో కోట్లమంది పిల్లల సమస్య. తల్లిదండ్రులను తీవ్రంగా ఆందోళన పరుస్తున్న ఆధునిక సమస్య.

బాల్యాన్ని చిదిమేస్తున్న 'సెల్'

చిన్నపిల్లల్లో సెల్‌ఫోన్ వాడకంపై 'లోకల్ సర్కిల్' అనే సంస్థ గత సంవత్సరం దేశవ్యాప్తంగా 296 జిల్లాల్లోని పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న 46 వేల మంది తల్లిదండ్రులను సర్వే చేసింది. తమ పిల్లలు ఫోన్‌లో గేమ్స్ ఆడటం, ఓటిటి సినిమాలు చూడటం లాంటి వాటితో ఎక్కువ సమయం గడుపుతున్నారని తెలిపింది. దేశంలో 47 శాతం తల్లిదండ్రులు తమ బిడ్డలకు స్మార్ట్‌ఫోన్ వ్యసనం ఉందని, పాఠశాలకు వస్తున్న పిల్లల్లో 67 శాతం మంది పిల్లలు పరధ్యానంగా వుంటున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. ఆరు నెలల నుండి నాలుగు సంవత్సరాల లోపు వయసు చిన్నారుల్లో 73.34 శాతం మంది సెల్‌ఫోన్ చూస్తున్నారు. ఇందులో 19 శాతం మంది పిల్లలు మూడున్నర గంటల కంటే ఎక్కువ సమయం సెల్‌ఫోన్‌తో గడుపుతున్నారట! సెల్ ఫోన్ వాడకం వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న తల్లిదండ్రుల్లో 89 శాతం మంది తమ పిల్లలకు సెల్ అలవాటు చేసింది తామేనని బాధపడుతున్నారు. అమెరికాలోని 'శాండియాగో స్టేట్ యూనివర్శిటీ' సైకాలజీ ప్రొఫెసర్ జీన్‌త్వెంగె 8 నుండి 13 సంవత్సరాల లోపు పిల్లల్లో సెల్‌ఫోన్ వాడకంపై చేసిన అధ్యయన నివేదిక విస్తుపోయే నిజాలను బయటపెట్టింది. మొబైల్ వాడుతున్న యుక్తవయసు పిల్లలు ఒంటరితనంతో బాధపడుతున్నారని, తమను తాము గాయపరచుకోవడం, దూకుడుగా, అసహనంగా, వికృతంగా ప్రవర్తించడం, ఆత్మహత్యలు చేసుకోవడం 2020-23 మధ్య పెద్ద సంఖ్యలో పెరిగిందని ప్రకటించింది. 'అలీగఢ్ ముస్లిం యూనివర్శిటీ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రిసెర్చ్' అధ్యయనం ప్రకారం మన దేశంలోని కాలేజీ విద్యార్థుల్లో రోజుకు 2,617 సార్లు తమ సెల్‌ఫోన్లను క్లిక్ చేస్తున్నారని తెలిపింది. ఒకసారి సెల్‌ఫోన్, ఇంటర్నెట్ వాడడం మొదలెట్టిన వారిలో 85 శాతం మంది వాటి వాడకాన్ని మానేయడం కష్టమని తెలిపారు. 33 శాతం మంది యువత భౌతికంగా స్నేహితులను కలవడం కంటే సెల్ ద్వారా మాట్లాడు కుంటున్నారు. సెల్ వాడుతున్న వారిలో 67 శాతం మంది ఆలస్యంగా నిద్ర పోవడం లేదా నిద్ర లేమితో బాధపడుతున్నారు. దేశంలో 19 సంవత్సరాల లోపు వారిలో అశ్లీల వీడియోలు చూసే వారి సంఖ్య వేగంగా పెరిగిపోతున్నది. దీనివల్ల బాలనేరాలు పెరుగుతున్నాయి.

దివాళాలో బిఎస్ఎన్ఎల్-లాభాల్లో ప్రైవేట్ కంపెనీలు

దేశంలో దశాబ్దన్నర కాలంలో పెద్ద సంఖ్యలో విజృంభించిన అతి పెద్ద వ్యాపారం మొబైల్ సర్వీసే. 2015లో భారతదేశ జిడిపిలో టెలికాం రంగం వాటా 6.5 శాతం వుండగా, 2023 నాటికి 14.5 లక్షల కోట్ల వ్యాపారంగా మారింది. ఇందులో ప్రభుత్వ బి.ఎస్.ఎన్.ఎల్ నష్టాల్లో కూరుకుపోతుంటే ప్రైవేట్ కంపెనీలు కోట్లకు పడగలెత్తాయి. రిలయన్స్ జియో కంపెనీ 2018-19లో రూ.48,660 కోట్ల వ్యాపారం చేస్తే 2019-20లో రూ.68,462 కోట్లకు, ఇదే కాలంలో ఎయిర్‌టెల్ రూ.80,780 కోట్ల నుండి రూ.87,539 కోట్లకు, 'వి' కంపెనీ 37,823 కోట్ల నుండి 45,996 కోట్లకు వ్యాపారాన్ని విస్తరించుకున్నాయి. రిలయన్స్ జియో 40 శాతం, 'వి' 21 శాతంగా పెరిగితే, అనేక కష్టాలను, ఆటంకాలను ఎదుర్కొని టెలి కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసిన బి.ఎస్.ఎన్.ఎల్ మాత్రం రూ.19,308 కోట్ల నుండి రూ.18,906 కోట్లకు దిగజారింది. నష్టాలు వస్తున్నాయనే సాకుతో 2019లో బి.ఎస్.ఎన్.ఎల్, మహానగర్ టెలికాం నిగమ్ లిమిటెడ్‌కు చెందిన 93 వేల మంది ఉద్యోగులను 'స్వచ్ఛంద' పదవీ విరమణ పేరుతో ఇంటికి పంపారు. ఇది చాలదని ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 19 వేల మంది ఉద్యోగులను బలవంతాన బయటకు పంపాలని కేంద్రం నిర్ణయించింది. అంపశయ్యపై వున్న భీష్ముని లాగా బి.ఎస్.ఎన్.ఎల్ పరిస్థితి వుంటే అమృతం తాగిన సురుల వలే ప్రైవేట్ కంపెనీలు వెలుగుతున్నాయి.

సెల్‌ఫోన్లను నియంత్రిస్తున్న దేశాలు

సెల్‌ఫోన్ వినియోగం చిన్నారుల జీవితాలను నాశనం చేస్తోంది. పొరపాటున పెద్దలు 'చందమామ రావే' అంటే సెల్ ఇవ్వవే అని పిల్లలు అంటున్నారు. అమ్మమ్మ, నానమ్మ కథలు వినేవారిని వెతుక్కోవలసి వస్తున్నది. ముక్కుపచ్చలారని పిల్లలు సెల్ ఇవ్వకపోతే తిండి తినే పరిస్థితి లేని దౌర్భాగ్యం అలుముకుంది. సెల్ చేతిలో వుంటే ఏం తింటున్నారో, ఎంత తింటున్నారో కూడా తెలుసుకోలేని నిస్సహాయ స్థితిలో బాల్యం బందీ అయిపోయింది. అభం, శుభం తెలియని వయసులో ప్రేమలు, వ్యసనాలు పెరిగిపోవడానికి సెల్‌లు కారణమం అవుతున్నాయి. చిన్న వయసులో కంటి చూపు, వెన్నెముక, మెడనొప్పులు పెరిగిపోతున్నాయి. భావితరాలకు వస్తున్న సెల్ ప్రమాదాన్ని ప్రపంచంలో చాలా దేశాలు గుర్తించాయి. నివారణా చర్యలు తీసుకుంటున్నాయి. మన దేశంలోకి సెల్ ఫోన్ రావడానికి కారణమైన అస్ట్రేలియా 2020 నుండి అన్ని పాఠశాలల్లో సెల్ ఫోన్‌ను నిషేధించింది. 18 సంవత్సరాల లోపు వున్న పిల్లలు సెల్ వాడాలంటే తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరని ఇటీవల ఆ దేశ పార్లమెంట్ చట్టం చేసింది. జులై 2024 నుండి ప్రాథమిక, సెకండరీ విద్యార్థులు సెల్ వాడడాన్ని బెల్జియం నిషేధించింది. కెనడా 2024 నుండి పాఠశాలలతో పాటు, జూనియర్ కాలేజీలలో సెల్‌ఫోన్ల అనుమతి రద్దు చేసింది. చైనా 2021 నుండి పిల్లలు సెల్ వాడాలంటే తల్లిదండ్రులు సమ్మతి పత్రాన్ని ప్రభుత్వానికి సమర్పించాల్సిందేనని చట్టం చేసింది. ఫిన్లాండ్, ఫ్రాన్స్, గ్రీస్, బ్రిటన్, అమెరికా, ఇటలీ, డెన్మార్క్ ఇలా 19 దేశాలు చిన్న పిల్లలు సెల్‌ఫోన్ వాడకాన్ని నిషేధించాయి.

కానీ స్వయం ప్రకటిత మన విశ్వగురువుకు మాత్రం సెల్ ప్రమాదం నుండి పిల్లల జీవితాలను కాపాడడానికి తీరిక లేదు. పైగా ఆ సెల్ నెట్‌వర్కులనే మతోన్మాద భావజాల వ్యాప్తికి, మూఢనమ్మకాల విస్తృతికి, ప్రత్యర్థుల వ్యక్తిత్వాన్ని దెబ్బ తీయడానికి వినియోగిస్తున్నారు. పిల్లల ఆరోగ్యం, విజ్ఞాన వికాసం, బంగారు భవిష్యత్తును కాపాడుకునేందుకు అనేకమంది తెలుగు నేలపై బాలోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ 'మీదే మీదే సమస్తం' అంటూ భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తుస్తున్నారు. సెల్‌ఫోన్ల నుండి పిల్లలను విముక్తి కల్గించాల్సిందిగా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూనే, ఇలాంటి బాలోత్సవాలను ప్రోత్సహించడం మనందరి కర్తవ్యం. ★

పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్

పూణే: పరువు నష్టం కేసులో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీకి పూణే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. 2023 మార్చిలో లండన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో వి.డి సావర్కర్‌ను ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్ పరువు నష్టం దావా దాఖలు చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం ఈ కేసు విచారణకు రాహుల్ గాంధీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. రూ.25వేల పూచీకత్తు బాండ్‌పై పూణేలోని ఎంపి/ఎమ్మెల్యే న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీకి పూచీకత్తుగా కాంగ్రెస్ సీనియర్ నేత మోహన్ కోర్టు ముందు హాజరయ్యారు. అలాగే, ఈ కేసులో రాహుల్ హాజరు విషయంలో న్యాయస్థానం శాశ్వత మినహాయింపు కల్పించిందని ఆయన తరపు న్యాయవాది మిలింద్ పవార్ వెల్లడించారు. ఈ అంశంపై తదుపరి విచారణ ఫిబ్రవరి 18కి వాయిదా వేసినట్లు తెలిపారు.

ట్రంప్ దోషే..కానీ శిక్ష లేదు !

- న్యూయార్క్ కోర్టు జడ్జి కీలక తీర్పు

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షునిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు హష్‌మనీ కేసులో 'షరతులు లేని డిశ్చార్జ్' శిక్ష విధించారు. ఈ మేరకు న్యూయార్క్ కోర్టు జడ్జి జువాన్ ఎం మెర్చన్ శుక్రవారం కీలక తీర్పు వెలువరించారు. ట్రంప్‌కు అన్ కండిషనల్ డిశ్చార్జ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. అంటే అతను నేరస్థుడే అని నిర్ధారణ అయినా కూడా జైలు కానీ, జరిమానా కానీ ఎదుర్కోనవసరం లేదు. దీంతో దోషిగా నిర్ధారణ అయిన తొలి అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ అపఖ్యాతి మూటగట్టుకున్నారు. ఈ నెల 20న ట్రంప్ అమెరికా నూతన అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టనున్న సంగతి తెలిసిందే. కాగా తన న్యాయవాదితో కలిసి ట్రంప్ వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. తాను నిర్దోషినని, ఏ తప్పు చేయలేదని న్యాయమూర్తి ముందు ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవల ఎన్నికల్లో తనకు లక్షలాది ఓటుల వచ్చాయని, పాపులర్ ఓటులో తానే విజయం సాధించానని చెప్పారు. ఏడు స్వింగ్ రాష్ట్రాల్లోనూ విజయం సాధించానన్నారు. ఈ కేసులో రాజకీయ కోణం ఉందని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఇలా చేశారని చెప్పుకొచ్చారు. అంతకు ముందు న్యూయార్క్ న్యాయమూర్తి జారీ చేసిన ఆదేశాలను అడ్డుకోవాలంటూ ట్రంప్ సుప్రీంకోర్టును ఆశ్రయించినా..ఆయనకు అక్కడ ఎదురు దెబ్బ తగిలింది. హష్ మనీ కేసులో ట్రంప్ ఇప్పటికే దోషిగా తేలగా..గత నవంబరులోనే న్యూయార్క్ కోర్టు శిక్ష ఖరారు చేయాల్సివుంది. అదే సమయంలో అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయ్యారు. దీంతో తాను క్రిమినల్ విచారణ ఎదుర్కోకుండా రక్షణ ఉంటుందంటూ సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ట్రంప్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు శిక్షను నిరవధికంగా వాయిదా వేసింది. చివరకు ఆయనకు ఇందులో రక్షణ కల్పించే అవకాశాలు లేవంటూ తేల్చిన న్యూయార్క్ కోర్టు జనవరి 10న శిక్ష విధిస్తానంటూ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజా తీర్పు వెలువరించింది.

టిటిడి ఇఒ, పాలక మండలి క్షమాపణ చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి గ్రామానికీ వెళ్లి స్వయంగా ప్రతి ఒక్కరినీ కలుస్తానని తెలిపారు. తనకు పిఠాపురం నుంచి చాలా ఫిర్యాదులు వచ్చాయని, పోలీసులు ఉదాసీనంగా ఉన్నారన్నారు. రథాలపేట, ఇందిరానగర్, అగ్రహా రాల్లో గంజాయి వాడకం పెరిగిందనే ఫిర్యాదుల నేపథ్యంలో పోలీసులు దృష్టి పెట్టాలని ఎస్‌పికి సూచించారు. ఈవ్‌టీజింగ్‌ను సహించేదన్నారు.

6 నెలల్లోనే 12,500 మినీ గోకులం షెడ్ల నిర్మాణం

ఆరు నెలల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా 12,500 మినీ గోకులం షెడ్లను నిర్మించామని పవన్ కల్యాణ్ తెలిపారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం కుమారపురంలో రూ.1.85 లక్షల ఉపాధి నిధులతో నిర్మించిన మినీ గోకులాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. గోకులం షెడ్లలో ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులను పశుసంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాడి రైతులకు అందిస్తున్న సదుపాయాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పిఠాపురం నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు పూర్తి చేసిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన పోస్టర్‌ను పరిశీలించారు. అనంతరం పల్లెపండుగ వారోత్సవాల్లో పాల్గొన్నారు.

సచివాలయాల సిబ్బంది కుదింపు ?

(మొదటి పేజీ తరువాయి)

ఆస్పిరేషనల్ సెక్రటరీగా ఒకరిని నియమించాలని సూచించారు. వీరి ద్వారా ఎఐ, డ్రోన్ టెక్నాలజీని గ్రామాల్లోకి తీసుకుపోవాలని చెప్పారు. సచివాలయాల సిబ్బందికి గూగుల్, మైక్రోసాఫ్ట్ సంస్థలతో సాంకేతిక శిక్షణ అందించాలని, అన్ని గ్రామ వార్డు సచివాలయాలకు బ్యాండ్ విడ్త్‌తో వైఫైని అందించాలని అన్నారు. జిల్లా మండలం/ యుఎల్‌బి, సెక్రటేరియట్లలో జిఎస్‌డబ్ల్యుఎస్‌కు ప్రత్యేకమైన అడ్మినిస్ట్రేటివ్ సెటప్-3 టైర్ విధానాన్ని అమలు చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇంటి నుంచి పనిచేసే వారు (వర్క్ ఫ్రమ్ హోమ్) సర్వే చేపట్టాలని సిఎం అధికారులకు సూచించారు. ఫిబ్రవరి 15 నాటికి పిల్లలందరికీ ఆధార్ జారీ చేయాలని, ఈనెల 20 నాటికి అన్ని గృహాల జియో ట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సిఎం పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి, వాణిజ్యం, మార్కెటింగ్, ఉపాధి ఉత్పత్తులకు విలువ జోడింపు లాంటి వాటికి సచివాలయాలు కేంద్రాలుగా ఉంటాయని సిఎం చెప్పారు. గ్రామ వార్డు సచివాలయాలు ఇప్పటి వరకు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ అడ్మిన్‌గా వ్యవహరిస్తుండగా, రానున్న రోజుల్లో పంచాయతీ కార్యదర్శి/ వార్డు అడ్మిన్‌స్ట్రేటివ్ సెక్రటరీ సెక్రటరియేట్‌కు యూనిట్ అధిపతిగా ఉండనున్నట్లు సమీక్షలో పేర్కొన్నట్లు సమాచారం. ఈ సమీక్షలో జిఎస్‌డబ్ల్యుఎస్ డైరెక్టర్ శివప్రసాద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణ 'గాలి'కి

- ఎన్‌క్యాప్ నిధుల వినియోగంలో అలసత్వం
- పర్యావరణవేత్తలు, నిపుణుల ఆందోళన



న్యూఢిల్లీ : భారత్‌లో గాలి కాలుష్యం తీవ్రమవుతున్నది. ముఖ్యంగా, ఉత్తర భారతదేశంలో చలికాలంలో గాలి నాణ్యత సూచీ (ఎక్యూఐ) ఆందోళనకరంగా ఉంటుంది. ఢిల్లీ, నోయిడాతో పాటు జాతీయ రాజధాని ప్రాంతం(ఎన్‌సిఆర్) నగరాలు, పట్టణాలు, ప్రాంతాల్లో ఈ పరిస్థితులు కనిపిస్తాయి. ఇక్కడ ప్రజలకు శ్వాస తీసుకోవటమూ ఇబ్బందిగానే ఉంటుంది. గాలి కాలుష్య నియంత్రణ కోసం కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌సిఎపి) కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా దేశంలోని 131 నగరాలకు లక్ష్యాలను నిర్దేశించింది. 40 శాతం గాలి కాలుష్య తగ్గుదలను 2025-26 నాటికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టింది.

ఎన్‌క్యాప్ కింద 82 నగరాలు నేరుగా నిధులను పొందుతాయి. మిగిలిన 42 నగరాలు, పట్టణాలు మాత్రం 15వ ఆర్థిక సంఘం కింద నిధులను అందుకుంటాయి. 2019 నుంచి గతేడాది మే వరకు 131 నగరాలకు పైన తెలిపిన రెండు మార్గాల ద్వారా మొత్తం రూ.10,566 కోట్ల నిధులు అందాయి. ఇందులో 82 నగరాలకు గత ఐదేండ్లలో ఎన్‌క్యాప్ కింద 1615.47 కోట్ల నిధులు అందగా.. ఖర్చు చేసింది 1092 కోట్లు. ఢిల్లీ-ఎన్‌సిఆర్ నగరాల్లో మాత్రం గాలి కాలుష్యం తీవ్ర ఆందోళనకరంగా ఉన్నది. ఇక్కడ ప్రమాదకర స్థాయిలో గాలి కాలుష్యం నమోదవుతున్నది. గతనెలలో గాలి నాణ్యతా సూచీ (ఎక్యుఐ) 481గా నమోదై నిర్ఘాంతపర్చింది. ఇక్కడ గాలి కాలుష్యం దేశంలోని మిగతా నగరాలతో పోలిస్తే చాలా ఆందోళనకరంగా ఉన్నా.. నిధుల వినియోగం మాత్రం 40 శాతం కంటే తక్కువగా ఉండటం గమనార్హం. 131 నగరాలలో 55 మాత్రమే గాలిలో పిఎం10 సాంద్రతను 20 శాతం తగ్గించాయి. ఢిల్లీ కేవలం 14 శాతం తగ్గించటం గమనార్హం.

విశాఖలో 14 శాతమే వినియోగం

ఎన్‌క్యాప్ అమలుపై కమిటీ ఆన్‌లైన్‌లో ఒక సమావేశాన్ని నిర్వహించింది. దీని ప్రకారం.. 68 నగరాలు మాత్రం వాటికి కేటాయించిన నిధుల్లో 75 శాతాన్ని కూడా వినియోగించలేదు. ఉదాహరణకు, నోయిడాకు రూ.30.89 కోట్లను కేటాయిస్తే.. 11 శాతం నిధులే ఖర్చు చేయటం గమనార్హం. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ పట్టణం 14 శాతం, అనంతపురం 20 శాతం మేర ఖర్చు చేశాయి. మెట్రో నగరాల్లో.. బెంగళూరు అతి తక్కువగా 30 శాతం నిధులను వెచ్చించగా.. ఢిల్లీ (32 శాతం), పూణే (46 శాతం) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక మరికొన్ని నగరాల్లో ఈ నిధుల వినియోగం తప్పుగా జరుగుతున్నట్టు సమాచారం.

అట్టడుగున ఢిల్లీ

ఇక రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు (యుటి) వారీగా చూసుకుంటే ఢిల్లీ ఈ జాబితాలో అట్టడుగు స్థానంలో ఉన్నది. ఐదేండ్లలో రూ.42.69 కోట్ల నిధులు విడుదల కాగా.. ఢిల్లీ ఖర్చు చేసింది 32 శాతం. గుజరాత్ వంద శాతం నిధులను ఉపయోగించుకోగా, ఒడిశా (93.55 శాతం), ఛత్తీస్‌గఢ్ (92.8 శాతం) తర్వాతి వరుసలో ఉన్నాయి. ఇక ఢిల్లీ తర్వాత తక్కువ మొత్తంలో నిధులను ఉపయోగించుకున్న రాష్ట్రాలు, యుటీలలో జమ్మూకాశ్మీర్ (40 శాతం), మేఘాలయ (44 శాతం) ఉన్నాయి.

లక్ష్యాన్ని చేరినవి 31 నగరాలే : సిఆర్‌ఇఎ

131 నగరాల్లో 31 మాత్రమే లక్ష్యాలను చేరినట్టు సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ (సిఆర్‌ఇఎ) ఒక ప్రకటనలో పేర్కొన్నది. 41 నగరాలు పిఎం10 స్థాయిలలో 20-30 శాతం తగ్గింపు అనే ప్రారంభ లక్ష్యాన్ని సాధించగలిగాయని వివరించింది. ఇందులో పారదర్శకత లోపించిందనీ, ఈ మెరుగుదల ఎలా సాధించగలిగాయన్న విషయంలో స్పష్టత లేదని పేర్కొనటం గమనార్హం.

మహిళా రైతు రాష్ట్ర సదస్సులో మాట్లాడుతున్న మరియం ధావలే

మహారాష్ట్రలో తొలిసారిగా మహిళా రైతుల రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మహారాష్ట్రలో తొలిసారిగా మహిళా రైతుల రాష్ట్ర సదస్సు జరిగింది. నాసిక్ నగరంలోని కామ్రేడ్ గోదావరి పరులేకర్ హాల్‌లో ఈ మహిళా రైతు రాష్ట్ర సదస్సును ఎఐకెఎస్ మహారాష్ట్ర రాష్ట్ర కమిటీ నిర్వహించింది. ఈ సదస్సులో 15 జిల్లాల నుండి మొత్తం 515 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యంగా థానే-పాల్ఘర్ (155), అహ్మద్‌నగర్ (109), నాసిక్ (93) జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సదస్సులో ముందుగా కిసాన్ సభ జెండా ఎగురవేసిన తరువాత ఎఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉమేష్ దేశ్‌ముఖ్ స్వాగతించారు. ఎఐకెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజిత్ నవాలే సమావేశం లక్ష్యాన్ని వివరించారు. ఇది ఐదుగురు సభ్యులతో కూడిన అధ్యక్షవర్గంతో మొత్తం మహిళల వేదికగా నిలిచింది. ఈ సదస్సును ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే ప్రారంభించారు. మహిళా కిసాన్ అధికార్ మంచ్‌కి చెందిన సీమా కులకర్ణి సభలో ప్రసంగించారు. ఎఐకెఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు డాక్టర్ కవితా వారే 17 పాయింట్ల చార్టర్ ఆఫ్ డిమాండ్స్‌ను ప్రవేశపెట్టారు. సిఐటియు, ఐద్వా, ఎఐఎడబ్ల్యుయు, ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ తదితర సంఘాల నుంచి 21 మంది మహిళ ప్రతినిధులు రైతు సమస్యలపై మాట్లాడారు. అలాగే, ఈ సదస్సులో సిఐటియు ఉపాధ్యక్షులు డాక్టర్ డి ఎల్ కరాడ్, సిపిఎం ఎమ్మెల్యే వినోద్ నికోలే, సిఐటియు శ్రామిక మహిళా నాయకులు శుభ షమీమ్, ఆనంది అవఘాడే, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు నసీమా షేక్, డివైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి దత్తా చవాన్, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు సోమనాథ్ నిర్మల్ ప్రసంగించారు. ముగింపు ప్రసంగాన్ని ఎఐకెఎస్ అధ్యక్షుడు డాక్టర్ అశోక్ ధావలే చేశారు.

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతమంతటా చార్టర్ ఆఫ్ డిమాండ్స్‌ను ప్రాచుర్యంలోకి తీసుకురావాలని, మహిళా రైతుల జిల్లా స్థాయి సమావేశాలను నిర్వహించాలని సదస్సు నిర్ణయించింది. డిమాండ్స్ చార్టర్‌లో ప్రముఖంగా ప్రస్తావించిన అంశాలపై పోరాటాలు నిర్ణయించాలని పిలుపు ఇచ్చింది.

'సంభాల్ మసీదు'లో యథాతథ స్థితి కొనసాగించండి

- యుపి ప్రభుత్వానికి సుప్రీం ఆదేశం
- కేంద్రానికి, ఎఎస్‌ఐకి నోటీసులు

న్యూఢిల్లీ : సంభాల్‌లోని షాహి జామా మసీదు బావిపై యథాతథ స్థితి కొనసాగించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. అలాగే, ఈ కేసులో తదుపరి ఉత్తర్వులు జారీ వరకూ ఈ ప్రైవేటు బావి విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కేంద్రానికి, భారత పురావస్తు శాఖ (ఎఎస్‌ఐ)కి, సంభాల్ జిల్లా మేజిస్ట్రేట్‌కు, హిందూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. మసీదుకు సమీపంలో ఉన్న బావిని పునర్ధురించడాన్ని వ్యతిరేకిస్తూ మసీదు నిర్వహణ కమిటీ తాజాగా దాఖలు చేసిన పిటీషన్‌ను శుక్రవారం ప్రధానన్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం విచారించింది. మసీదు కమిటీ తరుపున సీనియర్ న్యాయవాది హుఫీజా అహ్మది వాదనలు వినిపించారు. సంభాల్ జిల్లా అధికారులు ఉద్దేశపూర్వకంగానే ఈ బావిని పునరుద్ధరించారని, ఈ బావి నీటిని ఎప్పటి నుంచో మసీదు కమిటీ ఉపయోగిస్తుందని తెలిపారు. అయితే ప్రాంతానికి 'హరి మందిర్' అని పేరుపెట్టి ఇక్కడ మతపరమైన కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ 'అలాంటి కార్యకలాపాలు అనుమతించబడవు. దయచేసి స్టేటస్ రిపోర్ట్ ఫైల్ చేయండి' అని సమాధానం ఇచ్చింది. బావిపై యథాతథ స్థితిని కొనసాగించాలని ఆదేశించింది. కాగా, మొగల్ కాలం నాటి మసీదులో సర్వే చేయాలని జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ మసీదు కమిటీ ఇప్పటికే మరో పిటీషన్ వేసిన సంగతి తెలిసిందే. సర్వే చేయాలనే ఆదేశాల కారణంగా హింసాకాండ, ప్రాణనష్టం జరిగిందని పేర్కొంది.

1.5 డిగ్రీల సెల్సియస్ దాటేశాం!

- పర్యావరణ వేత్తలు పదేపదే హెచ్చరించినా పట్టని పాలకులు
- 2024 రికార్డుస్థాయిలో భూగోళ ఉష్ణోగతలు !
- ఇయు వాతావరణ డేటా వెల్లడి

మెక్సికోలో వాతావరణ మార్పుల ప్రభావానికి గురై ఎండిపోయిన ఒక జలాశయంలో చనిపోయిన చేపలు

బ్రస్సెల్స్ : భూగోళంపై 2024 సంవత్సరం అత్యంత అధిక ఉష్ణోగ్రతలను నమోదు చేసిన సంవత్సరంగా నిలిచింది. పైగా 1.5 డిగ్రీల సెల్సియస్‌ను అధిగమించరాదంటూ శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు పదే పదే చేసిన హెచ్చరికలను అధిగమించేసిన తొలి సంవత్సరంగా కూడా రికార్డులకెక్కింది. వాతావరణ సంక్షోభం వల్లనే ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్నాయని, ఆధునిక మానవులు ఇంతవరకు ఎన్నడూ అనుభవించిన స్థాయిలకు చేరుకుంటున్నాయని యురోపియన్ యూనియన్ వాతావరణ పర్యవేక్షక సంస్థ కొపర్నికస్ క్లైమేట్ ఛేంజ్ సర్వీస్ (సి3ఎస్) శుక్రవారం పేర్కొంది. రికార్డులు నమోదు చేయడం ఆరంభించినప్పటి నుండి 2024లో ప్రతి నెలా కూడా అత్యంత వేడిగా వుండడం లేదా రెండో స్థానంలో వుండడం జరుగుతూ వచ్చిందని సి3ఎస్ డైరెక్టర్ కార్లో బంటెంపో మీడియాతో పేర్కొన్నారు. 2024లో భూగోళం సగటు ఉష్ణోగ్రతలు పారిశ్రామికీకరణ కాలం 1850-190నాటి కన్నా 1.6 డిగ్రీల సెల్సియస్ అధికంగా వున్నాయని తెలిపారు. అంటే మానవులు కాలుష్య కారక వాయువులను వెలువరించే శిలాజ ఇంధనాలను పెద్ద మొత్తంలో వినియోగించడానికి ముందుగా వున్న ఉష్ణోగ్రతల కంటే ఇవి ఎక్కువగా వున్నాయి. అయితే శాశ్వతంగా ఈ లక్ష్మణరేఖను ఉల్లంఘించినట్లు కాదని, కానీ ఆ ప్రమాదానికి చాలా దగ్గరగా వస్తున్నామని సి3ఎస్ పేర్కొంది. వాతావరణంలో కాలుష్య కారక వాయువులు పేరుకుపోవడం వల్లనే రికార్డు స్థాయిలో ఇలా ఉష్ణోగ్రతలు పెరగడానికి ప్రథమ కారణమని కొపర్నికస్‌లో వ్యూహాత్మక పర్యావరణవేత్త సమంతా బర్గెస్ వ్యాఖ్యానించారు. కాలుష్య వాయువుల వల్ల సముద్ర మట్టాలు కూడా పెరుగుతున్నాయని, హిమనదాలు కరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా గత పదేళ్ళు కూడా రికార్డుల పరంగా అత్యంత వేడిమిని నమోదు చేసిన సంవత్సరాలని బర్గెస్ పేర్కొన్నారు. అమెరికా శాస్త్రవేత్తలు కూడా తమ వాతావరణ డేటాను శనివారం ప్రచురించే అవకాశం వుంది. 2015లో దాదాపు 200 దేశాలు పారిస్‌లో సమావేశమై ఉష్ణోగ్రతలను 1.5డిగ్రీల కన్నా మించకుండా చూడాలని అంగీకారం కుదుర్చుకున్నాయి. కానీ ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రపంచ దేశాలు ముందుకు సాగలేకపోతున్నాయి. ఈలోగా ప్రపంచవ్యాప్తంగా పలుచోట్ల వాతావరణ ముప్పులను ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. ఇవి ప్రధానంగా నిరుపేద దేశాలను దెబ్బతీస్తున్నాయి.

తొలిసారిగా ఇంటర్‌పోల్ 'సిల్వర్ నోటీసులు'

న్యూఢిల్లీ : అంతర్జాతీయ పోలీస్ సహకార సంస్థ (ఇంటర్‌పోల్) మొట్టమొదటిసారిగా సిల్వర్ నోటీసులు జారీచేసింది. విదేశాల్లో అక్రమంగా పోగేసుకున్న ఆస్తుల వివరాల గుట్టువిప్పేందుకు వీలుగా ఇంటర్‌పోల్ కొత్తగా ఈ నోటీసులు తీసుకువచ్చింది. ఈ పైలట్ ప్రాజెక్టులో భారత్‌తో సహా 52 దేశాలు భాగస్వామ్యులుగా ఉన్నాయని తెలిపింది. ఒక మాఫియా సభ్యుడి ఆస్తులకు సంబంధించి ఇటలీ నుంచి వచ్చిన అభ్యర్థన మేరకు తొలిసారిగా వీటిని జారీ చేసినట్లు ఇంటర్‌పోల్ వెల్లడించింది. విదేశాలకు పారిపోయిన నేరస్థులు, ఆర్థిక నేరగాళ్లకు సంబంధించి కీలక సమాచారం కోసం ఆయా దేశాల నుంచి వచ్చే విజ్ఞప్తుల మేరకు కొన్ని నోటీసులను ఇంటర్‌పోల్ ఇప్పటికే జారీ చేస్తుంది. ఇప్పటి వరకూ రెడ్, ఎల్లో, బ్లూ, బ్లాక్, గ్రీన్, ఆరెంజ్, పర్పుల్ రంగులు వాడుతోన్న ఇంటర్‌పోల్.. తాజాగా సిల్వర్‌ను జోడించింది. ఉదాహరణకు విదేశాలకు పారిపోయిన వారిని నిర్బంధించాలని కోరేందుకు రెడ్ నోటీసులు ఉపయోగించడం మనకు తెలిసిందే. ఇంటర్‌పోల్‌లో భారత్ కూడా సభ్య దేశమే. మన దేశం నుంచి దాదాపు 10 మంది పారిపోయిన ఆర్థిక నేరస్తుల జాబితాలో ఉన్నారు. అయితే, వీరు విదేశాలకు తరలించిన మొత్తం నల్లధనం ఎంతనే విషయంపై కచ్చితమైన అంచనాలు లేవు. ఈ క్రమంలో నేరస్థులు ఇలా అక్రమంగా సరిహద్దులు దాటించిన సంపదను గుర్తించేందుకు సిల్వర్ నోటీసులు భారత్‌కు ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు భావిస్తున్నారు. నేరస్థుల అక్రమ ఆస్తుల వివరాలకు సంబంధించి సిల్వర్ నోటీసు కోడ్‌తో ఇంటర్‌పోల్ ఇటీవల పైలట్ ప్రాజెక్టు చేపట్టింది. మోసం, అవినీతి, డ్రగ్ అక్రమ రవాణా, ఇతర తీవ్ర నేరాలతో సంబంధమున్న వ్యక్తుల కీలక సమాచారాన్ని గుర్తించి, ఆయా దేశాలకు అందిస్తుంది. ఫ్రాన్స్‌లోని లియోన్ కేంద్రంగా పనిచేస్తున్న ఇంటర్‌పోల్‌లో ప్రస్తుతం 196 సభ్య దేశాలున్నాయి.

బూడిదకుప్పలా లాస్‌ఏంజెల్స్

- అంతకంతకూ విస్తరిస్తున్న కార్చిచ్చు

లాస్ ఏంజెల్స్ : సంపన్నులు నివసించే ప్రాంతమైన లాస్ ఏంజెల్స్ బూడిద కుప్పగా దర్శనమిస్తోంది. కార్చిచ్చు అంతకంతకూ విస్తరిస్తుండటంతో అక్కడ మరింత ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే దాదాపు 35వేల ఎకరాలను ఈ దావానలం ఆహుతి చేసింది. మృతుల సంఖ్య పదికి పెరిగిందని అధికారులు తెలిపారు. వేలాదిమంది ఇళ్ళు, వాకిళ్ళు వీడి ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. కాగా ప్రస్తుతం నెలకొన్న కల్లోల పరిస్థితులను చక్కదిద్దడానికి, వీధులను శుభ్రం చేయడానికి కాలిఫోర్నియా నేషనల్ గార్డు సైనికులు రంగంలోకి దిగారు. అమెరికాలోనే రెండవ అతిపెద్ద నగరమైన లాస్‌ఏంజెల్స్ నగరంలో చాలా భాగం బూడిద, శిధిలాలుగా మారింది. కాగా రాత్రంగా అగ్ని కీలలను అదుపు చేయడానికి అగ్నిమాపక దళాలు పనిచేస్తూనే వున్నాయి. దీనికితోడు హెలికాప్టర్ల ద్వారా నీటిని చిమ్ముతునే వున్నారు. గాలుల తీవ్రత కూడా కొంచెం తగ్గడం కలిసివచ్చింది. కాగా మరోవైపు పలు చోట్ల చిన్న చిన్నగా కొత్తగా మంటలు తలెత్తినట్లు వార్తలందాయి. కార్చిచ్చు ఒకవైపు తగలబెడుతుంటే మరోవైపు దోపిడీ దొంగలు తమ పని కానిచ్చేస్తున్నారు. హాలివుడ్ స్టార్లు, సంపన్న ప్రముఖులు ఇళ్లను ఖాళీ చేసి వచ్చేయడంతో దోపిడీలు, దొంగతనాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాత్రి పూట కర్ఫ్యూ విధించాలని భావిస్తున్నట్లు లాస్‌ఏంజెల్స్ కౌంటీ షరీఫ్ రాబర్ట్ లూనా తెలిపారు. అయితే మంటలకు దగ్ధమైన ఏరియా చాలా విస్తారంగా వుండడంతో అంతా కాపలా కాయడం అధికారులకు కష్టసాధ్యంగా మారింది. కాగా బాధిత ప్రాంతానికి అదనపు నిధులు, సాయం వుంటుందని అధ్యక్షుడు బైడెన్ హామీ ఇచ్చారు.

దల్లెవాల్ కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న ఎస్‌కెఎం నేతలు

ఎంఎస్‌పి, రుణమాఫీ కోసం ఐక్య పోరాటం

- దల్లెవాల్‌ను పరామర్శించిన ఎస్‌కెఎం ప్రతినిధి బృందం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి), రైతులకు రుణమాఫీ కోసం ఐక్య పోరాటం కొనసాగిస్తామని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) నేతలు స్పష్టం చేశారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా శుక్రవారం ఎస్‌కెఎం ప్రతినిధి బృందం ఖన్నౌరి సరిహద్దుకు చేరుకుంది. ఇక్కడ అమరణ దీక్ష చేస్తున్న రైతు నాయకులు జగ్జిత్ సింగ్ దల్లెవాల్‌ను పరామర్శించింది. దల్లెవాల్ నేతృత్వంలోని ఎస్‌కెఎం (నాన్ పొలిటికల్) గ్రూపును 15వ తేదీన పాటియాలాలో జరిగే రైతు సంఘాల సంయుక్త సమావేశానికి ఆహ్వానిస్తూ లేఖను అందచేసింది. పంజాబ్‌లోని మోగాలో గురువారం నిర్వహించిన కిసాన్ మహాపంచాయతీ నిర్ణయం ప్రకారం ఎస్‌కెఎం బృందం దల్లెవాల్‌ను పరామర్శించింది. చర్చలకు ఆహ్వానించింది. ఎస్‌కెఎం బృందంలో పి.కృష్ణ ప్రసాద్, జగ్బీర్ సింగ్ చౌహాన్, బల్బీర్ సింగ్ రాజేవాల్, రామిందర్ సింగ్ పాటియాలా, దర్శన్ పాల్, జోగిందర్ సింగ్ ఉన్నారు. 2020 ఉద్యమం తర్వాత కేంద్రం హామీ ఇచ్చిన కనీస మద్దతు ధర, వ్యవసాయ రుణ ఉపశమన పథకం, ఇతర హామీలను సాధించడానికి సమిష్టి ఆందోళన కొనసాగుతుందని నాయకులు విలేకరుల సమావేశంలో తెలిపారు.

నేనూ మనిషినే..తప్పులు చేసి ఉండొచ్చు

- గత ప్రసంగాలపై ప్రధాని మోడీ వ్యాఖ్య
- 'జిరోదా' నిఖిల్‌కు పాడ్కాస్ట్ ఇంటర్వ్యూ

న్యూఢిల్లీ : 'నేను మనిషినే..దేవుడిని కాదు..తప్పులు జరిగివుండవచ్చు' అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంగీకరించారు. గతంలో ఆయన చేసిన ప్రసంగాలను ప్రస్తావిస్తూ అడిగిన ప్రశ్నకు బదులుగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రముఖ స్టాక్‌మార్కెట్ కంపెనీ జిరోదా సహ వ్యవస్థాపకులు నిఖిల్ కామత్ ప్రముఖులతో పాడ్కాస్ట్ ఇంటర్వ్యూలు చేస్తుంటారు. ఈ కార్యక్రమం తదుపరి ఎపిసోడ్‌కు ప్రధాని మోడీ అతిథిగా హాజరవుతారు. ఈ ఎపిసోడ్‌కు సంబంధించిన ట్రైలర్‌ను గురువారం సాయంత్రం విడుదల చేశారు. అందులో మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. నాయకత్వం, తన పదవీకాలం, అంతర్జాతీయ వ్యవహారాలు, రాజకీయాలపై ఈ ఎపిసోడ్‌లో కామత్‌తో ప్రధాని మోడీ ముచ్చటించడం కన్పించింది. 'ప్రధానితో ప్రజలు' శీర్షికన రూపొందించిన పాడ్కాస్ట్‌లో మోడీతో కామత్ అరుదైన సంభాషణ జరిపారు. 'పాడ్కాస్ట్‌లో పాల్గొనడం నాకు ఇదే మొదటిసారి' అని మోడీ అంగీకరించారు. పాడ్కాస్ట్ అంటే డిజిటల్ ఆడియో ఫైల్. దీనిని ఇంటర్నెట్ లేదా ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకొని ఎప్పుడైనా వినవచ్చు.

అంతర్జాతీయ ఉద్రిక్తతలు, జరుగుతున్న యుద్ధాలపై భారత్ వైఖరి వంటి అంశాలను మోడీ ప్రస్తావించారు. 'ఈ సంక్షోభంలో మేము తటస్థులం కాదని పదేపదే చెప్పాము. నేను మళ్లీ మళ్లీ చెబుతున్నాను. నేను శాంతి వైపే ఉంటాను' అని ఆయన అన్నారు. ఎపిసోడ్‌కు సంబంధించిన పూర్తి ఇంటర్వ్యూ త్వరలోనే కామత్ ఛానల్‌లో కన్పిస్తుంది. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాను చేసిన ఓ ప్రసంగాన్ని మోడీ పాడ్కాస్ట్‌లో ప్రస్తావించారు. 'తప్పులు అనేవి అనివార్యం. నేను కూడా తప్పులు చేసి ఉండవచ్చు. నేను మానవ మాత్రుడిని. దేవుడిని కాను' అని వ్యాఖ్యానించారు.

మోడీ 2.0 కంటే మోడీ 1.0 ఎలా భిన్నమైనదని కామత్ ప్రశ్నించగా 'మొదటిసారి అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు నన్ను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించారు. నేను కూడా ఢిల్లీని అర్థం చేసుకునేందుకు ప్రయత్నించా' అని మోడీ అన్నారు. రాజకీయ నాయకులు కావాలని కోరుకుంటున్న వారికి సలహా ఇస్తూ 'ప్రజలు ఒక సంకల్పంతో ముందుకు రావాలే తప్ప కోరికతో కాదు' అని చెప్పారు. మంచి వ్యక్తులు రాజకీయాల్లోకి వస్తూనే ఉండాలని మోడీ సలహా ఇచ్చారు.

బిజెపి మాజీ ఎమ్మెల్యే ఇంట్లో మొసళ్లు

- కంగుతిన్న ఐటి అధికారులు

భోపాల్ : మధ్యప్రదేశ్‌లో ఒక బిజెపి మాజీ ఎమ్మెల్యే ఇంట్లో సోదాలకు వెళ్లిన ఐటి అధికారులు అక్కడ మూడు మొసళ్లను చూసి కంగుతిన్నారు. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ మాజీ ఎమ్మెల్యే హర్వాన్ష్ సింగ్ రాథోడ్ పన్ను ఎగవేతకు పాల్పడినట్లు ఆరోపణలొచ్చాయి. రాథోడ్ తండ్రి హర్నామ్ సింగ్ రాథోడ్ మధ్యప్రదేశ్ మంత్రిగా పనిచేశారు. పన్ను ఎగవేతపై రాథోడ్ ఇంట్లో ఐటి అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో రాథోడ్ ఇంట్లోని చెరువులో మూడు మొసళ్లు కనిపించాయి. కాగా, రాథోడ్‌తో పాటు మాజీ కౌన్సిలర్ రాజేశ్ కేశర్వాణి ఇంట్లోనూ సోదాలు నిర్వహించారు. రాథోడ్ రూ.155 కోట్ల పన్ను ఎగవేతకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఆయన ఇంట్లో రూ.3 కోట్ల నగదుతో పాటు కోట్లు విలువ చేసే బంగారం, వెండి ఆభరణాలను కనుగొన్నట్లు అధికారులు తెలిపారు. కేశర్వాణి రూ.140 కోట్ల పన్ను ఎగవేతకు పాల్పడిన పత్రాలను అధికారులు రాథోడ్ ఇంట్లో గుర్తించారు. బీడీల వ్యాపారంలో వీరిరువురూ భాగస్వాములని తేలింది.

సెకి ఒప్పందం రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ భారాలపైనా విస్తృత ప్రజాభిప్రాయ సేకరణ జరగాలన్నారు. ఒకవైపు అధికారులు ఎలాంటి భారాలూ వేయబోమని చెబుతూనే ప్రజలపై వివిధ రకాలుగా రూ.72 వేల కోట్ల భారం వేస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్లను, ట్రూ అప్ ఛార్జీలను, సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలని కోరారు. సిఐటియు కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు మాట్లాడుతూ విద్యుదుత్పత్తి వ్యయం తగ్గుతున్నప్పుడు ఛార్జీలు తగ్గించకుండా పెంచడం సరికాన్నారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజలపై భారాలు వేయడం రాష్ట్రాభివృద్ధికి ఆటంకమని పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల ముందు టిడిపి కూటమి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కర్నూలు జిల్లాలో సోలార్ విద్యుదుత్పత్తి చేస్తూ ఆ భూములు ఇచ్చిన రైతులకు విద్యుత్ రాయితీలు ఇవ్వకపోవడం సరైనది కాదన్నారు. వృత్తిదారుల సంఘాల కర్నూలు జిల్లా కన్వీనర్ సి.గురుశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో బహిరంగ సభలు జరిపి ప్రజల అభిప్రాయాలు సేకరించాలని సూచించారు. స్మార్ట్ మీటర్ల వల్ల వృత్తిదారులపై భారం పడుతుందన్నారు. మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల గురించి ఒక్కొక్కరు ఒక్కో మాట చెబుతున్నారని, దానిపై స్పష్టమైన విధానాలను వెల్లడించాలని కోరారు. రంపచోడవరానికి చెందిన రమణ మాట్లాడుతూ సీలేరులో విద్యుదుత్పత్తి చేస్తున్నా ఇంకా ఈ పరిసర ప్రాంతాల్లోని చాలామందికి విద్యుత్ సౌకర్యం లేదన్నారు. కొవ్వాడలో అణువిద్యుత్ కేంద్రం పెట్టొద్దని విజ్ఞప్తి చేశారు. సిపిఎం నంద్యాల పట్టణ కార్యదర్శి డి.లక్ష్మణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని, ట్రూ అప్ ఛార్జీలను, సర్ ఛార్జీలను రద్దు చేయాలని కోరారు. సిపిఐ నాయకులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎపిఇఆర్‌సి తీసుకున్న విద్యుత్ భారాల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. సిపిఐఎంఎల్ నాయకులు మల్లికార్జున మాట్లాడుతూ విద్యుదుత్పత్తికి భూములు ఇచ్చిన రైతులకు రాయితీ విద్యుత్ అందించాలని కోరారు. అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు నరసింహులు మాట్లాడుతూ వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లను రైతులు వ్యతిరేకిస్తే అధికారులు ఒత్తిడి చేసి వాటిని పెట్టారని, దీంతో, రైతులపై అదనపు భారం పడిందన్నారు.

పెరుగుదల లేదు

2025-26 సంవత్సరానికి సంబంధించి విద్యుత్ టారిఫ్‌లో ఎలాంటి పెరుగుదలా ఉండబోదని ఎపిఇఆర్‌సి చైర్మన్ ఠాకూర్ రామ్‌సింగ్ వెల్లడించారు. ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మూడు రోజులపాటు హైబ్రిడ్ విధానంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టామని, మొత్తం 94 మంది తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారని తెలిపారు. ఏడాదిలో విద్యుత్ పంపిణీలో వచ్చే రూ.14,680 కోట్ల లోటును రాష్ట్ర ప్రభుత్వమే భరించేందుకు అంగీకరించిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, వ్యవసాయ, ఆక్వా రాయితీలు కొనసాగుతాయని, అదనపు భారం ఉండదని తెలిపారు. సెకి ఒప్పందాలకు అవసరమైన మేరకే అనుమతి ఇచ్చామని, ఇది హైకోర్టులో ఉన్న అంశమని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

- ఎపి ఇఆర్‌సి చైర్మన్ ఠాకూర్ రామ్‌సింగ్

జెఎన్‌టియు ఎం.టెక్, బి.ఫార్మసీ విడుదల

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు పరిధిలో నిర్వహించిన ఎం.టెక్ 3వ సెమిస్టర్, రెగ్యులర్, సప్లిమెంటరీ, బి.ఫార్మసీ 4వ సంవత్సరం 1వ సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ, బి.ఫార్మసీ 4వ సంవత్సరం 1వ సెమిస్టర్, 2వ సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను శుక్రవారం విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ వి.నాగప్రసాద్‌నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ ఎపి శివకుమార్, అడిషినల్ కంట్రోలర్లు జి.శంకర్‌శేఖర్‌రాజు, ఎం.అంకారావు, ఎస్.శ్రీధర్ తెలిపారు. పరీక్ష ఫలితాల కోసం జెఎన్‌టియు వెబ్‌సైట్ www.jntuaresults.inను సంప్రదించాలని కోరారు.

'ఇండియా' బ్లాక్ శాశ్వతం : ఫరూక్ అబ్దుల్లా

శ్రీనగర్: ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' వేదిక శాశ్వతమని జమ్మూకాశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా స్పష్టం చేశారు. ఈ వేదిక కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసమే కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఇండియా' బ్లాక్‌లో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పరస్పరం తలపడుతున్నాయి. ఈ కూటమికి చెందిన టీఎంసీ, శివసేన (యూబీటీ) వంటి పార్టీలు ఆప్‌కు మద్దతు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో 'ఇండియా' వేదిక ఐక్యత, మనుగడపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే అయితే ఈ వేదికను ముగించవచ్చని ఫరూక్ అబ్దుల్లా కుమారుడు, జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సూచించారు.కాగా, ఈ పరిణామాల నేపథ్యంలో 'ఇండియా' వేదిక భవిష్యత్తు గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఫరూక్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. ఈ వేదిక కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసం కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఈ వేదిక శాశ్వతం. ఇది ప్రతి రోజు, ప్రతి క్షణానికి సంబంధించినది' అని అన్నారు. అయితే ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం కేంద్రంతో పోరాటం చేయదని తెలిపారు. రాష్ట్ర సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

అది అటవీ భూమి కాదు

- సజ్జల సోదరులు పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి : కడప జిల్లా, సికెదిన్నె మండలం, గ్రామ పరిధిలోని వివిధ సర్వే నెంబర్లలో ఉన్న 184.32 ఎకరాల భూమి విషయంలో అధికారులు చట్ట వ్యతిరేకంగా జోక్యం చేసుకుంటున్నారంటూ వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి సోదరుల కుటుంబ సభ్యులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ భూములతో సజ్జలకు గానీ, ఆయన కుటుంబ సభ్యులుకు గానీ సంబంధం లేదన్నారు. ఈ మేరకు సజ్జల దివాకర్‌రెడ్డి కొడుకు సజ్జల సందీప్ రెడ్డి, భార్య భగీరథి, మరో సోదరుడు జనార్ధన్‌రెడ్డి ఆయన భార్య విజయకుమారి, దివాకర్ రెడ్డి అల్లుడు సత్య సందీప్ రెడ్డి పిటిషన్లు వేశారు. దీనిని జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ శుక్రవారం విచారించారు. వాదనల తర్వాత హైకోర్టు.. ఆ భూముల విషయంలో యథాతథ స్థితిని కొనసాగించాలని రెవెన్యూ, అటవీశాఖ అధికారులను ఆదేశించింది.

బరులు సిద్ధం..!

- హెచ్చరికలను పట్టించుకోని నిర్వాహకులు

ప్రజాశక్తి - గణపవరం (ఏలూరు జిల్లా)

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందేలను నివారిస్తామని అధికారులు గ్రామాల్లో సమావేశాలు, అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తున్నప్పటికి పందెం రాయుళ్ల మాత్రం ఏటా మాదిరిగానే ఏలూరు జిల్లా గణపవరంలో బరులు సిద్ధం చేస్తున్నారు. అయితే ఈసారి అధికార పక్షమైన టిడిపి నేతలు గణపవరం శివారున బరిని సిద్ధం చేస్తుండగా, జనసేన నేతలు ఇందిరమ్మ కాలనీలో బరిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. దీంతో ఈ సారి రసవత్తరంగా పందేలు జరుగుతాయని స్థానికులు అంటున్నారు. పందాలు గణపవరంలో వేయడానికి అవకాశం లేకపోతే తాడేపల్లిగూడెంలో ఏర్పాటుకు పందాలరాయుళ్లు పావులు కదుపుతున్నారు. గతేడాది కోడిపందేల బరికి కోటి రూపాయలు వసూలు చేశారు. ఈ సారి రెండు పార్టీల నేతలు కూడా బరులు ఏర్పాటుకు ఎక్కువ మొత్తంలో సొమ్ములు రాబట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. పాలకొల్లు : పాలకొల్లు నియోజకవర్గంలో కోడిపందేలకు అప్పుడే ఏర్పాట్లు పూర్తయినట్లు సమాచారం. గతంలో నిర్వహించిన చోటే కోడిపందేలు, జూదం బరులు కొనసాగుతున్నట్లు సమాచారం.

నిర్మాణ రంగానికి ప్రోత్సాహం

- టిడిఆర్ బాండ్ల దోషుల్ని శిక్షిస్తాం
- రూ.50 వేల కోట్లతో అమరావతిలో అభివృద్ధి పనులు
- నరెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభంలో సిఎం చంద్రబాబు

ప్రాపర్టీ షోను ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో నిర్మాణ రంగాన్ని పూర్తి స్థాయిలో ప్రోత్సహించి ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య ప్రాంగణంలో నరెడ్కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షోను శుక్రవారం ఆయన ప్రారంభించారు. నరెడ్కో ప్రాపర్టీ షో చైర్మన్ గద్దె తిరపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా కుదేలైన నిర్మాణాన్ని మళ్లీ నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నిర్మాణం రంగాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. 'బ్రాండ్ ఎపి' ఇమేజ్‌తో ఇప్పుడిప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయన్నారు. 'రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి, వ్యవసాయం లాభసాటి కావాలి, పర్యాటకం ఊపందుకోవాలి, సంపద పెరగాలి'.. అప్పుడే రియల్ ఎస్టేట్ రంగం అభివద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు నిర్మాణ రంగంపై ఆధారపడ్డాయన్నారు. వైసిపి పాలనలో ఇసుక లభించక నిర్మాణ రంగం దెబ్బతిందని, అందువల్లే అధికారంలోకి రాగానే ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగం వాటా జిడిపిలో 7.3 శాతం ఉందని, 2047 నాటికి 20 శాతం పెరిగి, 5.8 ట్రిలియన్ డ్రాలర్లు ఆర్జిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారని తెలిపారు.

'టిడిఆర్ బాండ్లలో డబ్బులు తీసుకుంది ఒకరు... నష్టపోయింది ఇంకొకరు. దీన్ని కూడా గత పాలకులు అక్రమాలకు వాడుకున్నారు. అవినీతికి పాల్పడ్డ వారిని వదలిపెట్టం... అమాయకుల్ని కాపాడతాం' అని చంద్రబాబు తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం రూ.50 వేల కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అమరావతి చుట్టూ 183 కి.మీ మేర రింగ్ రోడ్డుకు ప్లాన్ సిద్ధం చేశామన్నారు. ఈ రోడ్డు పూర్తయితే గుంటూరు-అమరావతి పట్టణాలు కలిసిపోతా యన్నారు. ఎపిని గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చుస్తామని తెలిపారు. 'ఐటిని అందిపుచ్చుకొని విదేశాలకు వెళ్లిన వారిలో గుంటూరు వాసులు ఎక్కువగా ఉన్నారని చంద్రబాబు తెలిపారు. అందివచ్చిన అవకాశాల నుఅందిపుచ్చుకుంటారని కొనియాడారు.

అమరావతి లాంటి నగరం మరొకటి రాదు

'దేశంలో అమరావతి లాంటి నగరం మరొకటి రాదని, కొత్త నగరాన్ని బెస్ట్ మోడల్ సిటీగా నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. అమరావతితోపాటు విశాఖ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి లాంటి పట్టణాలను అభివద్ధి చేస్తామన్నారు. ఉచిత ఇసుకలో అక్రమాలను సహించబోమని హెచ్చరించారు. సభలో మున్సిపల్ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ ఐదు అంతస్తుల భవనాల నిర్మాణానికి ఎటువంటి అనుమతులు అవసరం లేదన్నారు. సభలో ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నశీర్ అహ్మద్, బి.రామాంజనేయులు, నరెడ్కో నేషనల్ ప్రెసిడెంట్ జివి హరిబాబు, రాష్ట్ర అధ్యక్షులు చక్రధర్, ప్రాపర్టీ షో చైర్మన్ గద్దె తిరుపతిరావు పాల్గొన్నారు.

పిడి కార్యాలయం ఎదుట బైఠాయించిన అంగన్‌వాడీలు

ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలి

- స్త్రీ, శిశుసంక్షేమ శాఖ కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్‌వాడీలు
- వెంటనే చర్యలు తీసుకుంటాం : పిడి

ప్రజాశక్తి-గుంటూరు

ఖాళీలను భర్తీ చేయాలని, హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్త్రీ, శిశుసంక్షేమ శాఖ పీడీ కార్యాలయాలన్ని అంగన్ వాడీలు ముట్టడించారు. ఖాళీలు భర్తీ చేయాలని, సమ్మె ఒప్పందాలు అమలు చేయాలని కోరుతూ గుంటూరు కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా అధికారులు స్పందించకపోవడంతో పీడీ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.రేఖ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఎప్పటికప్పుడు ఖాళీలు గుర్తించి, భర్తీ చేస్తుంటే గుంటూరు జిల్లాలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. దాదాపు 110 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, చాలా అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్, హెల్పర్లలో ఒక్కరే పనిచేస్తున్నారని, దీంతో పనిభారం పెరుగుతుందని తెలిపారు. తక్షణమే ఖాళీలు భర్తీ చేయాలని, హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజి మాట్లాడుతూ.. ప్రభుత్వ హామీ మేరకు వేతనాలు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, మట్టిఖర్చులు ఇవ్వాలని కోరారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పీడీ స్పందిస్తూ...ఖాళీల భర్తీకి, హెల్పర్ల ప్రమోషన్లకు వెంటనే చర్యలు తీసుకుంటామని, ఇతర సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవిఎన్.కుమారి, దీప్తి మనోజ, సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

2022లో నాపై విషప్రయోగం జరిగింది

- జకోవిచ్

మెల్‌బోర్న్: టెన్నిస్ స్టార్ నోవాక్ జకోవిచ్ సంచలన ఆరోపణ చేశాడు. 2022లో తనపై విషప్రయోగం జరిగినట్లు తాజా ఇంటర్వ్యూలో వెల్లడించాడు. 2025 ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీకి ముందు జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ జకో ఈ వ్యాఖ్యలు చేశాడు. 2022లో మెల్‌బోర్న్‌లోని ఓ హోటల్‌లో తనకు విషపూరిత ఆహారం ఇచ్చినట్లు, సీసం, పాదరసం కలిసి ఉన్న ఆహారాన్ని ఇచ్చినట్లు తెలిపాడు. కోవిడ్ వ్యాక్సిన్ వేసుకోని కారణంగా.. ఆ ఏడాది ఆస్ట్రేలియా నుంచి తాను వైదొలగాల్సి వచ్చిందని, అలాగే వీసాను రద్దు చేసి ఆ టోర్నీ ఆడకుండా వెనక్కి పంపించేశారంటూ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. 24 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన జకోవిచ్.. ఈ ఏడాది జరిగే ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పాల్గొంటున్నాడు. ఆదివారం నుంచి ఆ టోర్నీ జరగనుంది. 11వ సారి అతను ఈ టోర్నీలో పాల్గొంటున్నాడు. 2022 ఆస్ట్రేలియా వివాదం తన కెరీర్‌ను ఇబ్బంది పెట్టినా.. ఆస్ట్రేలియా ప్రజల పట్ల తనకు ఎటువంటి ద్వేషభావం లేదన్నాడు. తానేమీ వ్యాక్సిన్‌ను అనుకూలం, వ్యతిరేకం కూడా కాదని, కానీ శరీరానికి తగినట్లుగా వాటిని తీసుకునే హక్కు తనకు ఉందని, ఆ అంశంలో మరొకరి ప్రోద్బలం అవసరం లేదని తెలిపాడు.

ఒప్పందాలు అమలు చేయకుంటే ఆందోళన ఉధృతం

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల రిలే దీక్షలు, ధర్నాలు

విజయవాడ ధర్నా చౌక్‌లో చేపట్టిన దీక్షలో కె.ఉమామహేశ్వరరావు, డి.కాశీనాథ్ తదితరులు

ప్రజాశక్తి-యంత్రాంగం

ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంపు, సమ్మె కాలపు ఒప్పందాలకు జిఒలు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్యాలయాల వద్ద శుక్రవారం ధర్నాలు, నిరసన దీక్షలు చేపట్టారు. ప్రభుత్వం అంగీకరించిన రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్, ఎక్స్‌గ్రేషియా, ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంపు, సంక్షేమ పథకాలను అమలు చేయాలని, ఎన్ఎంఆర్ ఇంజనీరింగ్ కార్మికులకు, క్లాప్ డ్రైవర్లకు, బదిలీ కార్మికులకు జిఒ 36 వర్తింపజేయాలని, రక్షణ పరికరాలు ఇవ్వాలని, సిబ్బంది సెలవు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

విజయవాడ ధర్నా చౌక్‌లో నగర పాలక సంస్థకు చెందిన ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన దీక్షలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వర రావు, నగర గౌరవాధ్యక్షులు ధోనిపూడి కాశీనాథ్ మాట్లాడుతూ.. సమ్మె సందర్భంగా ప్రభుత్వం 9 మంది ఐఎఎస్ అధికారులతో వేసిన కమిటీ నివేదిక ఆర్థిక శాఖలో ఉందని, ప్రభుత్వం మారినా దాని గురించి పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను మున్సిపల్ శాఖ మంత్రి పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు మోకాళ్లపై నిలబడి వినూత్నంగా నిరసన చేపట్టారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ విల్సన్ జైకర్‌కు వినతిపత్రం అందజేశారు. భీమవరంలో నిరసన, తాడేపల్లిగూడెంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఏలూరులోని నగర పాలక సంస్థ కార్యాలయం, జంగారెడ్డిగూడెంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద దీక్షలు, అనకాపల్లిలో జివిఎంసి జోనల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. తిరుపతి జిల్లాలో నాయుడుపేట, గూడూరులో ఆందోళనలు చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా, విజయనగరం జిల్లాలోని మున్సిపల్ కార్యాలయాల వద్ద నిరసన దీక్షలు, ధర్నాలు చేపట్టారు. సాలూరులో జరిగిన దీక్షలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్‌వై నాయుడు పాల్గొని మాట్లాడారు. పాలకొండ, పార్వతీపురం, విజయనగరం, గుంటూరు జిల్లా మంగళగిరిలో ధర్నాలు నిర్వహించారు. కడప, అనంతపురం, శ్రీసత్యసాయి, ప్రకాశం జిల్లాల్లో రిలే దీక్షలు చేపట్టారు.

కుల మత వివక్షే ప్రధాన సమస్య



ప్యూ రిసెర్చ్ సెంటర్ సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ : దేశాన్ని పట్టిపీడిస్తున్న అతి పెద్ద సమస్య మత, కుల వివక్షేనని మెజారిటీ భారతీయులు...అంటే 70 శాతానికి పైగా అభిప్రాయపడుతున్నారు. ప్రపంచంలోని 36 దేశాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలపై ప్యూ రిసెర్చ్ సెంటర్ ఇటీవల ఓ సర్వే నిర్వహించింది. మన దేశానికి సంబంధించినంత వరకూ కుల మత వివక్షే ప్రధాన సమస్య అని ఎక్కువ మంది కుండబద్దలు కొట్టారు. 70 శాతానికి పైగా భారతీయులు మత వివక్షను ప్రస్తావించగా 69 శాతం మంది కుల, జాతి వివక్షను వేలెత్తి చూపారు. ఇతర దేశాల ప్రజలు కుల వివక్ష కంటే జాతి వివక్షే అతి పెద్ద సమస్య అని చెప్పారు.

సర్వే ఇలా...

'ప్రపంచంలో అతి పెద్ద సవాలుగా ఆర్థిక అసమానత' అనే పేరుతో ప్యూ రిసెర్చ్ సెంటర్ గురువారం తన నివేదికను ప్రచురించింది. ఆసియా-పసిఫిక్ ప్రాంతం, యూరప్, లాటిన్ అమెరికా, మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా ప్రాంతం, ఉత్తర అమెరికా, సబ్-సహారా ఆఫ్రికాలోని 36 దేశాల్లో సర్వే నిర్వహించారు. అమెరికాలో 3,600 మందిని సర్వే చేయగా మిగిలిన దేశాలన్నింటిలో కలిపి 41,503 మంది అభిప్రాయాలు సేకరించారు. గత సంవత్సరం జనవరి 5-మే 24 తేదీల మధ్య ఈ సర్వే జరిగింది. మూడింట ఒక వంతు దేశాల్లో ఫోన్ ద్వారా సర్వే జరపగా భారత్ సహా మిగిలిన దేశాల్లో ప్రజలను వ్యక్తిగతంగా కలిశారు.

ధనికులు, పేదల మధ్య వ్యత్యాసం

ధనికులు, పేదల మధ్య వ్యత్యాసం అతి పెద్ద సమస్యగా ఉన్నదని ప్రతి దేశంలోనూ మెజారిటీ ప్రజలు అభిప్రాయపడ్డారు.

మన దేశంలోని 64 శాతం మంది ప్రజలు ఈ వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉన్నదని చెప్పగా 17 శాతం మంది ఓ మాదిరిగా ఉన్నదని తెలిపారు. తమ సర్వేలో మత వివక్ష కంటే ఇతర అంశాల పైనే ఎక్కువగా ఆందోళన వ్యక్తమైందని నివేదిక వివరించింది. అయినప్పటికీ మతం ప్రాతిపదికన వివక్ష చూపడం అతి పెద్ద సమస్యగా ఉన్నదని 29 శాతం వయోజనులు చెప్పారు. 27 శాతం మంది అది ఓ మోస్తరుగా ఉన్నదని తెలిపారు. మత వివక్ష ఎక్కువ ఆందోళన కలిగిస్తోందా అని భారత్ సహా కొన్ని దేశాలకు చెందిన వారినే సర్వేలో ప్రశ్నించడం జరిగింది.

కుల, జాతి వివక్షలే కారణం

బంగ్లాదేశ్, ఫ్రాన్స్, భారత్, నైజీరియా, శ్రీలంక దేశాల్లోని సగం మంది లేదా అంతకంటే ఎక్కువ మంది మత వివక్ష పెద్ద సమస్యేనని అభిప్రాయపడ్డారు. మన దేశంలో 57 శాతం మంది మత వివక్ష పెద్ద సమస్య అని చెబుతుంటే 14 శాతం మంది ఓ మాదిరి సమస్య అని అన్నారు. కాగా తాము నివసిస్తున్న దేశాల్లో జాతి వివక్ష అధికంగా ఉన్నదని 34 శాతం మంది చెప్పగా 34 శాతం మంది ఆ సమస్య మధ్యస్థంగా ఉన్నదని తెలిపారు. కుల, జాతి వివక్షల కారణంగా అసమానతలు బాగా పెరిగిపోతున్నాయని 28 శాతం మంది భారతీయులు చెప్పారు. మరో 28 శాతం మంది ఈ అసమానతలు మధ్యస్థ స్థాయిలో ఉన్నాయని అన్నారు. అసమానతలకు సంపన్నుల రాజకీయ ప్రభావమే కారణమని భారతీయుల్లో 79 శాతం మంది స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థను 72 శాతం మంది తప్పుపట్టారు. దేశంలో కొందరు బాగా కష్టించి పనిచేయడం, మరికొందరు చేయకపోవడం ఆర్థిక అసమానతలకు దారి తీస్తోందని 32 శాతం మంది అభిప్రాయపడ్డారు.

తొక్కిసలాటపై చంద్రబాబు హైడ్రామా

- మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తిరుపతిలో టోకెన్ల పంపిణీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో అసలైన బాధ్యులను వదలిపెట్టి మొక్కుబడి చర్యలు తీసుకున్నారని, ఈ విషయంలో సిఎం చంద్రబాబు చర్యలు హైడ్రామాను తలపిస్తున్నాయని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. గుంటూరులోని తన కార్యాలయంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. తొక్కిసలాటకు టిటిడి చైర్మన్, ఇఒ, జెఇఒ, జిల్లా ఎస్‌పి బాధ్యులైతే ఇద్దరు దిగువ స్థాయి అధికారులపై చర్యలు తీసుకుని చంద్రబాబు చేతులు దులుపుకొన్నారని విమర్శించారు. వైసిపి హయంలో చైర్మన్లుగా పనిచేసిన వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, మాజీ ఇఒ ధర్మారెడ్డి వంటి కీలక వ్యక్తులను భ్రష్టుపట్టించి జగన్‌ను దెబ్బకొట్టేందుకు చంద్రబాబు టిటిడి చైర్మన్, ఇఒ, జెఇఒ, తిరుపతి జిల్లా ఎస్‌పిని ప్రత్యేకంగా నియమించుకున్నారని తెలిపారు. సిఎం, డిప్యూటీ సిఎం పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. టిటిడి చైర్మన్, ఇఒ, జెఇఒ తీరును పవన్ కల్యాణ్ తప్పుపట్టగా చంద్రబాబు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కనీసం రెండు వేల మందిని అదుపు చేయలేని యంత్రాంగాన్ని పర్యవేక్షించే ఎస్‌పిపై మొక్కుబడిగా బదిలీ చేసి చేతులు దులుపుకొంటారా? అని ప్రశ్నించారు. కీలకమైన అధికారులను వదిలి డిఎస్‌పి, గోశాల డైరెక్టర్‌లను సస్పెండ్ పెద్ద హైడ్రామాకు తెరతీశారని ధ్వజమెత్తారు.

క్రికెట్ అన్ని ఫార్మాట్లకు వరుణ్ ఆరోన్ గుడ్‌బై

రాంచీ: జార్ఖండ్‌కు చెందిన టీమిండియా పేసర్ వరుణ్ ఆరోన్(35) అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. క్రికెట్ అన్ని ఫార్మాట్ల నుంచి వైదొలుగుతున్నట్లు ఇన్‌స్టాలో వెల్లడించాడు. 2025 విజయ్ హజారే వన్డే టోర్నమెంట్‌లో జార్ఖండ్ మ్యాచ్‌లు పూర్తయిన అనంతరం వరుణ్ తన నిర్ణయాన్ని ప్రకటించాడు. "గత 20ఏళ్లు క్రికెట్ ప్రపంచంగా జీవించా.. అపారమైన అనుభవం, కృతజ్ఞతతో స్వచ్ఛందంగా అన్ని ఫార్మాట్లనుంచి వైదొలుగుతున్నా.." అని పోస్ట్ చేశాడు. 2010-11 విజయ్ హజారే ట్రోఫీతో వెలుగులోకి వచ్చిన వరణ్.. గంటకు 150కి.మీ. వేగంతో బంతులు సంధించాడు. టీమిండియా తరఫున 9టెస్టులు, 9వన్డేల్లో 29 వికెట్లు తీశాడు. 2015 నవంబర్‌లో దక్షిణాఫ్రికాపై బెంగళూరులో చివరిసారిగా మ్యాచ్ ఆడాడు. లిస్ట్-ఎ క్రికెట్‌లో 88మ్యాచుల్లో 26.47 సగటుతో 141 వికెట్లు పడగొట్టాడు. 95 టి20ల్లో 93 వికెట్లు సాధించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) ఢిల్లీ డేర్‌డెవిల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ తరఫున ప్రాతినిధ్యం వహించాడు.

కెనడా ప్రధాని ట్రూడో స్థానంలో మార్చి 9న కొత్త నాయకుడి ఎన్నిక

- ప్రకటించిన లిబరల్ పార్టీ

ఒట్టావో : కెనడా ప్రధానిగా జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ట్రూడో నిర్ణయంతో కెనడా తదుపరి ప్రధాని ఎవరనేది ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలోనే లిబరల్ పార్టీ కీలక ప్రకటన చేసింది. మార్చి 9న ట్రూడో స్థానంలో కొత్త నాయకుడిని ఎన్నుకోనున్నట్లు ప్రకటించింది. 'లిబరల్ పార్టీ ఆఫ్ కెనడా మార్చి 9న కొత్త నాయకుడిని ఎన్నుకుంటుంది. 2025 ఎన్నికల్లో పోరాడి గెలిచేందుకు సిద్ధంగా ఉంది' అని ఆ పార్టీ అధ్యక్షుడు సచిత్ మెహ్రా ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కొత్త నాయకుడే ప్రధాని కానున్నారు. కెనడా ప్రధానమంత్రి పదవి నుంచి తప్పుకుంటానని జస్టిన్ ట్రూడో ప్రకటించడంతో కొత్త ప్రధాని ఎన్నికకై అధికార లిబరల్ పార్టీలో కసరత్తు జరుగుతున్నది. ప్రధాని రేసులో ఐదుగురి పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో ప్రధాన పోటీదారుగా భారత సంతతికి చెందిన అనితా ఆనంద్ (57) ఉన్నారు. ప్రస్తుతం ఆమె కెనడా రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అనిత తల్లిదండ్రులు భారత్ నుంచి కెనడాకు వలస వెళ్లారు. కెనడాలోని నోవా స్కోటియాలో జన్మించిన అనిత పొలిటికల్ స్టడీస్, న్యాయవిద్యను పూర్తి చేసి టొరంటో యూనివర్సిటీలో విద్యా బోధన చేశారు. ప్రధాని పదవికి ఆమె పేరును పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఆమెతోపాటు భారతీయ మూలాలు కలిగిన ఎంపీలు జార్జ్ చాహల్, చంద్ర ఆర్యతోపాటు ఉప ప్రధాని క్రిస్టియా ఫ్రీలాండ్, ఆర్థికవేత్త మార్క్ కార్నే, సైతం ఈ పదవికి పోటీ పడుతున్నారు.

రెచ్చిపోతున్న ట్రంప్ మద్దతుదారులు

- భారత్‌పై విషం చిమ్ముతూ ఎక్స్‌లో విద్వేష పోస్టులు
- భావోద్వేగాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు

వాషింగ్టన్ : త్వరలో అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న డొనాల్డ్ ట్రంప్ మద్దతుదారులు రెచ్చిపోతున్నారు. భారత్‌పై విషం చిమ్ముతూ ఎక్స్‌లో విద్వేష పోస్టులు పెడుతున్నారు. భావోద్వేగాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తున్నారు. గత సంవత్సరం చివరి వారాల్లో సామాజిక మాధ్యమం ఎక్స్‌లో భారత్‌కు వ్యతిరేకంగా విద్వేష ప్రచారం జరిగింది. ఈ ప్రచారానికి డొనాల్డ్ ట్రంప్ మద్దతుదారులు మరింతగా ఆజ్యం పోస్తున్నారు. వీరంతా హెచ్-1బీ వీసా కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తున్న వారే. భారత్‌పై విషం కక్కుతూ సాగుతున్న ఈ ప్రచారం వ్యవస్థీకృతంగా, ఓ పద్ధతి ప్రకారం జరుగుతుండడం గమనార్హం. ఎక్స్‌లో భారత్ వ్యతిరేక పోస్టుల సంఖ్య పెరుగుతోందని వాషింగ్టన్‌కు చెందిన సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ ఆర్గనైజ్డ్ హేట్ సంస్థ తెలిపింది. దీనికి సంబంధించిన నివేదికను గురువారం విడుదల చేశారు.

గత సంవత్సరం డిసెంబర్ 22, ఈ నెల 3వ తేదీ మధ్య భారత్‌కు వ్యతిరేకంగా పెట్టిన 128 పోస్టులను ఎక్కువ మంది వీక్షించారని, షేర్ చేశారని ఆ సంస్థ తెలియజేసింది. ఈ నెల 3వ తేదీ నాటికి ఈ పోస్టులను 138.54 మిలియన్ల మంది చూశారు. వీటిలో 36 పోస్టులకు సంబంధించి ఒక్కో దానిని పది లక్షల మందికి పైగా చూడడం జరిగింది. ఈ పోస్టులు 85 ఖాతాల నుండి వచ్చాయి. వీటిలో మూడో వంతు ప్రీమియర్ ఖాతాలే. భారత్‌కు వ్యతిరేకంగా వివాదాస్పద, విద్వేషపూరిత, చట్టవిరుద్ధ, సంచలనాత్మక పోస్టులు పెడుతున్నారు. ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమేమంటే ఈ పోస్టులు ఎక్స్ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నాయి. అయినప్పటికీ నేటికీ 125 పోస్టులు ఆ వేదికలో దర్శనమిస్తూనే ఉన్నాయి. వీటిలో ఎనిమిది పోస్టులను సమస్యాత్మకమైనవిగా చూపారు. నివేదికలో విశ్లేషించిన 85 పోస్టుల్లో కేవలం ఒక దానిని మాత్రమే తొలగించారు.

లారా పోస్ట్‌తో మొదలు

ట్రంప్ మద్దతుదారు లారా లూమర్ ఎక్స్‌లో భారతీయ అమెరికన్లను లక్ష్యంగా చేసుకొని పోస్ట్ పెట్టినప్పటి నుండీ విద్వేష ప్రచారం మొదలైంది. త్వరలో ఏర్పడబోయే ట్రంప్ ప్రభుత్వంలో ఏఐ సలహాదారుగా శ్రీరామ్ కృష్ణన్‌ను నియమించడంతో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. నైపుణ్యం కలిగిన సాంకేతిక సిబ్బందిని తయారు చేయడంలో అమెరికా విఫలమైందంటూ అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం పోటీపడిన వివేక్ రామస్వామి విమర్శించడం అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. ట్రంప్ మద్దతుదారుడు, ఎక్స్ వేదిక అధిపతి ఎలన్ మస్క్ హెచ్-1బీ వీసా కార్యక్రమాన్ని సమర్థించారు. ఆ కార్యక్రమం ద్వారానే తాను అమెరికా వచ్చానని గుర్తు చేశారు. ఈ పరిణామాలన్నీ భారత్ పట్ల విద్వేష ప్రచారానికి దోహదపడ్డాయి. జాత్యాహంకార, విద్వేష ప్రచారానికి అడ్డూ అదుపూ లేకుండా పోయింది.

ఇవేం పోస్టులు?

భారతీయులు శ్వేతజాతి ఉద్యోగుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నారంటూ 47 పోస్టుల్లో సెంటిమెంటును రగిల్చే ప్రయత్నం చేశారు. భారతీయుల్లో పరిశుభ్రత కన్పించదని, వారి మనసులు స్వచ్ఛమైనవి కావని 35 పోస్టులు విషం చిమ్మాయి. భారతీయులు బహిరంగ ప్రదేశాల్లో మల మూత్ర విసర్జన చేస్తారని, గో మూత్రాన్ని, ఆవు పేడను ఉపయోగిస్తారని పాతిక పోస్టుల్లో అవాకులూ చవాకులూ పేలారు. భారతీయులు పశ్చిమ దేశాల పౌరులు...ముఖ్యంగా అమెరికా వారితో పోలిస్తే నాసిరకంగా ఉంటారని కొన్ని పోస్టుల్లో సంధి ప్రేలాపనలు కన్పిస్తున్నాయి. శ్వేత జాతీయులతోనే కాకుండా ఇతర ఇమ్మిగ్రెంట్ ప్రజలతో పోల్చినా భారతీయుల్లో తెలివితేటలు తక్కువేనని కొన్ని పోస్టుల్లో వితండవాదం చేశారు. కొన్ని పోస్టులకు చిత్రాలు జోడించి వాటిలో మన దేశంలోని మురికివాడలను చూపారు. విద్వేష ప్రచారం కేవలం హిందువులను లక్ష్యంగా చేసుకొని సాగుతున్నది మాత్రమే కాదు...సిక్కు సమాజం సహా మొత్తం భారత సమాజం పైనే దాడి జరుగుతోంది.

కబళించిన మృత్యువు

- ఆగి ఉన్న లారీని ఢీకొన్న ప్రయివేటు బస్సు
- ఐదుగురు వలసకూలీలు మృతి
- సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలో ఘటన

ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన బస్సు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పొగమంచు, నిద్రమత్తు కారణంగా బస్సు.. టైర్ పంక్చర్ అయ్యి రోడ్డు పక్కన ఆగిన లారీని ఢీకొట్టడంతో ఐదుగురు కార్మికులు మృతిచెందారు. మరికొందరు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలోని ఐలాపురం స్టేజీ సమీపంలో హైదరాబాద్-ఖమ్మం జాతీయ రహదారి 365పై శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

ఒడిశా, బీహార్, బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి తెలంగాణలో వివిధ రకాల పనుల నిమిత్తం వందల మంది కార్మికులు ఉపాధి కోసం వస్తుంటారు. ఆ క్రమంలోనే ఒడిశా రాష్ట్రం గుప్తా ట్రావెల్స్‌కు చెందిన బస్సులో అక్కడి నౌపద, కలహండి, నవరంగ్‌పూర్, కొరాపుట్ ప్రాంతాల కూలీలు 32 మంది ఈనెల 9న మధ్యాహ్నం మూడు గంటలకు ఒక ఏజెన్సీ ద్వారా హైదరాబాద్‌కు బయలుదేరారు. ఖమ్మంలో బస్సు డ్రైవర్ మరొకరు అందుబాటులో లేకపోవడంతో సునీల్ గోరడా అనే వ్యక్తి ఒక్కడే నడుపుతున్నాడు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి కొవ్వూరు నుంచి సంగారెడ్డి జిల్లాలోని కోహిర్‌కు ఇసుక తీసుకెళ్తున్న లారీ సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండలం ఐలాపురంలోని అంగోత్ తండా వద్ద రాత్రి సమయంలో టైర్ పగలడంతో డ్రైవర్ మధు భాస్కర్ హైదరాబాద్ రోడ్డు పక్కకు ఆపాడు. ఎలాంటి సిగ్నల్ వేయకుండా, బోర్డులు పెట్టకుండా ఆపాడు. తెల్లవారుజాము మూడు గంటల సమయంలో పొగమంచు, నిద్రమత్తు కారణంగా వలస కూలీలతో వచ్చిన బస్సు లారీని గమనించకుండా వెనుక నుంచి ఢీకొట్టింది. ఆ సమయంలో కార్మికులందరూ నిద్రలో ఉన్నారు. రెప్పపాటులో కార్మికుల బతుకులు ఛిద్రమయ్యాయి. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు. హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరొకరు మృతిచెందారు. 18 మందికి గాయాలయ్యాయి. మృతుల్లో భార్యాభర్తలైన రూపు హరిజన్(51), సుల హరిజన్(46), మరో మహిళ సునామని హరిజన్(61), బస్సు డ్రైవర్ సునీల్ గోరడా(37), ప్రత్యుష్ ప్రభాత్ హరిజన్(17) ఉన్నారు. పింటూ బంజారా, రోహిత్‌కు తీవ్రగాయాలయ్యాయి. వారిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను 108లో సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఒడిశాకు చెందిన తల్లాడ లాభ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మహేశ్వర్ వెల్లడించారు.

చెల్లాచెదురు..

ప్రమాదం జరిగిన ప్రాంతంలో కార్మికుల రోదనలు మిన్నంటాయి. మృతదేహాలు చెల్లాచెదురయ్యాయి. చేతులు, కాళ్లు విరిగిపోయి రోడ్డు పక్కన పడిపోయాయి. మరణించిన ఓ వ్యక్తి కాలు రోడ్డు పక్కన పడి ఉంది. బస్సు నుజ్జునుజ్జు అయింది.

నిబంధనలు పాటించని ట్రావెల్స్ యాజమాన్యం

దూర ప్రాంతాలకు వెళ్లే బస్సులో ఇద్దరు డ్రైవర్లు, ఇద్దరు హెల్పర్లు ఉంటారు. ఒడిశా నుంచి బయలుదేరిన సమయం నుంచి మార్గమధ్యలో ఖమ్మం వద్ద ఒక డ్రైవర్, హెల్పర్ దిగిపోయి మరొక డ్రైవర్, హెల్పర్ డ్యూటీ చేయాలి. అలాంటిది ఖమ్మంలో డ్రైవర్ ఎక్కకపోవడంతో ఒకే డ్రైవర్ బస్సు నడిపాడు. నిద్రమత్తుకు పొగమంచు తోడవ్వడంతో ఐదుగురు ప్రాణం కోల్పోయారని తోటి కార్మికులు కన్నీటి పర్యంతమయ్యారు. ఖమ్మంలో డ్రైవర్ మారితే ఇంతటి ఘోర ప్రమాదం జరిగి ఉండేది కాదని బస్సులో ఉన్న వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

ఘటనాస్థలాన్ని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను స్థానికులు, పోలీసులను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాలను వారి స్వస్థలాలకు పంపే ఏర్పాట్లు చేసి జాతీయ రహదారిపై లారీలు, ఇతర వాహనాలు ఆపకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఎస్‌పి రవి, రూరల్ సిఐ రాజశేఖర్, ఎస్ఐ మహేశ్వర్, సిబ్బంది ప్రమాదానికి గురైన వాహనాలను భారీ క్రేన్ సాయంతో పక్కకు జరిపించారు.

బైక్‌ను ఢీకొట్టిన లారీ..

నర్సాపూర్ : బైక్‌ను లారీ ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు మృతిచెందారు. ఈ ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో శుక్రవారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శివంపేట్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్(26), అతని స్నేహితుడు నాగరాజు(25) కొంపల్లి వెళ్లి వస్తున్న క్రమంలో నర్సాపూర్ ఎన్జీవోస్ కాలనీ వద్ద హైదరాబాద్ నుంచి వస్తున్న లారీ బైకును బలంగా ఢీకొట్టింది. దీంతో అల్లీపూర్ గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్, నాగరాజు అక్కడికక్కడే మృతిచెందారు. దుర్గాప్రసాద్‌కు భార్య కూతురు, నాగరాజుకు భార్య, కుమార్తె ఉన్నారు.

ప్రభుత్వ వైఫల్యం వల్లే విషాదం : రోజా

ప్రజాశక్తి- విజయపురం నగరి : ప్రభుత్వ వైఫల్యం వల్లే తిరుపతిలో విషాదం చోటు చేసుకుందని, వెంటనే బాధ్యత వహించి ముఖ్యమంత్రి చంద్రబాబు రాజీనామా చేయాలని మాజీ మంత్రి, వైసిపి అధికార ప్రతినిధి ఆర్‌కె రోజా పేర్కొన్నారు. తిరుమల చరిత్రలో ఎన్నడూ లేని ఘోర విషాద ఘటనపై ఆమె స్పందించారు. ఆమె శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ తిరుమల వెంకటేశ్వర స్వామి వైకుంఠ ఏకాదశి దర్శనానికి వచ్చిన ఆరుగురు తొక్కిసలాటలో మరణించడం దురదష్టకరమన్నారు. ఈ మరణాలకు ముమ్మాటికీ సిఎం చంద్రబాబు, టిటిడి పాలకమండలిదే బాధ్యత వహించాలన్నారు. ప్రమాదం వల్ల ఈ మరణాలు సంభవించినట్లు ప్రభుత్వం చేతులు దులుపుకోవడం చంద్రబాబు అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. ఇవి ప్రభుత్వం చేసిన హత్యలే అని ఆరోపించారు. ప్రభుత్వం నియమించిన టిటిడి పాలక మండలి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. వైకుంఠ ఏకాదశి దర్శనాలకు టికెట్లకు వచ్చిన వారు చనిపోయిన సంఘటనలు ఇప్పటి వరకు టిటిడిలో లేదన్నారు. టిటిడి భక్తుల సేవను పక్కన పెట్టి...టిడిపి నేతల సేవలో తరిస్తోందన్నారు. ఉదయం నుండి టోకన్ల కోసం భక్తులు రోడ్ల మీద వేచివుంటే వారికి మంచినీళ్లు కూడా ఇవ్వలేదన్నారు.

ఫైల్ నెం.అడ్మిన్–12011(16)/11/2024–ఇ ఆఫీస్
భారత ప్రభుత్వం
ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ
డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీస్
సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్
(డ్రగ్స్ సెక్షన్)
****

హైదరాబాద్‌లోని సెంట్రల్ డ్రగ్స్ టెస్టింగ్ ల్యాబొరేటరీలో డిప్యుటేషన్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ.
2) మరిన్ని వివరాల కోసం దయచేసి మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్: https://mohfw.gov.in లేదా CDSCO వెబ్‌సైట్: https://cdsco.gov.in ని సందర్శించండి.

క్ర. సం.	పోస్ట్ పేరు	7వ సిపిసి ప్రకారం చెల్లింపు	పోస్టుల సంఖ్య	పోస్టు భర్తీ చేయబడు కార్యాలయం
1	జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్	7వ సిపిసి లో పే లెవల్ 8 (రూ. 47600–151100)	1 (ఒకటి)	సెంట్రల్ డ్రగ్స్ టెస్టింగ్ ల్యాబొరేటరీ, హైదరాబాద్
2	జూనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్	7వ సిపిసి లో పే లెవల్ 7 (రూ. 44900–142400)	1 (ఒకటి)	సెంట్రల్ డ్రగ్స్ టెస్టింగ్ ల్యాబొరేటరీ, హైదరాబాద్

(దిలీప్ కుమార్ రాజ్‌పుత్)
డైరెక్టర్ (అడ్మిన్)
సి.డి.ఎస్.సి.ఓ.హెడ్‌క్వార్టర్స్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్
ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ– 110002

CBC-17194/11/0019/2425

నేడు పోలవరం ప్రాజెక్టు సందర్శన

- రాజమహేంద్రవరం చేరుకున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

పోలవరం ప్రాజెక్టును కేంద్ర నీటివనరుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (2024–25) శనివారం పరిశీలించనుంది. కమిటీ చైర్‌పర్సన్ రాజీవ్ ప్రతాప్ రూడీ నేతృత్వంలోని కమిటీ శుక్రవారం సాయంత్రం తూర్పుగోదావరి జిల్లా మధురపూడి విమానాశ్రయానికి వచ్చింది. అక్కడ కమిటీకి రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్వాగతం పలికారు. అనంతరం కమిటీ సభ్యులను రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన విడిదికి తీసుకొచ్చారు. వారి వెంట ఇన్‌సి చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ఉన్నారు. శనివారం ఉదయం ఇక్కడ నుంచి బయలుదేరి పోలవరం ప్రాజెక్టు ప్రాంతానికి ఈ బృందం వెళ్తుందని కలెక్టర్ తెలిపారు. రాజ్యసభ సభ్యులు ఖీరు మహెూ, ధర్మశీల గుప్తా, లోక్‌సభ సభ్యులు రీషేర్‌సింగ్ ఘుబాయా, రోడ్మల్ నగర్, జోయంత బసుమతరీ, నారాయణ్ దాస్ అహిర్వార్, సంజ్ఞ జాతవ్, సాగర్ ఈశ్వర్ ఖండ్రే, విశాల్ (దాదా) ప్రకాష్బాపు పాటిల్, మోహితే–పాటిల్ ధైర్యశీల్ రాజ్‌సిన్హ ఈ కమిటీలో ఉన్నారు.

2,300 కేజీల పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి- బలిజిపేట (పార్వతీపురం మన్యం జిల్లా)

పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలం జనార్ధనవలస వద్ద 2300 కేజీల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. శ్రీకాకుళం విజిలెన్స్ ఎస్‌పి బి.ప్రసాదరావుకు అందిన ముందస్తు సమాచారం మేరకు మండలంలోని జనార్ధనవలస నుంచి రేషన్ బియాన్ని అక్రమంగా ఒడిశాకు తరలిస్తున్న బొలేరా వాహనాన్ని పట్టుకున్నారు. ఈ వాహనం, బియ్యం యజమాని అయిన వంగర మండలం లక్ష్మీంపేటకు చెందిన ఆవు చిన్నంనాయుడుపై 6ఎ, క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఎస్ఐ బి.రామ్మోహనరావు తెలిపారు. ఈ దాడుల్లో స్థానిక సిఎస్‌డిటి ఎన్.రమేష్, విజిలెన్స్ సిబ్బంది పురుషోత్తం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్నకేంద్రమంత్రి, తదితరులు

ఆర్థిక ప్రయోజనాలు కాపాడడంలో రెవెన్యూ సర్వీస్ అధికారుల పాత్ర కీలకం

- కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి
- అట్టహాసంగా 74వ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్

ప్రజాశక్తి-పెనుకొండ (అనంతపురం)

దేశ ఆర్థిక ప్రయోజనాలను కాపాడడంలో భారతీయ రెవెన్యూ సర్వీస్ (కస్టమ్స్,పరోక్ష పన్నులు) అధికారుల పాత్ర కీలకమైనదని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్‌చౌదరి అన్నారు. అనంతపురం జిల్లా గోరంట్ల సమీపంలోని పాలసముద్రం వద్ద ఉన్న నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ (నాసెన్)లో శిక్షణ పొందిన భారతీయ రెవెన్యూ సర్వీస్ (కస్టమ్స్, పరోక్ష పన్నులు) అధికారుల 74వ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్‌ను శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ బ్యాచ్‌లో 25 మంది పురుషులు, పది మంది మహిళలతో కలిసి మొత్తం 35 మంది అధికారులు ఉన్నారు. శుక్రవారం నిర్వహించిన ఈ పరేడ్‌కు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ (సిబిఐసి) చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ , సిబిఐసి బోర్డు మెంబర్లు శశాంక్ ప్రియ, యోగేంద్ర గార్గే, నాసిన్ ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ గైగొంగ్డిన్ పన్మయి, సిబిఐసి సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పంకజ్ చౌదరి మాట్లాడుతూ.. వాణిజ్యాన్ని సులభతరం చేయడంలో, భారత ఆర్థిక వ్యవస్థను పరిరక్షించడంలో కీలక బాధ్యతలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్న అధికారులను అభినందించారు. ఆర్థిక పురోగతి, సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా ప్రభుత్వ విజన్ వికసిత్ భారత్‌ను ముందుకు తీసుకెళ్లగలరన్న విశ్వాసం వ్యక్తం చేశారు. శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బంగారు పతకాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టిఎస్. చేతన్, ఎస్‌పి రత్న, డిఎస్‌పి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయాన్ని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో కేంద్రమంత్రిని సత్కరించారు.

ప్రసవ వేదన

- డోలీలో గిరిజన గర్భిణి
- మార్గం మధ్యలో డెలివరీ

ప్రజాశక్తి- శృంగవరపుకోట (విజయనగరం జిల్లా)

ప్రపంచమంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) గురించి మాట్లాడుకుంటోంది. చంద్రుడిపైనా మన దేశం ఎప్పుడో కాలుమోపింది. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో అసాధ్యాలెన్నో సుసాధ్యమవుతున్నాయి. అయినా, పాలకుల పుణ్యమా! అని గిరిజనానికి డోలీ మోతలకు మోక్షం లభించడం లేదు. 'అమ్మ'తనానికి ఎంతో వేదన తప్పడం లేదు. అలాంటి సంఘటనే విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. శృంగవరపుకోట పంచాయతీ రేగపుణ్యగిరి గ్రామానికి చెందిన సీదరి శాంతికి గురువారం రాత్రి 11 సమయంలో పురిటి నొప్పులు వచ్చాయి. ఎస్.కోట పట్టణ కేంద్రానికి తొమ్మిది కిలోమీటర్ల దూరం కొండలపై ఉన్న ఆ గ్రామానికి రహదారి సౌకర్యం లేదు. శాంతి భర్త శివ తోటి గిరిజనుల సాయంతో డోలి కట్టి, రాత్రి ఒంటిగంట సమయానికి పుణ్యగిరి దేవస్థానం టికెట్ కౌంటర్ వద్దకు ఆమెను తీసుకొచ్చారు. శాంతికి పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో మరో గిరిజన మహిళ డెలివరీ చేయించింది. 2.30 గంటల సమయంలో 108 వాహనం రావడంతో అందులో శృంగవరపుకోట ఏరియా ఆస్పత్రికి తల్లి, బిడ్డను తరలించారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

'ఉక్కు'పై టిడిపి కూటమి స్పష్టమైన వైఖరి ప్రకటించాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

మాట్లాడుతున్న ఆదినారాయణ

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రయివేటీకరణపై టిడిపి కూటమి పాలకులు స్పష్టమైన వైఖరి ప్రకటించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1429వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరంలో స్టీల్ ఎల్ఎంఎం, డబ్ల్యుఆర్ఎం -1, ఎంఎంఎస్ఎం, డబ్ల్యుఆర్ఎం - 2, ఎస్‌బిఎం, ఎస్‌టిఎం విభాగాల ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆదినారాయణ మాట్లాడుతూ ఉక్కు కర్మాగారాన్ని కాపాడతామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన టిడిపి కూటమి నేతలు నేడు నోరు మెదకపోవడం దారుణమన్నారు. ఉక్కు పరిరక్షణ కోసం వామపక్ష పార్టీల నేతలు, కార్యకర్తలు అలుపెరగని పోరాటం చేస్తున్నారని తెలిపారు. రానున్న కాలంలో ఉక్కు పరిరక్షణ పోరాటాన్ని ప్రజా ఉద్యమంగా మలిచి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. దీక్షల్లో నాయకులు ఎన్.రామారావు, వైటి.దాస్, డి.దేముడు, జి.ఆనంద్, డి.రమేష్, ఎంకెవి.రాజేశ్వరరావు, సన్యాసిరావు, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు .

పన్నుల వాటా రూ.7 వేల కోట్లు విడుదల

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులుగా రూ.7,002.52 కోట్లు శుక్రవారం విడుదలయ్యాయి. దేశ వ్యాప్తంగా రూ.1.73 లక్షల కోట్లు కేటాయించగా, అందులో రాష్ట్రానికి ఈ మొత్తం వచ్చింది. 2024 డిసెంబర్ నెలకు ఈ నిధులు కేటాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ తెలిపింది. ప్రస్తుతం లోటుతో ఇబ్బందులు పడుతున్న ఖజానాకు ఈ నిధులు కొంతమేరకు ఊరట నివ్వనున్నాయి.

Chola
Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు : "చోలా క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు.వి.క. ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600032 తమిళనాడు, ఇండియా.
శాఖా కార్యాలయం : 1వ మరియు 4వ అంతస్తు, శాంతి ప్లాజా, డో.నం.59-14-2ఎ, గాయత్రి నగర్, బెంజ్ సర్కిల్, విజయవాడ - 520008.

రూల్ 8(1) క్రింద స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారు అయిన మెసర్స్.చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ఇందు తదుపరి 'చట్టం'గా పిలువబడును క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలు, ఎవరి పేర్లయితే కాలం (సి)లో సూచించిన తేదిన దిగువ కాలం (బి) లో పేర్కొన్న పేర్లగల రుణగ్రహీతలకు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా కాలం (డి)లో గుర్తించిన బకాయి మొత్తాలును దానిపై వడ్డీతోసహా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు దాని క్రింద రూపొందించిన రూల్స్ యొక్క రూల్ 9తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమంచిన అధికారాలను వినియోగించుకొని కాలం (ఎఫ్)లో పేర్కొన్న సదరు తేదీలపై ఇందు దిగువ కాలం (ఇ)లో వివరించిన కంపెనీతో తాకట్టుపెట్టబడిన ఆస్తులను **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, దిగువ కాలం (ఇ)లో పేర్కొన్న ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు అట్టి లావాదేవీలును కాలం (డి)లో పేర్కొన్న మొత్తాలును వడ్డీ మరియు ఇతర చార్జీలతోపాటు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** కు చెల్లించుటకులోబడి లావాదేవీలు జరుపుకొనుట ఉంటుంది. రుణగ్రహీతలు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది. మొత్తం బకాయితో పాటు అన్నీ ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో అమ్మకం నోటీసుకు ముందు చెల్లించవలెను.

క్ర సం.	రుణగ్రహీత పేరు మరియు చిరునామా మరియు రుణ ఖాతా నం.	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనతా తేది
[A]	[B]	[C]	[D]	[E]
1	**లోన్ అకౌంట్ నం.: X0HEVIJ00002066510** కిరణ్ కుమార్ పొట్లూరి (దరఖాస్తుదారు), డో.నం.6-140, నిడమానూరు, ఆంజనేయస్వామి గుడి వద్ద, విజయవాడ, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్–521104. **నాగమణి పొట్లూరి (సహ దరఖాస్తుదారు)**, డో.నం.6–140, నిడమానూరు, ఆంజనేయ స్వామి గుడి వద్ద, విజయవాడ, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్–521104. **ప్రశాంత్ కుమార్ పొట్లూరి (సహ దరఖాస్తుదారు)**, డో.నం. 6–140, నిడమానూరు, ఆంజనేయ స్వామి గుడి వద్ద, విజయవాడ, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్–521104. **వెంకటరావు పొట్లూరి (సహ దరఖాస్తుదారు)**, డో.నం.6–140, నిడమానూరు, ఆంజనేయ స్వామి గుడి వద్ద, విజయవాడ, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్–521104. **కిరణ్ లెడ్ సప్లయర్స్ (సహ దరఖాస్తుదారు)**, డో.నం.48–19–63/2, శ్రీ రామచంద్ర నగర్, మహానాడు రోడ్డు, విజయవాడ, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్–520005.	09-10-2024	09-10-2024 నాటికి రూ.20,31,144/– మరియు దానిపై వడ్డీ.	08-01-2025

స్థిరాస్తుల వివరణ : నిడమానూరు గ్రామ పంచాయతీ, పోరంకి రోడ్డు వద్ద ఉన్న ఆ ఆస్తి మొత్తం ఇంటి బేరింగ్ డో.నం.6–140, మూల్యాంకనం నం.767, ఆర్.ఎస్.నం.159/4, స్థలం కొలత 206.00 చ.గ.లు.తో బిల్డప్ ఏరియా కొలత 172.24 చ.అ.లు. మరియు స్థలం **హద్దులు** : **ఉత్తరం** : తోటకూర నాగేశ్వరరావు ఆస్తి, **దక్షిణం** : పంచాయతీ బజారు, **తూర్పు** : ఏలప్రోలు నాగేశ్వరరావు ఆస్తి, **పడమర** : తోటకూర సత్యనారాయణ ఆస్తి.

తేది : 11-01-2025
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
మెసర్స్.చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

డిసిబి బ్యాంక్
నమోదిత కార్యాలయం : డిసిబి బ్యాంక్ లిమిటెడ్, 6వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్‌సుల బిజినస్ పార్క్, సేనాపతి బాపత్ మార్గ్, లోవర్ పారెల్, ముంబై-400013.
రీటైల్ అసెట్ కలెక్షన్ డిపార్టుమెంట్ : డిసిబి బ్యాంక్ లిమిటెడ్, 8-2-120/84, 2వ అంతస్తు, జ్యోతి మ్యాజెస్టిక్, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500 034.

ఇ-వేలం విక్రయ నోటీసు
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) క్రింద

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ (9)తో చదువుతూ రూల్ 8(6) నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు

సాధారణ ప్రజలు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులకు నోటీసు ఇవ్వడమేమనగా దిగువ పేర్కొన్న ఆస్తి **డిసిబి బ్యాంక్ లిమిటెడ్**కు తాకట్టుపెట్టబడినది, బ్యాంక్ అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 యొక్క నిబంధన క్రింద స్వాధీనపరుచుకోవడమైనది. దిగువ పేర్కొన్న వివరాల ప్రకారం క్రింద పేర్కొన్న బకాయి మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలు ఇతరత్రముల తిరిగిరాబట్టుకొనుటకు **"ఏది ఎక్కడ ఉందో" మరియు "ఆ పద్ధతి ప్రకారం" "ఏది ఎక్కడ ఉందో ఆ విధంగా"** ప్రాతిపదికన ప్రాతిపదికన టెండర్ కం బహిరంగ ఇ-వేలం ద్వారా ఆస్తి అమ్మబడును.

క్ర సం.	రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు, హామీదారుల పేరు	బకాయి మొత్తం () నాటికి	రిజర్వు ధర (రూ.)	ఇఎమ్‌డి (రూ.)	ఇ వేలం తేది మరియు సమయం	స్వాధీనతా విధానం
1.	శ్రీ అప్పారావు పిల్ల (రుణగ్రహీత), 2. శ్రీమతి పిల్ల రామలక్ష్మి (సహ రుణగ్రహీత), 3. పిల్ల అప్పలస్వామి (సహ రుణగ్రహీత), 4. పిల్ల సన్నాయమ్మ (సహ రుణగ్రహీత)	Rs. 35,32,486/- (As of 12.11.2024)	Rs. 17,10,000/-	Rs.1,71,000/-	25th Jan 2025 11.30 AM	భౌతికం

ప్రజాశక్తి-అమరావతి : డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఎంపిగా ఉండగా పోలీసులు కొట్టారంటూ చేసిన ఫిర్యాదు మేరకు గుంటూరు, నగరపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో గుంటూరు ప్రభుత్వాస్పత్రి అప్పటి సూపరింటెండెంట్ నీలం ప్రభావతికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ప్రభావతి పై ఉన్న కేసులో ప్రాథమిక ఆధారాలున్నాయని చెప్పింది. ఈ నేపథ్యంలో ఆమెకు ముందస్తు బెయిల్ మంజూరు చేయలేమని జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ తీర్పు చెప్పారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)

E PROCUREMENT TENDER NOTICE

S. No.	NIT No. & Name of Work	Estimated Amount
1.	NIT No.MAU61-ADMN0SD(VI)/3/2025-IFR1, Dt.09.01.2025 Name of Work: "Request for proposal (RFP) for Engaging 3rd Party Independent Quality control Agency for Engineering Works in Social Development i.e., Augmentation of Drinking water supply and Construction of roads in Capital city 29 villages	Rs. 11.06 Lakhs
	The bid can be downloaded on AP e-procurement portal from 11.01.2025 to 16.01.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 16.01.2025 up to 15.00 Hrs, Technical bid opening 16.01.2025 @16.00Hrs.	
2.	NIT No. MAU61-ADMN0SD(VI)/4/2025-IFR1, Dt. 09.01.2025. Name of Work: "Construction of New Railing at North side of Krishnayapalem Bridge and Providing BT approach to Both sides of Krishnayapalem Bridge Amaravathi Capital City Area"	Rs. 9,80,000/-
	The bid can be downloaded on AP e-procurement portal from 11.01.2025 to 18.01.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 18.01.2025 up to 15.00 Hrs, Technical bid opening 18.01.2025 @ 16.00 Hrs.	

For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

Sd/- Commissioner, APCRDA, Vijayawada

నిర్లక్ష్యం వల్లే తొక్కిసలాట

- టిడిపి ఎమ్మెల్సీ అనురాధ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అధికారుల నిర్లక్ష్యంతో తిరుపతిలో సంఘటన జరగడం పట్ల టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విచారం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులతో ప్రధాన మంత్రి శంకుస్థాపన సమయంలోనే ఈ సంఘటన జరగడం బాధాకరమన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి ఘటనకు బాధ్యులైన ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసి ముగ్గురు అధికారులపై బదిలీ వేటువేసిందని చెప్పారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్రకు ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పరామర్శ పేరుతో జగన్, ఆయన అనుచరులు, మాజీ మంత్రి రోజా.. ప్రజలను ఇబ్బంది పెట్టడానికి వెళ్లారా? అని ప్రశ్నించారు.

అర్జీలు స్వీకరించిన పల్లా శ్రీనివాస్, కొనకళ్ల

టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎపిఎస్‌ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణ.. అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఉద్యోగాలు కల్పించాలని పలువురు, ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని మరికొందరు, భూ సమస్యలను పరిష్కరించాలని మరికొందరు అర్జీలు ఇచ్చారు. కడప జిల్లా డిఇఒ మీనాక్షి అసంబద్ధ, అనుచిత వైఖరితో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆ జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక సభ్యులు ఫిర్యాదు చేశారు.

ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ

కీసర టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ

ప్రజాశక్తి - కంచికచర్ల (ఎన్‌టిఆర్ జిల్లా)

ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర టోల్ ప్లాజా వద్ద శుక్రవారం నుండే వాహనాల రద్దీ పెరిగింది. సంక్రాంతి పండుగకు మూడు రోజుల ముందే సెలవులు ఇవ్వడం, శని, ఆదివారాలు సెలవు కావడంతో హైదరాబాద్, తెలంగాణాలోని ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన ఆంధ్ర ప్రాంత ప్రజలు తమ కుటుంబ సభ్యులు, బంధువులతో సహా తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో కీసర టోల్ ప్లాజా వద్ద కార్ల రద్దీ పెరిగింది. రద్దీ నేపథ్యంలో హైదరాబాద్ - విజయవాడ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. ఈ నెల 14వ తేదీ వరకు హైదరాబాద్ నుండి విజయవాడ వైపు లక్షలాది మంది విజయవాడ వైపుగా వెళ్లే అవకాశం ఉంది.

इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD

మిడ్ కార్పొరేట్ బ్రాంచి - గుంటూరు
డి.నెం.10-1-1, 2వ ఫ్లోర్, 1వ లైను, సాంబశివపేట, నాజ్ సెంటర్, గుంటూరు-522001. ఫోన్: 0863-2222612 / 2222613, Email: MCB.GUNTUR@indianbank.co.in

స్వాధీనతా ప్రకటన [రూల్-8(1) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **ఋణగ్రహీత / డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు: 1) మెస్సర్స్ కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఋణగ్రహీత/తనఖాదారు), 2) శ్రీ లంకా రఘురామిరెడ్డి (మేనేజింగ్ డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 3) శ్రీమతి లంకా దుర్గాదేవి (డైరెక్టర్ / హామీదారు), 4) శ్రీ పఠాన్ జాఫర్ ఖాన్ (డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 5) శ్రీమతి సంకటి శివ పార్వతీ (డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 6) శ్రీమతి వజ్రాల వీరమ్మ (డైరెక్టర్ / హామీదారు / తనఖాదారు), 7) శ్రీ సంకటి దినేష్‌రెడ్డి (హామీదారు / తనఖాదారు), 8) శ్రీ సంకటి సుబ్బారెడ్డి (హామీదారు / తనఖాదారు), 9) శ్రీ సంకటి అమర్‌నాద్‌రెడ్డి (హామీదారు / తనఖాదారు), 10) శ్రీ లంకా ఆదినారాయణరెడ్డి (హామీదారు / తనఖాదారు)** వార్ల నుండి MCB **గుంటూరు** బ్రాంచి వారికి **29-06-2024** తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం బకాయి **రూ.60,42,27,850/- (అక్షరాల అరవై కోట్ల నలభై రెండు లక్షల ఇరవై ఏడు వేల ఎనిమిది వందల యాభై రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీతో సహా** నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ **ది.29.06.2024 న డిమాండ్ నోటీసు జారీ చేసినారు.**

పైన పేర్కొన్న ఋణగ్రహీతలు / డైరెక్టర్లు / హామీదారులు / తనఖాదారులు నోటీసులో పేర్కొన్న బకాయిసొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతలకు / డైరెక్టర్లకు / హామీదారులకు / తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి సెక్షన్ 13(4) ననుసరించి రూల్ 8 & 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన **ఆస్తిని 6 జనవరి 2025 న స్వాధీనం చేసుకున్నారు.**

సాధారణ ప్రజానీకాన్ని, ముఖ్యముగా ఋణగ్రహీతలకు / డైరెక్టర్లకు / హామీదారులకు / తనఖాదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితోఎవ్వరు ఎట్టిలావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలైనను **03-01-2025** తేదీనాటికి చెల్లించవలసిన మొత్తం బకాయి **రూ.60,31,51,717/- (అక్షరాల అరవై కోట్ల ముప్పై ఒక్క లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల పదిహేడు రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వ్యయాలు** మొ॥నవి ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జికి లోబడి ఉంటాయి. **"సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతకు విన్నవించటమైనది".**

గమనిక: సాంకేతిక కారణాల వల్ల ది.04-11-2024, 07-11-2024 మరియు 08-11-2024 తేదీనాటి స్వాధీనం ప్రకటనలను ఉపసంహరించుకోవడమైనది. SARFAESI చట్టం కింద ప్రొసీడింగ్‌తో సహా చట్టబద్ధంగా కొనసాగే బ్యాంకుల హక్కుకు ఎటువంటి భంగం కలిగించదని దయచేసి గమనించగలరు.

స్థిరాస్తి యొక్క వివరములు

ఆస్తి వివరణ

ఐటమ్ నెం.1: నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, ఎడ్లపాడు మండలం, తిమ్మాపురం గ్రామపంచాయతీ & గ్రామము, డి.నెం.210 నందు య॥ 6.90 సెంట్లలో **మెస్సర్స్ కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరునగల** య॥ 2.86 సెంట్లు మరియు 500 చ॥లింకులకు సమానమైనది లేదా 1.555 హెక్టార్లు లేదా 13842.5 చ॥గ॥ల స్థలము మరియు అందులోని స్పిన్నింగ్ మిల్ ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఐటమ్ నెం.2 కు చెందిన స్థలము & రావిక్రింది లక్ష్మీ శ్రీనివాసరావుకు చెందిన స్థలము లిమిట్; **దక్షిణం:** గట్టా రాంబాబుకు చెందిన స్థలము లిమిట్; **పడమర:** జక్కా రత్నారావు నుండి కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ చేత కొనుగోలు చేసిన ఆస్తి; **ఉత్తరం:** జి.పి.ఇండస్ట్రీస్ చేత అమ్మిన స్థలము.

ఐటమ్ నెం.2: నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, ఎడ్లపాడు మండలం, తిమ్మాపురం గ్రామపంచాయతీ & గ్రామము, డి.నెం.211-ఎ నందు య॥ 3.22 సెంట్లలో **మెస్సర్స్ కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరునగల** య॥ 0.53 సెంట్లు కు సమానమైనది లేదా 0.214 హెక్టార్లు లేదా 2565 చ॥గ॥ల స్థలము మరియు అందులోని స్పిన్నింగ్ మిల్ ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** జాతీయ రహదారి నెం.5 రోడ్డు స్థలము (జి.టి.రోడ్డు) లిమిట్; **దక్షిణం:** రావిక్రింది లక్ష్మీ శ్రీనివాసరావుకు చెందిన స్థలము లిమిట్; **పడమర:** ఐటమ్ నెం.1కు చెందిన స్థలము; **ఉత్తరం:** జి.పి.ఇండస్ట్రీస్ చేత అమ్మిన స్థలము.

ఐటమ్ నెం.3: నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, ఎడ్లపాడు మండలం, తిమ్మాపురం గ్రామపంచాయతీ & గ్రామము, డి.నెం.210 నందు య॥ 6.90 సెంట్లలో **మెస్సర్స్ కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరునగల** య॥ 3.45 సెంట్లు కు సమానమైనది లేదా 1.393 హెక్టార్లు లేదా 16698 చ॥గ॥ల స్థలము మరియు అందులోని స్పిన్నింగ్ మిల్ ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** సాధు సాంబశివరావు మరియు గట్టా రాంబాబుకు చెందిన స్థలము లిమిట్; **తిరిగి ఉత్తరం:** గట్టా రాంబాబుకు చెందిన స్థలము; **తిరిగి తూర్పు:** తిరిగి డిటో స్థలము; **పడమర:** కొండూరి వెంకటేశ్వర్లుకు చెందిన స్థలము; **ఉత్తరం:** జి.పి.ఇండస్ట్రీస్ చేత అమ్మిన స్థలము; **దక్షిణం:** మద్ది వెంకటేశ్వరరావుకు చెందిన స్థలము.

ఐటమ్ నెం.4: గుంటూరు జిల్లా (ఇప్పుడు పల్నాడు జిల్లా), నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, ఎడ్లపాడు మండలం, తిమ్మాపురం గ్రామపంచాయతీ & గ్రామము, డి.నెం.210 నందు య॥ 6.90 సెంట్లు మరియు డి.నెం.212/సి నందు య॥ 0.25 సెంట్లు వెరశి ఒకటే స్థలముగా య॥ 7.15 సెంట్లులో **మెస్సర్స్ కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరునగల** 3360.41 చ॥గ॥ లేదా 2822.74 చ॥మీ॥ల స్థలము మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ స్టాఫ్ క్వార్టర్స్ అందలి అన్ని అనుబంధాలతో సహా యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** గ్రాండ్ ట్రంక్ రోడ్డు లిమిట్; **దక్షిణం:** మద్ది వెంకటేశ్వరరావుకు చెందిన స్థలము మొ॥; **పడమర:** రావి సాంబయ్యకు చెందిన స్థలము; **తిరిగి దక్షిణం:** డిటో స్థలము; **తిరిగి పడమర:** డిటో స్థలము; **ఉత్తరం:** 8 లింకుల వెడల్పుగల నడక మార్గము స్థలము మరియు వాటర్ లిఫ్ట్ ఇరిగేషన్ సదుపాయం. **గమనిక: పైన పేర్కొన్న ఐటమ్ నెం.1, ఐటమ్ నెం.2, ఐటమ్ నెం.3 మరియు ఐటమ్ నెం.4 లోని ఆస్తులు అన్ని ఒకదానికొకటి ప్రక్కనే ఉన్నందున ఒకే ఆస్తిగా SARFAESI చట్టం క్రింద స్వాధీనం చేసుకోవడమైనది.**

ఆస్తి వివరణ

నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపల్ బ్లాక్ నెం.10, పురుషోత్తపట్నం గ్రామము, సమీప డోర్ నెం. 10-105, డి.నెం.79 నందు **శ్రీ పఠాన్ జాఫర్ ఖాన్ పేరునగల** 427.5 చ॥గ॥ సమానమైన లేదా 351.1 చ॥మీ॥ విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.9 ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** యస్‌కె.మౌలాలి & సత్తార్‌కు చెందిన స్థలము లిమిట్ 52.0 అ॥; **దక్షిణం:** యస్‌కె.నాబి సాహెబ్‌కు చెందిన స్థలము లిమిట్ 74.0 అ॥; **పడమర:** 30 అ॥ వెడల్పుగల రోడ్డు లిమిట్ 52.0 అ॥; **ఉత్తరం:** సయ్యద్ గాలిబ్ బీ చేత అమ్మిన స్థలము లిమిట్ 74.0 అ॥.

ఆస్తి వివరణ

నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామము ఏరియా, సమీప డోర్ నెం.7-252/2, సర్వే నెం.514/ఎ నందు య॥ 0.15 సెంట్లు 189 చ॥లింకులలో **శ్రీ పఠాన్ జాఫర్ ఖాన్ పేరునగల** య॥ 0.07 సెంట్లు, 594 చ॥లింకులకు సమానమైన 367.57 చ॥గ॥ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** చల్లగుండ్ల సుబ్బయ్యకు చెందిన స్థలము లిమిట్ 83 లింకులు; **దక్షిణం:** మార్కెట్ యార్డ్‌కు చెందిన స్థలము లిమిట్ 183 లింకులు; **పడమర:** తోట వీరాంజనేయులు చేత అమ్మిన స్థలము లిమిట్ 83 లింకులు; **ఉత్తరం:** కొయ్యలగుంట మల్లిఖార్జునరావు చేత అమ్మిన స్థలము లిమిట్ 183 లింకులు.

ఆస్తి వివరణ

నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపల్ బ్లాక్ నెం.9, పురుషోత్తపట్నం గ్రామము, సమీప డోర్ నెం.9-477, డి.నెం. 10, చిలకలూరిపేట మునిసిపల్ అప్రూవ్డ్ యల్.పి.నెం.132/82 నందు **శ్రీమతి వజ్రాల వీరమ్మ పేరునగల** 265.78 చ॥గ॥ లేదా 223.26 చ॥మీ॥ విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.11 ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** 10 మీ॥ వెడల్పుగల బజారు లిమిట్ 12-20 మీ॥; **దక్షిణం:** మెట్టు పాపిరెడ్డికి చెందిన ఫ్లాట్ నెం.12 స్థలము లిమిట్ 18.30 మీ॥; **పడమర:** గల్లా శ్రీనివాసరావుకు చెందిన ఫ్లాట్ లిమిట్ 12-20 మీ॥; **ఉత్తరం:** పెమ్మసాని ఆంజనేయులుకు చెందిన ఫ్లాట్ నెం.10 స్థలము 18.30 మీ॥.

ఆస్తి వివరణ

ఐటమ్ నెం.1: నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపల్ బ్లాక్ నెం.9, పురుషోత్తపట్నం గ్రామము, సమీప డోర్ నెం.9-473/2, డి.నెం. 10 నందు 262 చ॥గ॥లలో పడమర దిశలో రిజిష్టర్డ్ బహుమతి దస్తావేజు నెం.313/2004 ద్వారా శ్రీ లంకా ఆదినారాయణకు 87.04 చ॥గ॥ బహుమతిగా ఇవ్వగా మిగిలిన **శ్రీ యల్.రఘురామిరెడ్డి పేరునగల** 174.96 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** సుబ్బారెడ్డికి చెందిన స్థలము లిమిట్; **దక్షిణం:** బి.అంజిరెడ్డికి చెందిన స్థలము లిమిట్ మొ॥; **పడమర:** లంకా ఆదినారాయణకు చెందిన స్థలము లిమిట్; **ఉత్తరం:** జాయింట్ బజారు లిమిట్.

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా (ఇప్పుడు పల్నాడు జిల్లా), నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటీ, పురుషోత్తపట్నం బ్లాక్ నెం.9, డోర్ నెం. 9-475, డి.నెం. 10, సి.ఆర్.కాలనీ, 2వ లైనులో **శ్రీ యల్.రఘురామిరెడ్డి పేరునగల** 174.09 చ॥గ॥ (146.23 చ॥మీ॥) విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ ఇంటి ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** సంకటి సుబ్బారెడ్డికి చెందిన స్థలము లిమిట్ 71.94 అ॥; **దక్షిణం:** బైకా నాగిరెడ్డి ఇల్లు లిమిట్ 21.78 అ॥; **పడమర:** యల్.రఘురామిరెడ్డి స్థలము లిమిట్ 71.94 అ॥; **ఉత్తరం:** బజారు లిమిట్ 21.78 అ॥. **గమనిక:-** పైన పేర్కొనబడిన ఐటమ్ నెం.1 & ఐటమ్ నెం.2 షెడ్యూలు స్థలములు ఒకటే స్థలముగా మరియు అందులో ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్, ఫస్ట్ & సెకండ్ ఫ్లోర్ భవనము.

ఆస్తి వివరణ

ఐటమ్ నెం.1: నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపల్ బ్లాక్ నెం.9, పురుషోత్తపట్నం గ్రామము, సమీప డోర్ నెం. 9-473/1, డి.నెం. 10 నందు య॥ 13.92 సెంట్లలో **శ్రీ లంకా ఆదినారాయణ రెడ్డి పేరునగల** 262 చ॥గ॥ లేదా 220.08 చ॥మీ॥ స్థలము మరియు అందలి ఇంటికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** మిగిలి స్థలము లిమిట్ 109 లింకులు; **దక్షిణం:** కె.పుల్లారెడ్డికి చెందిన స్థలము లిమిట్ 49 1/2 లింకులు; **పడమర:** బజారు లిమిట్ 109 లింకులు; **ఉత్తరం:** జాయింట్ బజారు లిమిట్ 49 1/2 లింకులు.

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా (ఇప్పుడు పల్నాడు జిల్లా), నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటీ, పురుషోత్తపట్నం, బ్లాక్ నెం.9, డి.నెం. 10, డోర్ నెం.9-475, సి.ఆర్.కాలనీ, 2వ లైనులో **లంకా ఆదినారాయణ రెడ్డి పేరునగల** 87.04 చ॥గ॥ (74.11 చ॥మీ॥) విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ ఇంటి ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** యల్.రఘురామిరెడ్డికి చెందిన స్థలము లిమిట్ 71.94 అ॥; **దక్షిణం:** బైకా అంజిరెడ్డి మొ॥ స్థలము లిమిట్ 10.89 అ॥; **పడమర:** యల్.ఆదినారాయణరెడ్డి స్థలము లిమిట్ 71.94 అ॥; **ఉత్తరం:** బజారు లిమిట్ 10.89 అ॥. **గమనిక:-** పైన పేర్కొనబడిన ఐటమ్ నెం.1 మరియు ఐటమ్ నెం.2 షెడ్యూలు స్థలములు ఒకటే స్థలముగా మరియు ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్, ఫస్ట్ & సెకండ్ ఫ్లోర్ భవనము.

ఆస్తి వివరణ

ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా (ఇప్పుడు పల్నాడు జిల్లా), నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటీ, పురుషోత్తపట్నం, బ్లాక్ నెం.9, డి.నెం. 10, డోర్ నెం.9-475, సి.ఆర్.కాలనీ, 2వ లైనులో **సంకటి సుబ్బారెడ్డి పేరునగల** 87.91 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ఇంటికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ఎగ్జిక్యూటెంట్ యొక్క మిగిలిన స్థలము 71.94 అ॥; **దక్షిణం:** బైకా నాగిరెడ్డి మొ॥ స్థలము లిమిట్ 49 1/2 అ॥; **పడమర:** క్లయిమెంట్ స్థలము లిమిట్ 71.94 అ॥; **ఉత్తరం:** బజారు లిమిట్ 21.78 అ॥.

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటీ, పురుషోత్తపట్నం, బ్లాక్ నెం.9, డి.నెం.10, డోర్ నెం.9-475, సి.ఆర్.కాలనీ, 2వ లైనులో **సంకటి సుబ్బారెడ్డి పేరునగల** 261.14 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ ఇంటి ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** పిన్నిటి శ్రీనాథరావు యొక్క ఆస్తి మరియు ఈ ఆస్తికి మధ్యలోని ఉమ్మడి గోడ లిమిట్ 71.94 అ॥; **దక్షిణం:** బైకా నాగిరెడ్డి మొ॥ స్థలము లిమిట్ 32.67 అ॥; **పడమర:** క్లయిమెంట్ స్థలము లిమిట్ 71.94 అ॥; **ఉత్తరం:** బజారు లిమిట్ 32.67 అ॥. **గమనిక:-** పైన పేర్కొనబడిన ఐటమ్ నెం.1 మరియు ఐటమ్ నెం.2 షెడ్యూలు స్థలములలో ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్, ఫస్ట్ & సెకండ్ ఫ్లోర్ భవనము.

ఆస్తి వివరణ

నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపల్ బ్లాక్ నెం.10, పురుషోత్తపట్నం గ్రామము, డి.నెం. 15/1 & 15/2, సమీప డోర్ నెం.10-365 నందు **సంకటి దినేష్‌రెడ్డి పేరునగల** 968 చ॥గ॥ లేదా 809.24 చ॥మీ॥ విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.7 ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** వేముల కోటేశ్వరరావుకు చెందిన ఫ్లాట్ నెం.6 స్థలము లిమిట్ 93 అ॥; **దక్షిణం:** 33 అ॥ వెడల్పుగల రోడ్డు లిమిట్ 99 అ॥; **పడమర:** వేముల కోటేశ్వరరావుకు చెందిన ఫ్లాట్ నెం.8 స్థలము లిమిట్ 90 అ॥; **ఉత్తరం:** తియ్యగూర వెంకటేశ్వరరెడ్డికి చెందిన స్థలము లిమిట్ 99.09 అ॥.

ఆస్తి వివరణ

నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపల్ బ్లాక్ నెం.10, పురుషోత్తపట్నం గ్రామము, డి.నెం. 15/1 & 15/2, సమీప డోర్ నెం.10-365 నందు **సంకటి అమర్‌నాథ్‌రెడ్డి పేరునగల** 968 చ॥గ॥ లేదా 809.24 చ॥మీ॥ విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.9 ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** వేముల కోటేశ్వరరావుకు చెందిన ఫ్లాట్ నెం.8 స్థలము లిమిట్ 87.00 అ॥; **దక్షిణం:** 33 అ॥ వెడల్పుగల రోడ్డు లిమిట్ 106.00 అ॥; **పడమర:** వేముల కోటేశ్వరరావుకు చెందిన ఫ్లాట్ నెం.10 స్థలము మరియు చుండి తిరుపతయ్యకు చెందిన ఫ్లాట్ నెం.11 స్థలము లిమిట్ 84.00 అ॥; **ఉత్తరం:** తియ్యగూర వెంకటేశ్వరరెడ్డికి చెందిన స్థలము లిమిట్ 107.00 అ॥.

హైపోథికేటెడ్ ఆస్తులు / ఇతర ఆస్తుల యొక్క వివరములు

సెక్యూరిటీ యొక్క స్వభావం	వివరణ
ప్రాథమికం	**మెస్సర్స్ కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన** తనఖావుంచిన కాటన్ లింట్ యొక్క స్టాక్, WIP, కాటన్ యార్న్ యొక్క FG, స్టోర్స్ మరియు స్పేర్స్ మరియు బుక్ డెట్స్ మొ, రవాణాలోని గూడ్స్. **ఫ్యాక్టరీ యొక్క చిరునామా:** యస్.నెం. 210-211A, యన్‌హెచ్-5, తిమ్మాపురం, ఎడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522233.
ప్లాంట్ మరియు మెషినరీ	**మెస్సర్స్ కల్పతరువు స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన** తనఖావుంచిన ప్లాంట్ మరియు మెషినరీ, స్పేర్స్ మరియు ఇతర ఆస్తులు (ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ కలుపుకొని), ఎక్వైర్డ్ (ఇప్పటికేవున్న & భవిష్యత్తులో). **ఫ్యాక్టరీ యొక్క చిరునామా:** యస్.నెం. 210-211A, యన్‌హెచ్-5, తిమ్మాపురం, ఎడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522233.

తేది: **06.01.2025**, ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

BEFORE THE RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr. & 1st Floor, Sri Narayana Bhawan, D.No.31-31-21,
Sai Baba Street, Daba Gardens, Visakhapatnam-530020

O.A No.1002 / 2024

Between: UNION BANK OF INDIA represented by its Branch Manager, Ibrahimpatnam, Krishna District ---Applicant/Bank
And :
Mrs. Pattan Farjana
Mr. Pattan Mahaboob Khan ---Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

Defendants 2 & 3

1) Mrs. Pattan Farjana (Borrower), W/o. Pattan Nazeer, D.No.18-13-39/A, Sayyad Khan Street, Chinna Bazar, Guntur, Guntur Dist, Andhra Pradesh.
2) Mr. Pattan Mahaboob Khan (Co-Applicant), S/o. Sherkhan Pathan, D.No.22-6/1, Masjid Street, West Ibrahimpatnam Mandal, Kondapally Muncipality, NTR Dist, Andhra Pradesh - 521228.

WHEREAS the Applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against the above defendants for the recovery of loan amount together with current and future intrest,costs and other reliefs.The above mentioned defendant/s are therefore hereby directed to appear before this Tribunal in person or through an advocate or duly authorized agent, in support of your defense to show cause on 27-01-2025 at 10.30 A.M as to why relief's prayed for should not be granted.
Take notice that in case of default the application will be heard and determind in your absence.
Given under my hand and the seal of this tribunal on this the day of 6th January 2024 at Visakapatnam.

SIGNATURE OF THE OFFICER AUTHORISED TO ISSUE SUMMONS

BEFORE THE RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr. & 1st Floor, Sri Narayana Bhawan, D.No.31-31-21,
Sai Baba Street, Daba Gardens, Visakhapatnam-530020

O.A No.1001 / 2024

Between: UNION BANK OF INDIA (Erstwhile Andhra Bank) represented by its Branch Manager, Ibrahimpatnam Branch, Opposite Security Colony, VTPS Main Road, Krishna District, Andhra Pradesh-521456 ---Applicant/Bank
And :
M/s. RK Granites Rep by its Propritrix
Mrs. SHaik Shamsad Begum
Mr. Shaik Karimullah ---Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

Defendants 1 to 3

1) M/s. RK Granites Rep by its Proprietrix : Ms. Shaik Shamsad Begum W/o. Karimullah, H.No. 20-79, ibrahimpatnam, West Ibrahimpatnam Mandal, Krishna District, Andhra Pradesh-521456.
2) Mrs. Shaik Shamsad Begum W/o. Karimullah, H.No. 20-79, ibrahimpatnam, West Ibrahimpatnam Mandal, Krishna District, Andhra Pradesh-521456.
3) Mr. Shaik Karimullah (Gurantor), H.No. 20-79, ibrahimpatnam, West Ibrahimpatnam Mandal, Krishna District, Andhra Pradesh-521456.

WHEREAS the Applicant/Bank has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against the above defendants for the recovery of loan amount together with current and future intrest,cost and other reliefs.The above mentioned defendant/s are therefore hereby directed to appear before this Tribunal in person or through an advocate or duty authorized agent, in support of your defense to show cause on 27-01-2025 at 10.30 A.M as to why relief's prayed for should not be granted.
Take notice that in case of default the application will be heard and determind in your absence.
Given under my hand and the seal of this tribunal on this the day of 6th January 2024 at Visakapatnam.

SIGNATURE OF THE OFFICER AUTHORISED TO ISSUE SUMMONS

HDFC BANK We understand your world

రిజిష్టర్డ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబాయి-400013.
బ్రాంచ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్, # 50-96-5, ప్లాటు నెం.175, సీతమ్మధార, పాత ఎస్‌బిహెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

డిమాండ్ నోటీసు

HDFC/DFSO/0301/1 తేది. 03.01.2025

టు,
1) మెస్సర్స్ మహవీర్ ఇంపెక్స్ (ఋణగ్రహీత), ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీమతి భవాని పసుపులేటి, డి.నెం.19-83/1, 2వ అంతస్తు, మహాత్మ గాంధీ హోల్‌సేట్ మార్కెట్ యార్డ్ దగ్గర, గొల్లపూడి గ్రామం, విజయవాడ-520012.
2) శ్రీ చిన్నారావు పసుపులేటి (హామీదారు), డోర్ నెం.8-672, శ్రీనివాస్ నగర్, తాడిగడప, పెనమలూరు, విజయవాడ-521137.
3) శ్రీమతి భవానీ పసుపులేటి (మేనేజింగ్ పార్ట్‌నర్), డోర్ నెం.8-672, శ్రీనివాస్ నగర్, తాడిగడప, పెనమలూరు, విజయవాడ-521137.
4) శ్రీ రాంబాబు బొడ్డు (పార్ట్‌నర్), బ్లాక్ 25 ఎఫ్-7, Jnnurm కాలనీ, కొత్త పరదేశిపాలెం, విశాఖపట్నం-531163.
5) శ్రీ ముత్తుస్వామి మురుగేశన్ (పార్ట్‌నర్), డోర్ నెం.1-69/6, గణేష్ నగర్, పెందుర్తి, విశాఖపట్నం-531173.
శ్రీ/శ్రీమతి,

విషయం : సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ యొక్క సెక్షన్ 13(2) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ - 2002 (సర్ఫేసి యాక్ట్ - 2002) ప్రకారం జారీ చేయబడిన నోటీసు

మీ కోరిక ప్రకారం **హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్** వారు క్యాష్ క్రెడిట్ ఋణ సౌకర్యం కల్పించినారని మీకు తెలియును. దిగువ తెలిపిన సదరు ఋణం కొరకు వివిధ పత్రములను సెక్యూరిటీ క్రింద బకాయి చెల్లించుట కొరకు మీరు అమలు చేసినారు. నెం.1 గా ఉన్న మీ పేరున బ్యాంకు వారు మంజూరు చేసిన సదరు ఋణ వివరములు దిగువ తెలుపబడినవి.

వ.నెం.	సౌకర్యం యొక్క స్వభావం	పరిధి (లక్షల్లో)	తేది. 31.12.2024 నాటికి బకాయి మొత్తం
1)	CASH CREDIT (A/c No.50200072330226)	300.00 లక్షలు	రూ. 3,08,31,909.43
	మొత్తం	300.00 లక్షలు	రూ. 3,08,31,909.43

ఈ పై ఋణసౌకర్యము పొందుటకు, మీరు అనేక భద్రత పత్రములను, హామీతో కూడిన దస్తావేజులను, ఇతర భద్రతా పత్రములను మరియు నిల్వల తాకట్టు, పుస్తక జమలు మరియు భద్రతా ఆసక్తితో కూడిన ఈ క్రింది షెడ్యూలులో వివరముగా చెప్పిన సమాన నిష్పత్తితో ఆస్తులను తనఖా ఉంచినారు.

మీచే పొందబడిన ఋణసౌకర్యము ఖాతా సక్రమముగా నిర్వహించబడక మీలో నెం.1 వారు ఋణమొత్తము మరియు వడ్డీ సకాలములో చెల్లింపక, విఫలమైనారు. కనుక మీ ఋణఖాతా **తేది. 27.09.2024 న** ఆర్‌బిఐ వారి నిబంధనల ప్రకారం నిరర్ధక ఆస్తిగా వర్గీకరించటమైనది.

కనుక బ్యాంక్ వారు బకాయి మొత్తములను తిరిగి పొందుటకై ఋణగ్రహీతగా మీలో నెం.1, ప్రిన్సిపల్ ఋణగ్రహీత చిరునామాదారుడు 3,4 & 5 ఇందులో పార్ట్‌నర్స్, చిరునామాదారుడు 2, అందరూ కలిసిగాని, లేక విడివిడిగా కాని **తేది. 31.12.2024** నాటికి (చెల్లించవలసిన) బకాయి మొత్తములను పూర్తిగా **రూ. 3,08,31,906.43 పై (అక్షరాల మూడు కోట్ల ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల తొమ్మిది వందల ఆరు రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే)** మరియు భవిష్య వడ్డీతో కలిపి చెల్లించవలసిందిగా కోరటమైనది.

సర్ఫేసి చట్టం 2002 నందలి నిబంధనల ద్వారా ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంటు) రూల్స్ 2002 ద్వారా ఈ దిగువ సంతకందారుడు బ్యాంకు వారిచే అధీకృత అధికారిగా నియమించబడినారు.

సదరు చట్టం సెక్షన్ 13(2) ద్వారా సంక్రమించిన అధికారములతో మీరు అందరు కలిసిగాని లేక విడివిడిగా కాని బ్యాంక్ వారికి చెల్లించవలసిన ఋణ మొత్తములను **తేది. 31.12.2024 నాటికి రూ. 3,08,31,906.43 పై (అక్షరాల మూడు కోట్ల ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల తొమ్మిది వందల ఆరు రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే)** చెల్లించవలసిన మరియు భవిష్యవడ్డీ, కాస్ట్స్ మరియు అన్ని ఇతర ఖర్చులు, ఈ ప్రకటన అందిన 60 రోజులలోగా చెల్లించవలెను. అట్లు చెల్లించని ఎడల, సదరు చట్టం సెక్షన్ 13(4) ప్రకారం ఈ దిగువ తెల్పిన ఆస్తుల పై తదుపరి చర్యలు తీసికొనగలరు.

సదరు చట్టంలో గల సెక్షన్ 13(13) ప్రకారం మీరు అమ్మకం / లీజు లేదా ఇతర విధములుగానూ నోటీసులోని తనఖాలో ఉన్న సెక్యూర్డు ఆస్తులను గాని అందలి భాగములు గాని ఏవిధముగానూ బ్యాంకు వారి వ్రాత పూర్వక అనుమతి లేనిదే బదిలీ చేయరాదు.

సదరు చట్టంలో గల సెక్షన్ 13(6) ప్రకారం బ్యాంకు వారికి సంక్రమించిన అధికారములతో ఈ సెక్యూర్డ్ ఎసెట్స్‌పై పూర్తి హక్కులు, బదిలీ హక్కులతో సహా కలిగి ఉన్నది. బ్యాంకు వారిచే జరుపబడే అన్ని బదిలీలు, చర్యలు ఆస్తి యజమానిచే చేయబడినవిగా భావించవలెను. ఇందుమూలముగా మీరు ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజులలోగా అన్ని ఋణ మొత్తములను మరియు అట్టి వసూలు కొరకు అగు అన్ని ఖర్చులు, కాస్ట్స్ మరియు ఛార్జీలు పూర్తిగా చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు పై చట్టము ప్రకారము తదుపరి చర్యలు తీసుకొనగలరు. అయిననూ బ్యాంకు వారి పూర్తి బకాయి మొత్తములు వసూలు కాని యెడల చట్ట ప్రకారం మీపై మరియు హామీదారుల పై తగు చర్యలు తీసుకొనగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇతర చట్టబద్ధ / చర్యల ప్రకారం ఇతర చట్ట బద్ధంగా ప్రస్తుతం అమలులో ఉన్న నియమముల ప్రకారంగా అనుకూలమైన చర్యలు బ్యాంకు వారు తీసుకొనుటకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీచేయబడినది. సదరు చట్టం ప్రకారం మీరు సదరు ఆదేశములకు విరుద్ధము / ఏదేని నిరోధము విరుద్ధంగా ప్రవర్తించుట నేరముగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఆస్తుల వివరములు

షెడ్యూల్-ఎ : విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం సబ్-రిజిస్ట్రార్ యొక్క అధికార పరిధి, విశాఖపట్నం-530047, చినముషిడివాడ గ్రామం & పంచాయితీ, గణేష్ నగర్, వార్డు నెం.70, అసెస్‌మెంట్ నెం.1086421385, డి.నెం.1-69/6, సర్వే నెం.113/34 నందు విస్తీర్ణం ఎకరా 0.84 సెంట్లు లేదా 3930.8 చ॥గ॥లులోని ఖాళీ భూమి ఆస్తి **(దస్తావేజు నెం.1279/1981, తేది.02.03.1981, దస్తావేజు హోల్డర్ పేరు : శ్రీ మదుర ముత్తుస్వామి, తండ్రి. వీరన్ గారి పేరున కలదు).** దస్తావేజు ప్రకారం హద్దులు : **ఉత్తరం :** క్వారీ రోడ్డు, **దక్షిణం :** పెందుర్తి అప్పలస్వామి గారి ఆస్తి, **తూర్పు :** పెద్దాడ రాములమ్మ గారి ఆస్తి, **పడమర :** మింది పాపయ్య గారి ఆస్తి.
షెడ్యూల్-డి : అందరి పార్ట్‌నర్స్ & ఆస్తి యజమానులు యొక్క వ్యక్తిగత హామీదారు, పుస్తక ఋణములు & రావలసినవి మరియు నిల్వలు.

స్థలం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లి.,

HDFC BANK We understand your world

రిజిష్టర్డ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబాయి-400013.
బ్రాంచ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్, # 50-96-5, ప్లాటు నెం.175, సీతమ్మధార, పాత ఎస్‌బిహెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

డిమాండ్ నోటీసు

HDFC/DFSO/0301/1 తేది. 03.01.2025

టు,
1) మెస్సర్స్ సూర్య తేజ ఎంటర్‌ప్రైజెస్ (ఋణగ్రహీత), ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ రమణారావు దేవిశెట్టి, షాప్ నెం.113, విష్ణు ప్రియ కమర్షియల్ కాంప్లెక్స్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003.
2) శ్రీ రమణారావు దేవిశెట్టి (పార్ట్‌నర్), డి.నెం.31-8-59, ఫ్లాట్ నెం.403, లక్ష్మీ శ్రీరామ్ నివాస్, అల్లిపురం, విశాఖపట్నం-530004.
3) శ్రీ వెంకటేశ్వరమ్మ నక్కాల (పార్ట్‌నర్), డి.నెం.8-21, బొంతపాడు, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522017.
శ్రీ/శ్రీమతి,

విషయం : సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ యొక్క సెక్షన్ 13(2) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ - 2002 (సర్ఫేసి యాక్ట్ - 2002) ప్రకారం జారీ చేయబడిన నోటీసు

మీ కోరిక ప్రకారం **హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్** వారు క్యాష్ క్రెడిట్ ఋణ సౌకర్యం కల్పించినారని మీకు తెలియును. దిగువ తెలిపిన సదరు ఋణం కొరకు వివిధ పత్రములను సెక్యూరిటీ క్రింద బకాయి చెల్లించుట కొరకు మీరు అమలు చేసినారు. నెం.1 గా ఉన్న మీ పేరున బ్యాంకు వారు మంజూరు చేసిన సదరు ఋణ వివరములు దిగువ తెలుపబడినవి.

వ.నెం.	సౌకర్యం యొక్క స్వభావం	పరిధి (లక్షల్లో)	తేది. 31.12.2024 నాటికి బకాయి మొత్తం
1)	CASH CREDIT (A/c No.50200078362938)	280.00 లక్షలు	రూ. 2,87,99,622.52
	మొత్తం	280.00 లక్షలు	రూ. 2,87,99,622.52

ఈ పై ఋణసౌకర్యము పొందుటకు, మీరు అనేక భద్రత పత్రములను, హామీతో కూడిన దస్తావేజులను, ఇతర భద్రతా పత్రములను మరియు నిల్వల తాకట్టు, పుస్తక జమలు మరియు భద్రతా ఆసక్తితో కూడిన ఈ క్రింది షెడ్యూలులో వివరముగా చెప్పిన సమాన నిష్పత్తితో ఆస్తులను తనఖా ఉంచినారు.

మీచే పొందబడిన ఋణసౌకర్యము ఖాతా సక్రమముగా నిర్వహించబడక మీలో నెం.1 వారు ఋణమొత్తము మరియు వడ్డీ సకాలములో చెల్లింపక, విఫలమైనారు. కనుక మీ ఋణఖాతా **తేది. 31.10.2024 న** ఆర్‌బిఐ వారి నిబంధనల ప్రకారం నిరర్ధక ఆస్తిగా వర్గీకరించటమైనది.

కనుక బ్యాంక్ వారు బకాయి మొత్తములను తిరిగి పొందుటకై ఋణగ్రహీతగా మీలో నెం.1, ప్రాతినిధ్యం వహిస్తున్న చిరునామాదారుడు 2 ఇందులో మేనేజింగ్ పార్ట్‌నర్, చిరునామాదారుడు 3, ఇందులో పార్ట్‌నర్ నెం.2 తనఖాదారు అందరూ కలిసిగాని, లేక విడివిడిగా కాని **తేది. 31.12.2024** నాటికి (చెల్లించవలసిన) బకాయి మొత్తములను పూర్తిగా **రూ. 2,87,99,622.52 పై (అక్షరాల రెండు కోట్ల ఎనభై ఏడు లక్షల తొంభై తొమ్మిది వేల ఆరు వందల ఇరవై రెండు రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే)** మరియు భవిష్య వడ్డీతో కలిపి చెల్లించవలసిందిగా కోరటమైనది.

సర్ఫేసి చట్టం 2002 నందలి నిబంధనల ద్వారా ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంటు) రూల్స్ 2002 ద్వారా ఈ దిగువ సంతకందారుడు బ్యాంకు వారిచే అధీకృత అధికారిగా నియమించబడినారు.

సదరు చట్టం సెక్షన్ 13(2) ద్వారా సంక్రమించిన అధికారములతో మీరు అందరు కలిసిగాని లేక విడివిడిగా కాని బ్యాంక్ వారికి చెల్లించవలసిన ఋణ మొత్తములను **తేది. 31.12.2024 నాటికి రూ. 2,87,99,622.52 పై (అక్షరాల రెండు కోట్ల ఎనభై ఏడు లక్షల తొంభై తొమ్మిది వేల ఆరు వందల ఇరవై రెండు రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే)** చెల్లించవలసిన మరియు భవిష్యవడ్డీ, కాస్ట్స్ మరియు అన్ని ఇతర ఖర్చులు, ఈ ప్రకటన అందిన 60 రోజులలోగా చెల్లించవలెను. అట్లు చెల్లించని ఎడల, సదరు చట్టం సెక్షన్ 13(4) ప్రకారం ఈ దిగువ తెల్పిన ఆస్తుల పై తదుపరి చర్యలు తీసికొనగలరు.

సదరు చట్టంలో గల సెక్షన్ 13(13) ప్రకారం మీరు అమ్మకం / లీజు లేదా ఇతర విధములుగానూ నోటీసులోని తనఖాలో ఉన్న సెక్యూర్డు ఆస్తులను గాని అందలి భాగములు గాని ఏవిధముగానూ బ్యాంకు వారి వ్రాత పూర్వక అనుమతి లేనిదే బదిలీ చేయరాదు.

సదరు చట్టంలో గల సెక్షన్ 13(6) ప్రకారం బ్యాంకు వారికి సంక్రమించిన అధికారములతో ఈ సెక్యూర్డ్ ఎసెట్స్‌పై పూర్తి హక్కులు, బదిలీ హక్కులతో సహా కలిగి ఉన్నది. బ్యాంకు వారిచే జరుపబడే అన్ని బదిలీలు, చర్యలు ఆస్తి యజమానిచే చేయబడినవిగా భావించవలెను. ఇందుమూలముగా మీరు ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజులలోగా అన్ని ఋణ మొత్తములను మరియు అట్టి వసూలు కొరకు అగు అన్ని ఖర్చులు, కాస్ట్స్ మరియు ఛార్జీలు పూర్తిగా చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు పై చట్టము ప్రకారము తదుపరి చర్యలు తీసుకొనగలరు. అయిననూ బ్యాంకు వారి పూర్తి బకాయి మొత్తములు వసూలు కాని యెడల చట్ట ప్రకారం మీపై మరియు హామీదారుల పై తగు చర్యలు తీసుకొనగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇతర చట్టబద్ధ / చర్యల ప్రకారం ఇతర చట్ట బద్ధంగా ప్రస్తుతం అమలులో ఉన్న నియమముల ప్రకారంగా అనుకూలమైన చర్యలు బ్యాంకు వారు తీసుకొనుటకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీచేయబడినది. సదరు చట్టం ప్రకారం మీరు సదరు ఆదేశములకు విరుద్ధము / ఏదేని నిరోధము విరుద్ధంగా ప్రవర్తించుట నేరముగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఆస్తుల వివరములు

షెడ్యూల్-ఎ : విజయనగరం జెఎస్‌ఆర్‌ఓ, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, ఒంటిటాడి అగ్రహారం తాలూకా, వార్డు నెం.8, బ్లాక్ నెం.32, సర్వే నెం.39-12, ఖాతా నెం.289 నందు విస్తీర్ణం 2371.60 చ॥గ॥లు లేదా 1517.04 చ॥మీ॥లులోని 0.49 సెంట్లు అనగా 1806 చ॥గ॥లులోని కమర్షియల్ ఆస్తి **హద్దులు : (దస్తావేజు నెం.1271/2023, తేది.24.02.2023, విస్తీర్ణం 1806 చ॥గ॥లు, దస్తావేజు హోల్డర్ పేరు : శ్రీ దేవిశెట్టి రామారావు, తండ్రి. గోవింద రావు)** దస్తావేజు ప్రకారం హద్దులు : **ఉత్తరం :** 30 అ॥ల రోడ్డు, **దక్షిణం :** ఖాళీ భూమి, **తూర్పు :** 30 అ॥ల రోడ్డు, **పడమర :** య.మానుల ఆస్తి.
షెడ్యూల్-డి : అందరి పార్ట్‌నర్స్ & ఆస్తి యజమానులు యొక్క వ్యక్తిగత హామీదారు, పుస్తక ఋణములు & రావలసినవి మరియు నిల్వలు.

స్థలం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లి.,

చిన్నారి

JEEVANA జీవన the family

సంక్రాంతి.. చిన్నా, పెద్దా సందోహాల సంబరం. భోగిమంటలు, పిండివంటలు, రంగవల్లుల సవ్వడి. బొమ్మల కొలువులు, చెరకు గడలు, కోడిపందేలు, ఎడ్ల పందేలు, తిరునాళ్ల సందళ్లతో ఏ ఊరుకాఊరు సంసిద్ధమవుతున్నాయి. ఇతర పండగలకి ఊరు వెళ్లినా, వెళ్లకపోయినా, సంక్రాంతికి మాత్రం ఊరెళ్లాల్సిందేనని ఏడాదంతా ఎదురుచూసే పండుగ ఇది. సెలవుల్లో ఎంచక్కా అమ్మమ్మ, నానమ్మ ఊర్లు వెళ్దామని సంబరపడిపోయే పిల్లలు... చిన్ననాటి తలపులతో ఊరి మీదికి మళ్లిన జ్ఞాపకాలతో పెద్దలు... ఎవరి వీలుని బట్టి వాళ్లు గ్రామాలకు పయనమయ్యే సమయం ఇది. ఊరెళ్లటం అందరికీ సందడే కానీ, ప్రయాణాల వేళ జాగ్రత్తలు పాటించాలి.

సంక్రాంతి సందడి

హేమంత రుతువు వచ్చింది
సంక్రాంతి సందడి తెచ్చింది
పల్లెకు వెలుగు వచ్చింది
ఇంటింటా సందడి తెచ్చింది

మగువలు వేసే ముత్యాల ముగ్గులు
అందం వచ్చెను పల్లె లోగిళ్ళు
విరబూసిన చామంతులు
ఇంతులు... పూబంతులు

బుడబుక్కల వారి చప్పళ్ళు
గంగిరెద్దుల ఆటపాటలు
హరిదాసు కీర్తనలు
పగటి వేషగాళ్ల సందడులు
పిట్టలదొర చమత్కారాలు
గాలిపటాల కేరింతలు

భోగిమంటల భోగభాగ్యాలు
పిండి వంటల సువాసనలు
అమ్మలక్కల ఆప్యాయతలు
రైతుల ఇంట పాడిపంటలు

పండగంటే సరదాలు
కోడిపందాలు సంగిడి ఆటలు
బంధువులతో విందు భోజనాలు
కొత్త అల్లుళ్ల పరవశాలు

భోగి సంక్రాంతి కనుమ
తెలుగింటి శోభల మహిమ

– మొర్రి గోపి, కవిటి,
శ్రీకాకుళం జిల్లా,
88978 82202

సంక్రాంతి!

సంక్రాంతి పండగ వచ్చింది
సెలవులు మెండుగా తెచ్చింది
పంట దిగుబడి ఇంటికి చేరు
రైతు ముఖాల్లో కాంతులు చూడు

కొత్త అల్లుళ్ల సందడులు
కొంటె మరదళ్ళ అల్లర్లు

చల్లదనం చుట్టూ ముట్టింది
భోగి మంటలేద్దాం రారండి

గంగిరెద్దుల విన్యాసం
రంగవల్లుల వైభోగం

కొత్త బట్టల ఆనందం
పిల్లలందరికి ఆహ్లాదం

పిండి వంటల ఘుమ ఘుమలు
కోడి పందేల సందడులు

గాలిపటాలను ఎగరేద్దాం
ఆకాశంలో హాయిగా విహరిద్దాం!

– ఏడుకొండలు కళ్ళేపల్లి,
మచిలీపట్నం,
94908 32338.

నేను గీసిన బొమ్మ



పి.లాస్య,
1వ తరగతి,
సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీషుమీడియం స్కూల్,
చినకాకాని.

దాసరి క్రాంతి,
2వ తరగతి,
గుణదల,
విజయవాడ.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సంక్రాంతికి ఊరెళ్తున్నారా?

సెలవులు కావడంతో ఊళ్లు వెళ్లే జనాలతో రైల్వేస్టేషన్లు, బస్సు స్టేషన్లు కిక్కిరిసి పోతున్నాయి. పిల్లలతో, పెద్దలతో ప్రయాణాలు చేసేవాళ్లుముందస్తు ప్రణాళికలు వేసుకోవాలి.

ప్రయాణాల వేళ, అనవసరమైన వాటికి బయటికి వెళ్లొద్దు. ప్రయాణాల్లో వసతులుండే ప్రాంతాల గురించి ముందుగానే తెలుసుకోవాలి. మార్గమధ్యంలో చూడాల్సిన పర్యాటక, చారిత్రక ప్రదేశాలని ముందుగానే బుక్ చేసుకోవాలి. పిల్లలతో ప్రయాణించే వాళ్లు లగేజీలో పాడవ్వని ఆహార పదార్థాలను కచ్చితంగా తీసుకెళ్లాలి.

అదనపు అవసరాలు

ఫోన్‌తోపాటు ఛార్జరు, అదనపు బ్యాటరీ, పవర్‌బ్యాంకులు తప్పనిసరిగా తీసుకెళ్లాలి. లగేజీ బ్యాగుతో పాటు ఖాళీ బ్యాగు ఒకటి ప్యాక్ చేసుకోవాలి. తేలికపాటి, లోపల ఎక్కువ స్థలం ఉండే బ్యాగులు ఉత్తమం. రాత్రుళ్లు ప్రయాణించే వాళ్లు స్వెట్టర్లు తప్పనిసరిగా ధరించాలి. రగ్గులు, దుప్పట్లు, మఫ్లర్లు తీసుకెళ్లేవారు సాధ్యమైనంతవరకు తేలికపాటివి ఉపయోగించాలి. పట్టణాలు, నగరాల కన్నా గ్రామాల్లో చలి ఎక్కువగా ఉంటుంది. చలికి పిల్లలకు జలుబు, దగ్గు, విరేచనాలు సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. కాబట్టి డాక్టర్ సలహా మేరకు అవసరమైన ఔషధాలు వెంట తీసుకెళ్లాలి. టీ, కాఫీ వంటి వాటికి ఫ్లాస్క్‌తోపాటు సాసర్, కప్పులు ఉంటే మంచిది.

ఈ జాగ్రత్తలు తీసుకోండి

కాలనీలు, అపార్ట్‌మెంట్ల నుండి పండక్కి దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు ఇవ్వడం మంచిది. లేదా మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీకు బాగా నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మేలు. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం మంచిది కాదు. ద్విచక్ర వాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి. బీరువా తాళాలను వెంటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాల ప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి. ఎప్పటికప్పుడు వాటిని తీసుకెళ్లమని పక్కవారికి చెప్పడం మేలు.

విలువైన వస్తువులు

విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం ఉత్తమం. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఆన్లైన్‌లో ఎప్పటికప్పుడు చెక్‌చేసుకోవాలి.

సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇళ్లల్లో, చీకటి ప్రదేశాలు, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇళ్లల్లో దొంగలు పడే అవకశాలు ఎక్కువ. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి. అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

సొంతవాహనదారులు

సొంతవాహనాలు, ద్విచక్ర వాహనంలో వెళ్లేవారు పొద్దునే ప్రయాణాలు చేయకపోవడం మంచిది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఉదయం పొగమంచు అధికంగా ఉంటోంది. దీని వల్ల రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఎక్కువ. కాబట్టి పొగమంచు తగ్గిన తర్వాతే ప్రయాణాలు పెట్టుకోవాలి.

ఫాస్టాగ్ సరిచూసుకోండి

వాహనదారులు తమ వాహనాలకు ఫాస్టాగ్ వ్యాలిడిటీ ఉందో లేదో చూసుకోవాలి. సరిపడా నగదు ఉందో లేదో గమనించాలి. బ్లాక్‌లిస్టులో పడితే తిరిగి అప్‌డేట్ కావడానికి 24 గంటల సమయం పట్టే అవకాశం ఉంటుంది. అన్నీ సక్రమంగా ఉన్నా నగదు లేకపోతే టోల్ బూత్‌లోకి వెళ్లాక లైన్‌లోనే చిక్కుకోవాల్సి వస్తుంది. అప్పటికప్పుడు రీఛార్జ్ చేసినా సేవలు అందుబాటులోకి రావడానికి సమయం పడుతుంది.

రోడ్డుపై వాహనాలు నిలపొద్దు

జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. కాబట్టి తక్కువ వేగంతో ప్రయాణించాలి. నిద్ర మత్తులో ఉన్నప్పుడు ప్రయాణం చేయకూడదు. అత్యవసర సమయంలో రహదారుల అధికారులను సమన్వయం చేసుకునే ఫోను నెంబర్లకు సమాచారం ఇవ్వాలి.

బ్లాక్‌స్పాట్‌ల వద్ద భద్రంగా..

హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై పండగ వేళ వేల సంఖ్యలో వాహనాలు బారులు తీరి ఉంటాయి. ముఖ్యంగా హైదరాబాద్, ఆ పరిసర ప్రాంతాల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లేవారితో 65వ నంబర్ జాతీయరహదారిపై విపరీతమైన రద్దీ ఏర్పడుతుంది. మన రాష్ట్రంలో రాయలసీమ మినహా మిగతా అన్ని ప్రాంతాలకు రోడ్డుమార్గంలో వెళ్లే వారికి ఇదే ప్రధాన రహదారి. ఈ రహదారి నాలుగు లేన్లుగా విస్తరించినప్పటికీ వాహనాల సంఖ్య పెరుగుతుండడంతో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. హైదరాబాద్ నుంచి విజయవాడకు 275 కి.మీ. దూరం ఉంది. అందులో చౌటుప్పల్ మండలంలోని దండుమల్కాపురం నుంచి కృష్ణా జిల్లా నందిగామ శివారు వరకు 181 కి.మీ. మేర టోల్‌రోడ్డు ఉంది. అయితే ఈ మార్గంలో ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్లు) చాలా ఉన్నాయి. దండుమల్కాపురం, ఖైతాపురం, ధర్మోజిగూడెం, చౌటుప్పల్, అంకిరెడ్డిగూడెం, పంతంగి, రెడ్డిబావి, పెద్దకాపర్తి, చిట్యాల, గోపలాయిపల్లి, ఏపీ లింగోటం, కట్టంగూర్, పద్మానగర్ జంక్షన్, ఇనుపాముల, కొర్లపహాడ్, టేకుమట్ల, చీకటిగూడెం, సూర్యాపేట శివారు (జనగామ క్రాస్‌రోడ్డు), మునగాల, ముకుందాపురం, ఆకు పాముల బైపాస్, కొమరబండ వై జంక్షన్ కట్టకొమ్ముగూడెం క్రాస్‌రోడ్డు, రామాపురం క్రాస్‌రోడ్డు, నవాబ్‌పేట, షేర్‌మహమ్మద్‌పేట ప్రాంతాలు ప్రధాన బ్లాక్‌స్పాట్‌లు. ఈ ప్రాంతాల్లో ప్రయాణించేవాళ్లు జాగ్రత్తగా వెళ్లాలి.

రంగవల్లి

16 చుక్కలు 2 వరుసలు, 2 వచ్చేవరకు (సరిచుక్క)

– వి.పద్మజ,
నేరేడ్‌మెట్ట, హైద్రాబాద్.

మా చిరునామా
మెయిల్ ఐడి : jeevana-pageps@gmail.com
వాట్సాప్ : 83329 25496

కె.లక్ష్మీసుధ,
హైద్రాబాద్.

19 చుక్కలు 10 వచ్చేవరకు (మధ్య చుక్క)





... ఆ పాట లేదు

రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' సినిమా థియేటర్లలో జనవరి 10న విడుదలైంది. ఈ చిత్రంలో రామ్‌చరణ్, కియారా మధ్య తెరకెక్కించిన 'నానా హైరానా..' అనే పాటని ప్రదర్శించడంలేదు. సాంకేతిక వైఫల్యం వల్ల ఈ పాటను ఫైనల్ కాపీలో కలపలేదని నిర్మాతలు తెలిపారు. ఈ పాటని కార్తీక్, శ్రేయ ఘోషల్ పాడారు. రామజోగయ్య శాస్త్రి రాశారు. ఈ పాటను జనవరి 14 నుంచి సినిమాలో యాడ్ చేస్తామని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇన్‌ఫ్రారెడ్ కెమెరాలో చిత్రీకరించిన మొట్టమొదటి భారతీయ పాటగా 'నానా హైరానా' తెరకెక్కింది.

ఆదిత్య ఓం 'బందీ' కథాకమామిషు

ఆదిత్య ఓం ప్రస్తుతం 'బందీ' అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ మూవీలో ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలకు మద్దతుగా నిలిచే పాత్రలో ఆదిత్య ఓం కనిపించ నున్నాడు. కార్పొరేట్ కంపెనీలకు న్యాయ సలహాదారుగా వ్యవహరించే పాత్రను పోషిస్తు న్నాడు. అతడిని అడవిలో వదిలేస్తే ఏం జరుగు తుంది? అతడు ప్రకృతిని ఎలా కాపాడతాడనే కాన్సెప్ట్‌తో సినిమా ఆసక్తికరంగా ఉండబోతుం దని మేకర్స్ తెలిపారు. ఆదిత్య ఓం ఈ సినిమాలో ఎలాంటి డూప్స్ లేకుండా సొంతంగా యాక్షన్ సీక్వెన్స్‌లో కనిపిస్తారని తెలిపారు. తిరుమల రఘు దర్శకత్వంలో ఈ సినిమాను గల్లీ సినిమా బ్యానర్‌పై వెంకటేశ్వర రావు దగ్గు, తిరుమల రఘు నిర్మిస్తున్నారు.

నేటి యువత ప్రేమలపై ...

'నేటి యువతీ యువకులు ఆకర్షణతో ప్రేమలో పడుతున్నారు. అభిప్రాయాల కలబోత పేరుతో ప్రేమపక్షుల్లాగా ఉంటున్నారు. కానీ పెళ్లి బాసల ప్రస్తావన ఉండదు. కుదిరితే సరి. లేదంటే ఎవరికి దారి వారిదే.. ఈ బంధం ప్రేమకి తక్కువ. స్నేహానికి ఎక్కువ. ఈ కాలం యువత బంధాలు, అనుబంధాలు.. కెరీర్ విషయంలో ఎలా ఉంటున్నారో 'ఆరోజు ఏమి జరిగిందంటే..'లో చెబుతున్నాం." అని దర్శకుడు బాందేపురపు మూర్తి అన్నారు. శ్రీ స్వర్ణ వరల్డ్ మూవీస్ బ్యానర్‌పై బి.నాగవర్ధనీ సమర్పణలో మూర్తీ నంబర్ కథానాయకుడుగా ఈ క్రైంస్టోరీగా తెరకెక్కుతోంది. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, నిర్మాత మూర్తి బాందేపురపు. నిర్మాత ఎం.మల్లిబాబు. సంగీతం చదివే దేవేంద్ర.

డిటెక్టివ్‌గా మమ్ముట్టి

మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'డొమినిక్ అండ్ ది లేడీస్ పర్సు'. తమిళ అగ్ర దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. మమ్ముట్టి సొంత ప్రొడక్షన్ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు.

షూటింగ్‌లో 'వెయిటింగ్'

ఎస్ఎస్ క్రియేషన్స్ బ్యానర్‌పై శివశంకర్ రచన, దర్శకత్వంలో డాక్టర్ కుమార్ నాయక్ సమర్పణలో తెరకెక్కుతున్న సినిమా 'వెయిటింగ్'. తెలుగు, హిందీ, ఒరియాలో భాషల్లో తెరకెక్కుతోంది. గత వారం రోజులుగా రెగ్యులర్ షూటింగ్ కొనసాగుతోంది. గోపాల్‌రెడ్డి, శృతి నటీనటులు. బాలనటుడు నంద గోపాల్, కీలక పాత్రలో కుమార్ నాయక్, ఆశిష్, పత్రి తాతారావు నటిస్తున్నారు. ప్రేమ ఇతివృత్తంగా సాగే ఈ సినిమా ఆద్యంతం సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఉంటుందని డైరెక్టర్ శివ తెలిపారు.

రాణించిన తేజల్, రావల్

తొలి వన్డేలో ఐర్లాండ్ మహిళలపై భారత్ ఘన విజయం

రాజ్‌కోట్: ఐర్లాండ్ మహిళలతో జరిగిన తొలి వన్డేలో టీమిండియా ఘన విజయం సాధించింది. సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో శుక్రవారం జరిగిన తొలి వన్డేలో టీమిండియా ఆరు వికెట్ల తేడాతో గెలిచింది. టాస్ గెలిచిన ఐర్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 238పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని స్మృతి మంధాన సేన 34.3ఓవర్లలో కేవలం 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 239 పరుగుల లక్ష్యాన్ని.. మరో 15.3 ఓవర్లు మిగిలుండగానే ఛేదించింది. ప్రతీక రావల్ (89; 10ఫోర్లు, సిక్సర్), తేజల్ (53నాటౌట్; ఫోర్లు) అర్ధ శతకాలతో చెలరేగారు. కెప్టెన్ స్మృతి మంధాన(41) కీలక ఇన్నింగ్స్ ఆడింది. హర్లీన్ డియోల్(20) ఫర్వాలేదనిపించింది. ఐర్లాండ్ బౌలర్లలో మాగ్వైర్‌కు మూడు, ఫ్రెయా ఒక వికెట్ తీసింది. అంతకుముందు తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఐర్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. ఓపెనర్ గాబీ లూయిస్(92), లేహ్ పాల్(59) అర్ధ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో ప్రియా మిశ్రాకు రెండు, టిటాస్ సద్ధు, సయాలి, దీప్తి శర్మ తలో వికెట్ తీశారు. రెండో వన్డే ఆదివారం జరగనుండగా.. మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1–0 ఆధిక్యతలో నిలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ప్రతిక రావల్‌కు దక్కింది.

రికార్డు పుటల్లో మంధాన...

ఐర్లాండ్ మహిళలతో జరిగిన తొలి వన్డేలో 41 పరుగులు కొట్టిన టీమిండియా కెప్టెన్ స్మృతి మంధాన ఓ రికార్డును తన ఖాతాలో వేసుకుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో వేగంగా నాలుగు వేల పరుగుల మార్క్‌ను అందుకున్న భారత క్రీడాకారిణిగా రికార్డుపుటల్లోకెక్కింది. వ్యక్తిగత స్కోరు 41పరుగుల వద్ద ఫ్రేయా సార్జెంట్ బౌలింగ్‌లో ఓర్లా ప్రెండర్‌గాస్ట్ చేతికి క్యాచ్ ఇచ్చి అవుటైంది. ఈ సిరీస్‌కు రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ దూరం కాగా.. స్మృతి సారథ్య బాధ్యతలు చేపట్టింది. తొలుత మిథాలీ రాజ్(112ఇన్నింగ్స్) ఈ ఘనత సాధించగా.. మంధాన(85ఇన్నింగ్స్)లోనే ఈ ఫీట్‌ను అందుకుంది.

స్కోర్‌బోర్డు...

ఐర్లాండ్ మహిళల ఇన్నింగ్స్: ఫోర్బ్స్ (సి)దీప్తి (బి)టిటాస్ సద్ధు 9, లెవీస్ (సి అండ్ బి)దీప్తి 92, రేమండ్ (రనౌట్)రోడ్రిగ్స్/రీచా) 5, ప్రెండెగ్రెస్ట్ (స్టంప్)రీచా (బి)ప్రియా మిశ్రా 9, డెలానీ (బి)ప్రియా మిశ్రా 0, పాల్ (రనౌట్)హర్లిన్/రీచా 59, రెలే (నాటౌట్) 15, కెల్లీ (ఎల్‌బి)సయాలీ 28, డెంప్సే (నాటౌట్) 6, అదనం 15. (50ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 238పరుగులు. **వికెట్ల పతనం:** 1/27, 2/34, 3/56, 4/56, 5/173, 6/194, 7/230
బౌలింగ్: టిటాస్ 9-1-48-1, సయాలి 10-2-43-1, సైమా 10-0-30-0, ప్రియా మిశ్రా 9-1-56-2, దీప్తి 10-1-41-1, ప్రతికా 2-0-14-0.

ఇండియా మహిళల ఇన్నింగ్స్: స్మృతి మంధాన (సి)ఓర్లా (బి)ఫ్రెయా 41, రావల్ (సి)ప్రెంగుర్వా (బి)మాగ్వైర్ 89, హర్లిన్ డియోల్ (సి)ప్రెంగ్యురా (బి)మాగ్వైర్ 20, జెమిమా రోడ్రిగ్స్ (స్టంప్)రిలే (బి)మాగ్వైర్ 9, తేజల్ (నాటౌట్) 53, రీచా (నాటౌట్) 8, అదనం 21. (34.3ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 241పరుగులు.
బౌలింగ్: ఓర్లా 4.4-0-208-0, డెంప్సే 5.3-0-50-0, కెల్లీ 6-0-29-0, సర్జెంట్ 8-0-38-1, మాగ్వైర్ 8-1-57-3, లారా 2.2-0-36-0.

విన్నర్స్ ట్రోఫీతో తమిళనాడు జట్టు

రన్నరప్ ట్రోఫీతో కర్ణాటక జట్టు క్రీడాకారిణులు

వాలీబాల్ ఛాంపియన్ తమిళనాడు

- ఫైనల్లో కర్ణాటకపై గెలుపు
- హర్యానాకు మూడోస్థానం

ప్రజాశక్తి–విజయవాడ స్పోర్ట్స్

స్థానిక పి బి సిద్ధార్థ కళాశాల మైదానంలో జరుగుతున్న 68వ స్కూల్ గేమ్స్ అండర్–19 బాలికల జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌గా తమిళనాడు నిలిచింది. శుక్రవారం జరిగిన ఫైనల్లో తమిళనాడు 3–0(25–11, 25–22, 25–9)తో కర్ణాటకపై ఘన విజయం సాధించింది. డిఫెన్స్ బలంగా ఉన్న కర్ణాటక జట్టు తమిళనాడు అఫెన్స్ దెబ్బకు కుదేలైంది. తమిళనాడు జట్టులో భారత జట్టు క్రీడాకారిణిలు పవిత్ర, ప్రతిభ, సాధనలు నెట్‌పై అద్భుతమైన షాట్లు కొట్టి కర్ణాటక జట్టుకు కోలుకోలేని దెబ్బకొట్టారు. ఆడిన మూడు సెట్లలో రెండో సెట్ మినహా.. మిగతా సెట్లలో కర్ణాటక గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. తమిళనాడు ఆల్‌రౌండ్ ఆటతీరు ప్రదర్శించి సునాయాసంగా టైటిల్‌ను చేజిక్కించుకుంది. కర్ణాటక జట్టు రన్నరప్‌గా నిలిచింది.

హర్యానాకు మూడోస్థానం..

తొలుత తతీయ స్థానానికి జరిగిన పోటీలో హర్యానా 3–0(25–22, 26–24, 25–13)తో కేరళను చిత్తుచేసింది. తొలి రెండు సెట్లలో కేరళజట్టు హర్యానాకు గట్టి పోటీనిచ్చింది. మూడో సెట్‌లో హర్యానా విజృంభించి అద్భుతమైన షాట్లతో కేరళను మట్టికరిపించి తతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి భానుమూర్తి రాజు, వాలీబాల్ అర్జున ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఏ వి రమణారావు, శాప్ మాజీ చైర్మన్ పి అంకమ్మ చౌదరి, సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర స్కూల్ గేమ్స్ సహాయ కార్యదర్శి కె వి రాధాకృష్ణ, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వి. రవికాంత పాల్గొన్నారు.

సెమీస్‌కు సాత్విక్–చిరాగ్

మలేషియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ

కౌలాలంపూర్: మలేషియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల డబుల్స్ సెమీఫైనల్లోకి భారత స్టార్ షట్లర్లు సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి–చిరాగ్ శెట్టి జంట దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో సాత్విక్–చిరాగ్ జంట 26–24, 21–15తో మలేషియాకు చెందిన టియో–ఓంగ్‌లను చిత్తుచేశారు. తొలి గేమ్‌ను చేజిక్కించుకునేందుకు భారత జంట చెమటోడ్చాల్సి వచ్చింది. సెమీస్‌లో వీరు కొరియాకు చెందిన కిమ్–సియోతో తలపడనున్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68